




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital








Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 132 పేజీలు: 12 వెల: 6.50



రెండేళ్లలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

# అదే కూటమి ప్రభుత్వ విజయం

సత్యమేవ జయతే

స్వాగతం

సుస్వాగతం



ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అద్భుత సంక్షేమాన్ని అందిస్తూ, సాటిలేని అభివృద్ధిని సాధిస్తూ
ప్రజారంజక పాలన అందిస్తున్న మన కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న వేళ...

# భారీ బహిరంగ సభ

గౌII ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

గౌII ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి
**శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**

గౌII ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖామాత్యులు
**శ్రీ నారా లోకేష్ గారు**

భాజపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు
**శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు**

స్థలం : దామినేడు గ్రామం, తిరుపతి | తేదీ : జూన్ 12, 2026 | సమయం : 11:00 గంటలకు

## రెండేళ్లుగా పేదల ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- రెండేళ్లలో రూ.65,000 కోట్లకు పైగా పింఛన్ల పంపిణీ (ఎన్టీఆర్ భరోసా పింఛన్లు)
- ఆడపడుచులకు 4.26 కోట్ల ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు
- 23+ లక్షల కోట్ల పెట్టుబడులు... 21+ లక్షల ఉద్యోగ అవకాశాలు
- 269 అన్న క్యాంటీన్లు 9.71 కోట్ల భోజనాలు (అన్న క్యాంటీన్)
- 2 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శులు (P4)
- 2.90 లక్షల మంది ఆటో, టాక్సీ డ్రైవర్లకు రూ.436 కోట్ల పంపిణీ (ఆటోడ్రైవర్ల సేవలో)
- Mega DSC ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ పోస్టుల నియామకాలు పూర్తి
- 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు (తల్లికి వందనం)
- 46 లక్షల అన్నదాతలకు రూ.8,985 కోట్లు (అన్నదాత సుఖీభవ)
- 1.25 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.250 కోట్లు (మత్స్యకారుల సేవలో)
- 5 లక్షల ఇళ్ల పంపిణీ (మన ఇల్లు మన గౌరవం)
- 71 కోట్ల ఉచిత ప్రయాణాలు (స్త్రీ శక్తి)
- 31 లక్షల ఉచిత ప్రయాణాలు (దివ్యాంగ శక్తి)
- చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం... తిరుగులేని సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నాం



# ఖర్గ్‌ని స్వాధీనం చేసుకుంటాం

### వరుసగా మూడో రాత్రి భీకర దాడులుచేస్తాం...

### ట్రూత్ పోస్టులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 11:** ఇరాన్‌పై సైనిక చర్యలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వరుసగా మూడో రాత్రి కూడా అమెరికా దాడులు కొనసాగుతాయని ఆయన తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ప్రకటించారు. ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం, రాడార్ వ్యవస్థలు, వైమానిక రక్షణ సామర్థ్యాలు దాదాపు నిర్వీర్యమయ్యాయని పేర్కొంటూ, ఈరాత్రి ఇరాన్‌పై అమెరికా చాలా తీవ్రంగా దాడి చేస్తుందని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఖర్గ్ దీవిని తమ ఆధీనంలోకి తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో సుమారు 90శాతం ఈదీవి ద్వారానే జరుగుతుండటంతో దీనికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. ఇరాన్ చమురు, గ్యాస్ మార్కెట్లపై పూర్తిస్థాయి నియంత్రణ సాధిస్తామని ఆయన అన్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అదనపు ఆత్మరక్షణ దాడులు నిర్వహించినట్లు ధృవీకరించింది. దీంతో వరుసగా రెండో రోజు అమెరికా సైనిక చర్యలు కొనసాగినట్లైంది. మరోవైపు ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లో వైమానిక రక్షణ వ్యవస్థలు యాక్టివేట్ అయ్యాయని, టెహ్రాన్ పశ్చిమ ప్రాంతాలు, ఫార్స్ ప్రావిన్స్, బందర్ అబ్బాస్, ఖేష్మ్, కిష్, ఇస్ఫహాన్ ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణి దాడులు జరిపామనిప్రకటించింది. అలీ అల్ సలేం, అహ్మద్ అల్ జాబర్ వైమానికస్థావరాలతో పాటు బహ్రెయిన్ లోని షేక్ ఈసా ఎయిర్ బేస్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ వెల్లడించింది. అమెరికా ఆర్మీకి చెందిన అపాచీ హెలికాప్టర్ కూల్చివేత తర్వాత పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఏప్రిల్ 8నుంచి అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఒప్పందం ఈ ఘటనతో దాదాపు కూలిపోయినట్లైందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ యుద్ధవాతావరణం నెలకొంది. ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రాంతీయ దేశాలు దౌత్యపరమైన పరిష్కారానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో ఖతర్ ప్రతినిధి బృందం టెహ్రాన్‌కు వెళ్లి ఇరాన్ అధికారులతో చర్చలు జరిపింది. అమెరికా సమన్వయంతో జరిగిన ఈ చర్చలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగినట్లు తెలిసింది. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సైనిక చర్యల నేపథ్యంలో శాంతి చర్చల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది.

## గృహిణులు దేశ నిర్మాతలు

>> ఇంట్లో చేసే పనులతో ఆదాయం సంపాదించక పోయినంత మాత్రాన వారి పనితనానినికి వెల కట్టలేమని కాదని, సగటున కనీసం రూ.30వేలు చెల్లించాలని ఆదేశించింది. సాధారణంగా గృహిణులు చేసే పనులకు పరిహారం తక్కువగా వస్తుంటుంది. ఎందుకంటే ఈ పనిని ఇటు కూలీ పనిలాగా కాకుండా, అటు స్కిల్డ్, నాన్ స్కిల్డ్‌పనిలాగా కాకుండాచూస్తారు. అందుకే పరిహారం విషయంలో గృహిణులకు తగిన న్యాయం జరగడం లేదు. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలకు అనుగుణంగా ఇకపై గృహిణులు మరణిస్తే వారి కుటుంబాలకు ప్రతి నెలా కనీస పరిహారం అందే అవకాశం ఉంది. 2001లో పంజాబ్‌లో ఒక మహిళ రోడ్డు ప్రమాదంలో మరణించింది. ఆమె తరఫున పరిహారం కోరుతూ భర్త, ముగ్గురు పిల్లలు మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. అనంతరం ఈ అంశం వివిధ కోర్టుల్లో విచారణ జరుగుతూ.. చివరికి సుప్రీంకోర్టు వరకు చేరింది. తాజాగా కోర్టు వారికి అనుకూలంగా, పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

## జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం

>> చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపైనా మంత్రి లోకేష్ పలు సూచనలు చేశారు. ఆలయాన్ని అభివృద్ధి చేసే అవకాశం జీవితంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని, భక్తులు సంతృప్తి చెందేలా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.6 కోట్ల వ్యయంతో మంగళగిరి శ్రీ లక్ష్మీ ్మ నరసింహస్వామి దేవాలయంలో పలు జీర్ణోద్ధరణ, అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. జులై 3వ తేదీన ఆయా పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దాతల నుంచి విరాళాలా సేకరణపైనా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, ఆలయ ఇఒ కోగంటి సునీల్ కుమార్, ఎండోమెంట్ చీఫ్ ఇంజనీర్ జి.శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్, వాస్తుశిల్పి పరమేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాసుదేవరెడ్డి అరెస్టు

>> శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్‌కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఇడి చేర్చింది. ఎపి బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ ఇడి అధికారులు సోదాలు చేశారు. ఈ క్రమంలో వాసుదేవరెడ్డిని ఇడి అరెస్ట్‌చేసింది. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇళ్లు, కార్యాలయాల్లో ఇడి అధికారులు తనిఖీలు చేసింది. ఎపి మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి.

### తమిళనాడులో ఐదుస్థానాలకు ఉప ఎన్నికలు

**చెన్నై,జూన్ 11:** తమిళనాడులో ఖాళీగా ఉన్న ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభించింది. ముఖ్యమంత్రి సహా పలువురు ఎమ్మెల్యేల రాజీనామాలతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. ఇటీవలి ఎన్నికల్లో తిరుచ్చి ఈస్ట్, పెరంబూర్ స్థానాల నుంచి గెలిచిన విజయ్ నిబంధనల ప్రకారం తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఆ స్థానం ఖాళీ అయింది. దీనికి తోడు, టీఎంసీ ప్రభుత్వానికి విశ్వాస పరీక్షలో మద్దతిచ్చిన నలుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి అధికార పార్టీలో చేరారు. దీంతో మరో నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి.

# విస్తృత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్

>> టర్లను పర్యవేక్షిస్తున్నాం అన్నారు. వాతావరణం, పంటల స్థితిగతులు, భూగర్భ జలాల వంటి 41 రకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో విశ్లేషించి ప్రజలకు సమాచారం ఇస్తున్నాం. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా ప్రభుత్వ సేవల్ని పారదర్శకంగా ప్రజల ఇంటివద్దనే అందిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో గడచిన 2యేళ్లలో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. పెట్టుబడుల్ని ఆకర్షించటంలో రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, అదే సమయంలో అస్థిరమైన విధానాలు మేలు చేయవు అని పేర్కొన్నారు. అత్యుత్తమ స్థాయి మౌలిక సదుపాయాలు, వేగంగా అనుమతుల జారీ లాంటి స్థిరమైన వాతావరణం కల్పనపై దృష్టి పెట్టాలి అన్నారు. గృహ నిర్మాణం, పారిశుద్ధం, కుళాయి నీరు, వంటగ్యాస్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ, డిబిటి లాంటి ప్రజలకు అందించాలన్నదే తమ లక్ష్యం అన్నారు. పి4 లాంటి కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. ప్రజల వైద్యారోగ్య పరిరక్షణకు సంజీవని అనే వినూత్న కార్యక్రమం ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తున్నాం అన్నారు. ఆయుష్మాన్ భారత్‌తో అనుసంధానించటం ద్వారా ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య రక్షణ అందించటమే లక్ష్యంగా వివరించారు. యోగా, మెడిటేషన్ లాంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రజల్లోకి తీసుకెళ్లేలా మానవ వనరుల అభివృద్ధిపై దృష్టిపెట్టాం. విద్యారంగంలో ప్రాథమిక అభ్యాసం నుంచి ఉన్నత విద్య వరకూ సమూల సంస్కరణలు చేపట్టాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంతో పాటు ఎఐ ఆధారిత అడాప్టివ్ లెర్నింగ్ వ్యవస్థలతో ఫలితాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు. వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మోడల్ విద్యార్థులు చదువుకుంటూనే నైపుణ్యాలు పొందుతున్నారు. నైపుణ్యం వెబ్ పోర్టల్, పిఎం సేతు ద్వారా ఎఐ, క్వాంటం టెక్నాలజీస్ లాంటి రంగాల్లో యువతను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5 కంటే తక్కువకు పడిపోవడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. భవిష్యత్తులో ఆర్థిక, మానవ వనరుల కొరత ఏర్పడకుండా ఎపిలో పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ రూపొందిస్తున్నాం. దీనిపై జాతీయ స్థాయిలో కార్యాచరణ అవసరమని అభిప్రాయపడ్డారు. వికసిత్ భారత్ 2047 రూపకల్పనలో కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరమని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేసేందుకు ఎపి సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

# అక్టోబర్‌లో మెగా డిఎస్సీ

>> అమలులో పూర్తి చట్టబద్ధత, స్పష్టత, నిబంధనల అనుసరణను నిర్ధారించాల్సిన అవసరం ఏర్పడటంతో పాటు, టెట్-డిఎస్సీ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి అభ్యర్థులకు ఎటువంటి గందరగోళం లేకుండా పరిపాలనా సౌలభ్యాన్ని కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ రెండు అంశాల నేపథ్యంలో నియామక ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సి రావడంతో పోస్టుల భర్తీ ఆలస్యమైనట్లు ఆయన స్పష్టం చేశారు.

**డిఎస్సీ ప్రక్రియలో పేపర్ లీకేజీకి అవకాశమే లేదు:**

డిఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడిందని కోన శశిధర్ తెలిపారు. సిస్టమ్‌కు పరిమిత సంఖ్యలో మాత్రమే అధికారిక యాక్సెస్ ఉంటుందని, కేవలం ఇద్దరు నియమిత శాశ్వత ఉద్యోగులు మాత్రమే డేటా అప్‌లోడ్ చేసే అధికారం కలిగి ఉంటారని తెలిపారు. పాస్‌వర్డులు నిరంతరం మార్చబడుతూ ఉంటాయని, అనధికార ప్రవేశానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. అందువల్ల డేటా లీకేజీ లేదా పేపర్ లీకేజీకి ఎటు వంటి అవకాశం ఉందన్నారు. డిఎస్సీ ఎంపికల్లో టెట్ మార్కులకు 20శాతం, డిఎస్సీ మార్కులకు 80శాతం వెయిటేజీ ఇచ్చి జనరల్ మెరిట్ లిస్ట్ రూపొందించినట్లు ఆయన తెలిపారు. టెట్ మార్కులను ఇప్పటికే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం కాల్ లెటర్ రావడం అంటే అభ్యర్థి ఎంపికైనట్లుగా కాదని ఆయన మరోసారి స్పష్టం చేశారు. హారిజాంటల్ రిజర్వేషన్లు, సర్టిఫికేట్ వెరిఫికేషన్, అర్హత నిర్ధారణ తదితర అంశాల ఆధారంగా తుది ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. ఒక అభ్యర్థికి కాల్ లెటర్ వచ్చినప్పటికీ, వెరిఫికేషన్ సమయంలో అనర్హత తేలితే తదుపరి అభ్యర్థికి అవకాశం దక్కవచ్చని వివరించారు.

**గ్రీవెన్స్ పరిష్కారానికి మూడు స్థాయిల వ్యవస్థ:**

అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కారం కోసం ప్రభుత్వం మూడు స్థాయిల్లో గ్రీవెన్స్ మెకానిజాన్ని ఏర్పాటు చేసినట్లు కోన శశిధర్ తెలిపారు. జిల్లా స్థాయి పరిశీలన, రాష్ట్ర స్థాయి కమిటీ, కమిషనర్ స్థాయి తుది పరిశీలనతో అభ్యర్థుల అభ్యంతరాల పరిష్కారించడం జరుగుచున్నదన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రతి ఫిర్యాదును నిష్పాక్షి కంగా పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు.

**ఇంటర్ కాలేజియేట్ పోటీలకు ప్రస్తుత నియామకాల్లో ప్రాధాన్యం లేదు:**

ప్రస్తుతం అమల్లో ఉన్న జీఓ ఎంఎస్ నెం.4 ప్రకారం ఇంటర్‌కాలేజియేట్ పోటీల్లో పాల్గొనడం లేదా సాధించిన విజయాలను ఉద్యోగాల కోసం అర్హతగా పరిగణించలేదని ఆయన తెలిపారు. అయితే 2012 ఆగస్టు 9న జారీ చేసిన జీఓ ఎంఎస్ నెం.74 ప్రకారం నిర్వహించిన గత నియామకాలలో ఇంటర్ కాలేజియేట్ పోటీలు, ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలు, రూరల్ స్పోర్ట్స్, మహిళా క్రీడా ఉత్సవాలు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు వంటి విభాగాల్లో పాల్గొనడం లేదా పతకాలు సాధించడం కూడా ఉద్యోగ అర్హతకు పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. అదే విధానం 2019లో గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సుమారు 1.20 లక్షల నియామకాలలో కూడా అమలులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

**382 మంది స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల వివరాలు ఆన్‌లైన్‌లోనే ఉన్నాయి:**

డిఎస్సీ-2025 స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 382 మంది అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో భాగమయ్యారని ఆయన తెలిపారు. వీరిలో 22 మంది బంగారు పతక విజేతలు, 40 మంది రజత పతక విజేతలు, 43 మంది కాంస్య పతక విజేతలు, 275 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని తెలిపారు. ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, జూడో, సాఫ్ట్‌బాల్, అథ్లెటిక్స్, వాలీబాల్, హ్యాండ్‌బాల్, హాకీ తదితర 34 క్రీడా విభాగాలకు చెందిన క్రీడాకారులు ఈ ఎంపికల్లో భాగమయ్యారని ఆయన తెలిపారు.

**దుర్గయ్య కేసుపై వివరణ:**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన అభ్యర్థి అనిగి దుర్గయ్య తనకు జాతీయ క్రీడల్లో సాధించిన విజయాలున్నప్పటికీ ఉద్యోగం రాలేదని చేసిన ఆరోపణలపై ఆయన వివరణ ఇస్తూ దుర్గయ్య 32వ నేషనల్ గేమ్స్‌కు సంబంధించిన సర్టిఫికెట్‌ను ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో అప్‌లోడ్ చేయలేదని, భౌతిక ధ్రువీకరణ సమయంలో మాత్రమే ఆ వివరాలను సమర్పించినట్లు తెలిపారు. అయితే జిఒ4, నోటిఫికేషన్ ప్రకారం నిర్దేశిత గడువులో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టమైన నిబంధన ఉన్నందున, అనంతరం సమర్పించిన పత్రాలను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యపడలేదని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థి ఆన్‌లైన్‌లో సరైన సర్టిఫికేట్‌ను సమర్పించి ఉంటే, అతని అర్హతను సంబంధిత ప్రాధాన్యత క్రమంలో పరిశీలించే అవకాశం ఉండేదని వివరించారు.

**క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం:**

స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాల కల్పన వెనుక ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమేనని శాప్ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భరణి తెలిపారు. క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా మరింత మంది యువత క్రీడల వైపు ఆకర్షితులవుతారని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

12-06-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, మృగశిర కార్తె
ద్వాదశి రా.7.32, అశ్విని ఉ.6.28
భరణి తె.4.04
వర్జ్యం : మ.3.06-సా.4.33
దు.ఉ.8.11-ఉ.9.03
(2) మ.12.33-మ.1.25
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** నూతన ప్రయత్నాలు నిదానంగా నెరవేరుతాయి. విలాస జీవితం సాగిస్తారు. పాతబాకీలు వసూలవుతాయి.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. దేవాలయాలను సందర్శిస్తారు. ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**మిథునం:** దూరపు బంధువుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. కోర్టు వివాదాల నుండి బయటపడతారు.

**కర్కాటకం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చాకచక్యంగా వ్యవహరించి కార్యక్రమాలు పూర్తి చేస్తారు.

**సింహం:** కుటుంబ సభ్యులందరి ప్రోత్సాహం లభిస్తుంది. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.గృహ కొనుగోలు.

**కన్య :** శ్రమకు తగిన ఫలితం ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి.

**తుల :**ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండదు. కుటుంబ సమస్యలు కొంతవరకు తీరుతాయి. బంధువుల కలయిక.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు. ముఖ్య సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆ పరిచయాలు భవిష్యత్తుకు బంగారు బాటలు అవుతాయి.

**మకరం:** చాకచక్యంగా వ్యవహరించి ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. సమస్యల నుండి బయటపడతారు. వాహనసౌఖ్యం కలదు.

**కుంభం:**రాజకీయ రంగాలలోని వారికి యోగదాయకమైన కాలం. మధ్యవర్తిత్వం లాభించదు. శుభవార్తలు అందుకుంటారు.

**మీనం:**సంతానం నాకు విద్యావకాశాలు పొందుతారు. భూముల విషయంలో నూతన అగ్రిమెంట్లు చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

>> తెలిపారు. పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సమస్యలను రాజ్యసభ వేదికగా సమర్థవంతంగా ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర స్థాయిలో మరింత సహకారం అందేలా కృషి చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో బలంగా వినిపిస్తానని విజయ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చింతకాయల విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలను సమర్థవంతంగా ప్రతిబింబిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షి ంచారు.రాజ్యసభ సభ్యునిగా చింతకాయల విజయ్ ఎన్నిక కావడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా పలువురు పార్టీ నేతలు, ముఖ్య అనుచరులు కూడా

## కోల్‌కతాలో అగ్నిప్రమాదం

### భద్రపరిచిన నాలుగువేల ఇవిఎంలు దగ్ధం

### కుట్రకోణం దిశగా పోలీసులు దర్యాప్తు



**కోల్‌కతా,జూన్ 11:** పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో ఉన్న ఒక ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 4,000 ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇది విధ్వంసక చర్య కావొచ్చని బెంగాల్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చంద్రిమ భట్టాచార్య అనుమానం వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని అలీపూర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు వేగంగా వ్యాపించడంతో భవనంలో ఉంచిన వేలాది ఈవీఎంలు కాలిపోయాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది దాదాపు 24 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈవీఎంలను ఉంచిన ప్రాంతంలోనే మంటలు తీవ్రంగా వ్యాపించడం పలు అనుమానాలకు తావిస్తోంది అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఈవీఎంలు కాలిపోయాయి. ఈ ఈవీఎంలను ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో పది నియోజకవర్గాల్లో ఉపయోగించారు. ఇది సాధారణ అగ్ని ప్రమాదంలా కనిపించడం లేదు. ఏదైనా కుట్ర జరిగిందా అనే అంశాన్ని దర్యాప్తు చేస్తున్నాం. ఫోరెన్సిక్ నివేదిక అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని బెంగాల్ మంత్రి కౌశిక్ చౌధురీ తెలిపారు. దక్షిణ 24 పరగణాల యంత్రాంగం ఫిర్యాదుతో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన వెనుక కుట్రకోణం కొట్టిపారేయలేమని కేంద్ర మంత్రిసుకాంత మజుందార్ అన్నారు. ఫోరెన్సిక్ పరీక్షలు, శాస్త్రీయ ఆధారాలతోనే నిర్ధారణకు వస్తామన్నారు. ఆభవనంలో ఉన్న ప్రభుత్వ రికార్డులు మౌలిక సదుపాయాలు భద్రతా వ్యవస్థలకు వాటిల్లిన నష్టాన్ని కూడా అధికారులు అంచనావేస్తున్నారు.



ఎన్‌డీయే సంక్షేమ సభ భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తదితరులు

# ఎన్‌డియే సంక్షేమ సభ

>> బహిరంగ సభకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. సభకు విచ్చేసే వివిఐపీలు, విఐపీలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఎన్‌క్లోజర్లు, ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, పార్కింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. సుమారు 30 వేల మంది వరకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి కూడా ప్రత్యేక పార్కింగ్, సులభ ప్రవేశ ఏర్పాట్లు కల్పించినట్లు పేర్కొన్నారు. సభను తిరుపతి నగర పరిధి వెలుపల నిర్వహించడం వల్ల నగర ప్రజలు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. నగరంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టామని తెలిపారు. సభ నిర్వహణ, భద్రతా పర్యవేక్షణ కోసం దాదాపు వెయ్యిమంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం బందోబస్తు పోలీస్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి బందోబస్తు, భద్రతపై సమీక్షి ంచారు.

## వికసిత్ భారత్‌లో యువత భాగస్వామ్యం

### నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని పిలుపు

**న్యూఢిల్లీ,జూన్ 11:** ప్రపంచస్థాయిలో ప్రధాన ఆర్థికవ్యవస్థల్లో అధికశాతం అనిశ్చితి, సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ ఆర్థికవృద్ధిప్రపంచానికి స్ఫూర్తిగా నిలుస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. స్వావలంబన లక్ష్యం మరింత బలోపేతం కావాలని, పునరుత్పాదక ఇంధన రంగంలో అంతర్జాతీయ పద్ధతులను అమలుచేయాలని కోరారు. నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించిన ప్రధాని కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే వికసిత భారత్ లక్ష్యం సాధించగలమన్నారు. ప్రతిరాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామస్థాయిలో ఉమ్మడి సంకల్పంగా వికసిత్‌భారత్ లక్ష్యం ఉండాలని అన్నారు. భారత్‌కు అత్యంత మేలుచేసే అంశం అతిపెద్ద సంపద యువతేనన్నారు. సుమారు 70 కోట్లమంది 25 ఏళ్లలోపు యువత ఉన్నారన్నారు. ఈజనాభాను అభివృద్ధికారకులుగా మార్చేందుకు విద్య, నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య, నిర్మాణ కార్యక్రమాలపై రాష్ట్రాలు దృష్టిసారించాలనికోరారు. భారత్ పలుదేశాలతో ఏర్పరుచుకున్న స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలను యువత ఎంఎస్ఎంఇ రంగం సద్వినియోగం చేసుకునేలా రాష్ట్రాలు చర్యలుతీసుకోవాలన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ మూడు లకోట్లలఖ్‌పతి దీదీల సంఖ్యను ఆరుకోట్లకు పెంచేలక్ష్యంతో రాష్ట్రాలుపనిచేయాలన్నారు. వన్‌డిస్ట్రిక్ట్ వన్‌ప్రొడక్ట్ (ఒడిఒపి) కార్యక్రమాలు బలోపేతంచేసి ఎగుమతి ఆధారిత వ్యూహాలు అమలుచేయాలన్నారు. రక్షణరంగ తయారీలో భారత్‌ప్రత్యేక గుర్తింపును సాధించిందని, ఈరంగంలో అవకాశాలు సద్వినియోగం అయ్యేలా రాష్ట్రాలు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఆశావహ జిల్లాల నమూనాలోనే వ్యవసాయ రంగంలో 100 జిల్లాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వికసిత్‌భారత్ 2047 లక్ష్యసాధనకు 100 రోజుల, ఐదేళ్ల కార్యాచరణప్రణాళికలు, పర్యవేక్షణ వ్యవస్థలురూపొందించాలని రాష్ట్రాలనుకోరారు. పెట్టుబడుల సాధనకు సుపరిపాలన, పారదర్శకత, మౌలిక సదుపాయాల వృద్ధి కీలకమని పేర్కొన్న ప్రధాని డేటా సెంటర్లు, కృత్రిమ మేధసు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అవకాశాలు వినియోగించుకోవాలన్నారు. ఎఐను సవాలుగా కాకుండా అవకాశంగామాత్రమే చూడాలన్నారు. ఎల్‌ణినో ప్రభావంతో తలెత్తే సవాళ్లపై దృష్టిపెట్టిన ప్రధాని జలసంరక్షనకు ప్రాదాన్యం ఇవ్వాలని, సహజ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రాష్ట్రాలనుకోరారు. ఖరీఫ్‌సీజన్‌లో రైతులు 11 లక్షల టన్నుల సేంద్రీయ ఎరువులను కొనుగోలుచేయడం స్థిరమైన వ్యవసాయంఐ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. డ్రగ్స్ వినియోగం, సైబర్ మోసాలు వంటిసామాజిక సవాళ్లు ఎదుర్కొనేందుకు సమన్వయంతో చర్యలు అవసరమన్నారు. అవగాహన సదస్సులు, సుపరిపాలనద్వారా ఈసమస్యలు అధిగమించవచ్చన్నారు. దేశంలోని 28 రాష్ట్రాలముఖ్యమంత్రులు, ఐదు కేంద్రపాలితప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పరిపాలనాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం 28 రాష్ట్రాలముఖ్యమంత్రులు పాల్గొనడం ఇదే మొదటిసారి. సమావేశంలో మోడీ 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భాన్నిపురస్కరించుకుని ఆయనకు ప్రత్యేక అభినందనలుతెలిపారు. దేశ ఆర్థిక, ఇంధనభద్రతను బలోపేతం చేయడంలో కేంద్రానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రూ. 9.63 కోట్ల పన్ను చెల్లించండి

### జొమాటోకు ఎపి ప్రభుత్వం నోటీసు

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటోకు ఎపి జిఎస్‌టి (వస్తు సేవల పన్ను) విభాగం ఊహించని షాక్ ఇచ్చింది. పన్ను ఎగవేత ఆరోపణలపై ఏకంగా రూ.9.63 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నోటీసులు జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిఎస్‌టి చెల్లింపుల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, తక్కువ పన్ను చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు జొమాటో మాతృసంస్థ అయిన 'ఎటెర్నల్' కు ఈ నోటీసు అందింది. వివరాల్లోకి వెళితే.. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి మధ్య కాలానికి సంబంధించిన జిఎస్‌టి లెక్కల్లో లోపాలు ఉన్నాయని ఎపి జిఎస్‌టి అధికారులు ఆరోపించారు. వాస్తవంగా చెల్లించాల్సిన దానికంటే తక్కువగా పన్ను చెల్లించారని పేర్కొన్నారు. ఈ మేరకు తమకు జూన్ 9న ఎపి డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నుంచి ఆర్డర్ అందినట్లు జొమాటో మాతృసంస్థ ఎటెర్నల్ తన స్టాక్‌ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో అధికారికంగా వెల్లడించింది. జిఎస్‌టి అధికారులు జారీ చేసిన నోటీసు ప్రకారం, మొత్తం రూ.9.63 కోట్ల డిమాండ్‌లో అసలు పన్ను బకాయి రూ.6.49 కోట్లుగా ఉంది. దీనిపై వడ్డీగా రూ.2.50 కోట్లు, పెనాల్టీ కింద మరో రూ.64.87 లక్షలు కలిపి చెల్లించాలని ఆదేశించారు. ఈ నోటీసుపై కంపెనీ స్పందిస్తూ, తాము దీనిపై అప్పీల్‌కు వెళ్లనున్నట్లు స్పష్టం చేసింది. "2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి కాలానికి సంబంధించి జిఎస్‌టి డిమాండ్‌ను నిర్ధారిస్తూ కంపెనీకి 2026 జూన్ 9న ఒక ఆర్డర్ అందింది. అయితే, ఈ విషయంలో మా వాదనలో బలమైన అంశాలు ఉన్నాయని తాము విశ్వసిస్తున్నాము. కంపెనీ ఈ ఉత్తర్వుపై సంబంధిత అధికార సంస్థ ముందు అప్పీల్ దాఖలు చేస్తుంది" అని ఎటెర్నల్ సంస్థ తన ఫైలింగ్‌లో పేర్కొంది. ఈ నోటీసుల వల్ల కంపెనీ ఆర్థిక కార్యకలాపాలపై గానీ, ఇతర కార్యకలాపాలపై గానీ ఎలాంటి ప్రతికూల ప్రభావం పడబోదని కూడా స్పష్టం చేసింది.

# టెక్కీనిపుణుల హబ్‌గా భారత్




**వాషింగ్టన్,జూన్ 11:** ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు భారత్ ఒక ప్రధాన కేంద్రంగా మారుతోంది. అగ్రరాజ్యం అమెరికా నుంచి యూరప్ దేశాల వరకు కీలకమైన స్కిల్డ్ వర్కర్ వీసా ప్రోగ్రామ్‌లలో భారతీయులే అగ్రస్థానంలో నిలుస్తున్నారని వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సేవల సంస్థ డీల్ తాజా నివేదికలో వెల్లడించింది. చౌకగా లభిస్తారనే కారణంతో కాకుండా అరుదైన నైపుణ్యాల కొరత కారణంగానే కంపెనీలు భారత నిపుణులకు పెద్దపీట వేస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. అమెరికా జారీ చేసే హెచ్1బీ వీసాల్లో భారత్ మొదటి స్థానంలో ఉండగా, యూకే స్కిల్డ్ వర్కర్ వీసాలు, యూరోపియన్ యూనియన్ ఈయూ బ్లూ కార్డ్‌ల జారీలో రెండో స్థానంలో నిలిచింది. యూఏఈ జారీ చేసే గోల్డెన్ వీసాలు, సాధారణ ఉపాధి వీసాల్లో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పటికే యూఏఈ మొత్తం జనాభాలో భారతీయులు 38 శాతం ఉండటం గమనార్హం. భారత నిపుణులను నియమించుకోవడంలో ఆస్ట్రేలియా 724 శాతం, యూకే 142 శాతం, అమెరికా 139 శాతం భారీ వృద్ధిని నమోదు చేశాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పలు దేశాల్లో స్థానిక ఉద్యోగులతో పోలిస్తే భారత వీసాదారులే ఎక్కువ జీతాలు పొందుతున్నారు. అమెరికాలో హెచ్1బీ వీసాదారుల సగటు వార్షిక వేతనం 1,40,000 డాలర్లు కాగా, అక్కడి పౌరులకు సమానమైన పాత్రల్లో 1,30,000 డాలర్లుగా ఉంది. యూకేలో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. ఇది నైపుణ్యానికి కంపెనీలు ఇస్తున్న విలువను సూచిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.భారత నిపుణుల కోసం జర్మనీ వంటి కొత్త మార్కెట్లు కూడా తలుపులు తెరుస్తున్నాయి. ఉద్యోగ ఆఫర్ లేకపోయినా నైపుణ్యం ఆధారంగా వీసా ఇచ్చే జర్మనీ ఖిఆపర్చునిటీ కార్డ్ఖి ప్రోగ్రామ్‌లో ఇప్పటివరకు జారీ అయిన పర్మిట్లలో దాదాపు మూడో వంతు భారతీయులకే దక్కాయి. ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవల రంగాల్లో భారత టెక్ నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని నివేదిక పేర్కొంది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-6-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 132 పేజీలు: 10+2 వెల: 6.50


రూ. 9.63 కోట్ల పన్ను చెల్లించండి 2లో

కోల్‌కతాలో అగ్నిప్రమాదం 4వేల ఇవిఎంలు దగ్ధం



## పశ్చిమాసియాలో మళ్లీ
# యుద్ధ మేఘాలు

● ఇరాన్‌పై అమెరికా భీకరదాడులు ● మినాబ్, బందర్ అబ్బాస్, సిరిక్, టెహ్రాన్‌లపైనే● ట్రంప్ ఆదేశాలమేరకు ఆత్మరక్షణ కోసమే చేశాం ● అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటన ● ఇరాన్ ప్రతీకార దాడులు తీవ్రతరం● యుఎస్ సైనిక కేంద్రాలపై బాలిస్టిక్ మిస్సైళ్లు ● జోర్డాన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్ ధ్వంసం ● గగనతలం మూసివేసిన కువైట్ ● హర్మూజ్ జలసంధి మూసివేత ● దాటేందుకు ప్రయత్నిస్తే కాల్చేస్తాం ● ఐఆర్‌జిసి తీవ్ర హెచ్చరిక ● చమురు సరఫరాకు ముప్పు● హార్ముజ్‌లో చమురు రవాణాకు 'సీక్రెట్ మిషన్': ట్రంప్



● ఒమన్ తీరంలో గల్లంతైన ముగ్గురు భారతీయుల మృతి ● అమెరికా దాడిని తప్పుపట్టిన ఇండియా ● నౌకలపై దాడులు ఆపాలని డిమాండ్ ● బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: కేంద్ర మంత్రి సర్బానంద సోనావాల్ ● మరో వాణిజ్య నౌకపై దాడి ● మంటల్లో భారత నౌక జల్‌వీర్ ● రంగంలోకి దిగిన ఒమన్ నౌకాదళం ● తీవ్రంగా ఖండించిన భారత్ ● అమెరికా దౌత్యాధికారికి సమన్లు ● దాడులు ఆందోళనకరం.. అంతర్జాతీయ నిబంధ నలకు విరుద్ధం ● ఐరాస వేదికగా భారత్ నిరసన ● ఇకపై దాడులు వద్దు.. శాంతి చర్చలు జరపాలి: ఐరాస చీఫ్ గుటెర్రెస్


పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. తాజాగా ఇరాన్‌పై అమెరికా దాడులు చేయడం, ప్రతిగా ఇరాన్ కువైట్, బహ్రెయిన్‌లోని యుఎస్ సైనిక స్థావరాలు లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. జోర్డాన్‌లోని అమెరికా ఎయిర్‌బేస్‌పైనా 12 బాలిస్టిక్ మిస్సైళ్లతో దాడి చేసి ధ్వంసం చేసింది. ఇలా ఉండగా, కువైట్ తన గగనతలాన్ని మూసివేసింది. మరోవైపు హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఎవరైనా దాటాలనే ప్రయత్నిస్తే నౌకలను పేల్చివేస్తామని ఐఆర్‌జిసి తీవ్ర హెచ్చరికలు చేసింది. అటు ఒమన్ తీరంలో బుధవారం ఓ నౌకనుంచి అదృశ్యమైన ముగ్గురు భారతీయులు మృతి చెందినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. న్యూఢిల్లీలోని అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. ఇదిలా ఉండగా, ఒమన్ తీరంలో భారత వాణిజ్య నౌక 'జల్‌వీర'పై దాడి జరిగింది. దీంతో నౌక అగ్నికీలల్లో చిక్కుకుంది. ఒమన్ నౌకాదళం రంగంలోకి భారత నావికులను రక్షించింది. మంటలను ఆర్పేందుకు యత్నిస్తోంది. వాణిజ్య నౌకలపై దాడులను ఐరాస వేదికగా భారత్ తీవ్రంగా ఖండించింది. దాడులు వద్దు, శాంతి కోసం చర్చలు జరపాలని ఐరాస చీఫ్ గుటెర్రెస్ విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలపై ఆందోళన వ్యక్తం చేశారు. - వివరాలు '5'లో

**ఖర్గ్‌ను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్** 2లో

## విస్తృత భాగస్వామ్యంతోనే
# వికసిత్ భారత్

- కేంద్ర, రాష్ట్రాల మధ్య నిరంతర భాగస్వామ్యం అవసరం
- నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సిఎం
- స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు
- ఆర్‌టిజిఎస్‌తో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల పర్యవేక్షణ
- పి4తో ఆర్థిక అసమానతలు తగ్గించే చర్యలు చేపట్టాం
- 'మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్' యాప్ ద్వారా ప్రభుత్వ సేవల్ని ప్రజల ఇంటివద్దకే అందిస్తున్నాం

**వికసిత్ భారత్‌లో యువత భాగస్వామ్యం నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని పిలుపు** 2లో



**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** సరళీకరణ, పాలనా సంస్కరణలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఈ విధానాలకు అనుసరణగా ముందు అడుగులు వేస్తున్నందునే గత రెండేళ్ల కాలం తీవ్ర ఆర్థిక సంక్షోభాలను అధిగమిస్తూ అభ్యున్నతి దిశలో అడుగులు వేస్తుందన్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి సమా వేశంలో ముందుగా అభినందనలు తెలిపిన అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ పాలసీ పెరాలసిస్ నుంచి గత దశాబ్దకాలంగా భారత్ పాలసీ గ్రోత్ వైపుగా అడుగులు వేసిందన్నారు. ఇది అద్భుతమైన ప్రగతి సూచికగా భావిం చాలన్నారు. మోడీ హయాంలో డిజిటల్ ఇండియా, జన్ ధన్, ఆధార్, యుపిఐ, మేక్ ఇన్ ఇండియాలాంటి కార్యక్ర మాలు వచ్చాయన్నారు. సరళీకరణ, పాలనా సంస్కరణలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లు భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితి పరిస్థితులు ఉన్నా భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అవతరించింది. ప్రధాని మోడీ రూపకల్పన చేసిన వికసిత్ భారత్ 2047కు ఎపి కూడా స్వర్ణాంధ్ర విజన్‌ను అనుసంధానం చేశాం. అభివృద్ధికి మానవ వనరులే పునాదిగా స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపకల్పన జరిగింది. సేదరిక నిర్మూలన, నైపుణ్యం, ఉపాధి, నీటి ఇంధన భద్రత, అగ్రిటెక్, గ్లోబల్ లాజిస్టిక్స్, డీప్‌టెక్ లాంటి 10 సూత్రాలను భాగంచేశాం, ఈ లక్ష్యాలను చేరుకునేందుకు సాంకేతికత, పారదర్శక డేటా డ్రివెన్ పాలనా వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఆర్టీజీఎస్ ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికే >>2

# గృహిణులు దేశ నిర్మాతలు

- కుటుంబంలో వారే కీలక పాత్ర
- వారు చేసే పనికి వెలకట్టలేం
- పరిహారం విషయంలోనూ న్యాయం జరగడం లేదు
- సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు



**న్యూఢిల్లీ,జూన్ 11:** దేశంలో గృహిణుల శ్రమపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గృహిణులు దేశ నిర్మాతలు అని, వారు చేసే పనికి కనీసం రూ.30వేలు పరిహారం చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణించినా, వైకల్యం సంభవించినా నెలకు కనీస పరిహారం కింద ఈ మొత్తం చెల్లించాలని సూచించింది. సుప్రీంకోర్టు జడ్జీలు జస్టిస్ సంజయ్ కరోల్, కే కోటిశ్వర్ సింగ్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో ఎవరైనా మరణించినా లేదా వైకల్యం సంభవించినా బాధితుల ఆదాయం వంటి వివరాల ఆధారంగా కూడా ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం అందిస్తాయి. ఈ నేపథ్యంలో ఒక కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు తాజా ఆదేశాలు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాల్లో గృహిణులు మరణిస్తే బాధితులకు నెలకు రూ.30వేల పరిహారం అందించాలని ఆదేశించింది. గృహిణులను దేశ నిర్మాతలుగా అభివర్ణించింది. వారు ఇంటి పని చేస్తూ, పిల్లల్ని, కుటుంబ సభ్యుల్ని చూసుకుంటారని, వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని, అంతిమంగా దేశాభివృద్ధికి దోహదపడతారని కోర్టు అభిప్రాయపడింది. వారు >>2

# నేడే తిరుపతిలో ఎన్‌డియే సంక్షేమ సభ

**సిఎం, డి.సిఎం, బిజెపి చీఫ్ రాక**

**తిరుపతి,జూన్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండేళ్ళ కూటమి ప్రభుత్వం తిరుపతిలో శుక్రవారం ఉదయం నమ్మకం,అభివృద్ధి, సంక్షేమ సభజరగనుండటంతో భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్రహోంమంత్రి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్ సభాస్థలిని పరిశీలించారు. శుక్రవారం ఉదయం 11గంటలకు తిరుపతికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రులు, రాయల సీమ నాయకులు హాజరుకానున్న భారీ >>2

# అక్టోబర్‌లో మెగా డిఎస్సీ

- డిసెంబర్‌లో పరీక్షలు.. అభ్యర్థులు సన్నద్ధం కావాలి
- 2025 డిఎస్సీ ఎంపికల్లో ఎలాంటి అక్రమాలు లేవు
- పారదర్శకతతోనే నియామక ప్రక్రియ నిర్వహించాం
- రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ వెల్లడి



**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరోసారి శుభవార్త అందించింది. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా అక్టోబర్ నెలలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు, డిసెంబర్ నెలలో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళిక రూపొం దించినట్లు రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో రాష్ట్ర క్రీడలశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి అజయ్ జైన్, శాప్ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ భరణితోకలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. డిఎస్సీ 2025 నియామకాలపై మరొకసారి సమగ్ర వివరణ ఇచ్చారు. డిఎస్సీ 2025 నియామకాల్లో హారిజాంటల్ రిజర్వేషన్లు, స్పోర్ట్స్ కోటా, దివ్యాంగుల కోటా అమలుపై కొంత మంది అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న సందేహాలు, సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాల్లో ఏమాత్రం నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. 2024లో నోటిఫై చేసిన సుమారు 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తికాకపోవడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల మేరకు హారిజాంటల్ రిజర్వేషన్ల >>2



గురువారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

**రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన చింతకాయల విజయ్**

**విశాఖపట్నం, జూన్ 11, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న అనంతరం సిఎం నారా చంద్రబాబునాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనను రాజ్యసభ సభ్యునిగా ఎంపిక చేసినం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లకు చింతకాయల విజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు >>2

## లిక్కర్ స్కాం కేసు
# రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి అరెస్టు



- 24 వరకు రిమాండ్... చంచల్‌గూడకు తరలింపు
- తెలుగు రాష్ట్రాల్లో ఇడి అధికారుల సోదాలు
- మాజీ మంత్రి కారుమూరి ఇంట్లోనూ తనిఖీలు

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వ పరిపాలనా సమయంలో చోటు చేసుకున్న మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిని ఎట్టకేలకు ఇడి అరెస్టు చేసింది. హైదరాబాద్‌లోని వారి ఇళ్లలో సోదాలు నిర్వహించిన అధికారులు ఇరువురిని అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లి ఇడి కోర్టులో వారిని హాజరుపరిచారు. కోర్డు వారికి ఈ నెల 24 వరకు రిమాండ్ విధించింది. చంచల్ గూడ జైలుకు తరలించారు.
లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఇడి అధికారులు సోదాలు చేపట్టారు. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు హైదరాబాద్‌లోని 10 ప్రాంతాల్లో గురువారం తనిఖీలు నిర్వహించింది. వైఎస్సార్సీపి ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఇడి అధికారులు మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఎ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఇసిఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. కేసులో మొత్తంగా 33 మందిని నిందితులుగా చేర్చారు. మద్యంకుంభకోణంలో అన్నీతానై వ్యవహ రించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైఎస్సార్సీపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయ సాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సిఎంఒ కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరె క్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఎపిఎస్‌బిసిఎల్ మాజీ ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఎపిఎస్‌బిసిఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్‌పివై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల >>2

## మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం
# జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం



గురువారం మంగళగిరిలో దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

- శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధరణ
- యాగశాల, గంట మండపం పునర్నిర్మాణం
- జులై 3న జీర్ణోద్ధరణ పనులకు శంకుస్థాపన
- దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాల వైశిష్టత, ప్రాముఖ్యతను కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎపి మానవ వనరుల శాఖమంత్రి లోకేష్ అన్నారు. ఈక్రమంలో పలు ప్రసిద్ధ దేవాలయాలకు జీర్ణోద్ధరణను చేపడుతున్నామని తెలిపారు. మంగళగిరి దిగువ సన్నిధిలోని ప్రసిద్ధ వైష్ణవ దివ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం జీర్ణోద్ధరణ, పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉండవల్లి నివాసంలో అధికారులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి లోకేష్‌కు వివరించారు. ఆలయంలోని శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధ రణతో పాటు యాగశాల, గంట మండపం పునర్ నిర్మాణం, వాహనశాల నూతన నిర్మాణానికి సమావేశంలో మంత్రి ఆమోదం తెలిపారు. ఆయా జీర్ణోద్ధరణ, అభివృద్ధిపనులను ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఆలయం వెలుపల >>2

# నేటినుంచి పాఠశాలలు పున:ప్రారంభం

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యార్థులకు బడి బాటకు వేళాయింది. శుక్రవారం నుంచి స్కూలు గంట మోగనుంది. విద్యార్థులు బ్యాగు తగిలించుకుని మళ్లీ తరగతులకు హాజరుకానున్నారు. నేటితో వేసవి సెలవులు ముగియడంతో ఇంతకాలం ఇంటి దగ్గర ఉన్న విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టనున్నారు. అటు అధికారులు సైతం శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు ప్రారంభంకానున్నట్లు ప్రకటించారు. 2026-2027 ఏడాదికి పాఠశాల క్యాలెండర్‌ను సైతం విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 రోజులు పాటు పని చేయనున్నట్లు వెల్లడించారు. మరో 87 రోజులు సెలవు రోజులుగా తెలిపారు. పనిలో పనిగా పరీక్షల షెడ్యూల్స్‌నూ విడుదల చేశారు.

12-6pg4_12-6pg4.qxd 11/Jun/26 11:13 PM Page 1



ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.

న-థామస్ ఫుల్లర్

# పౌష్టికాహారలోపంలో భారతావని!


ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా పౌష్టికాహార లోపం నుండి దేశ ప్రజలను గట్టెక్కించలేకపోతున్నారు. స్వాతంత్య్రం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా నేటికీ పౌష్టికాహార లోపంతో రకరకాల సమస్యలతో సతమతమవుతున్నవారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు.ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైఐదు శాతం పైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఎంతో కాలంగా చెప్తూనే ఉన్నాయి.ఐదుసంవత్సరాల్లోపు పిల్లల్లో నలభైశాతం మంది తక్కువబరువుతో పుడుతున్నారని, వారిలో దాదాపు ఏడెనిమిది శాతం మంది పుట్టిన ఐదేళ్ల లోపే మరణిస్తున్నారని ఎన్నోనివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైన సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందకపోతే అందుకు బాధ్యత వహించాల్సింది పాలక పెద్దలే. తల్లీ బిడ్డకు పౌష్టికాహారం అందివ్వలేకపోవడం కూడా పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా ఇప్పుడు కొత్తగాపథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్నపథకాలు ఏమేరకు అమలుచేస్తున్నారు? అర్హులైనవారిలో ఎంత మందికి అందిస్తున్నారు?అధ్యయనాలు, సమీక్షలు, సమావేశాలు నిర్వహించడమే కాదు. పర్యవేక్షణ కూడా అవసరం. ఆ పర్యవేక్షణ లోపం కారణంగానే తల్లీబిడ్డకు అందించాల్సిన పౌష్టికాహారం పక్కదారిపడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా పటిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా పౌష్టికాహార లోపం పెచ్చరిల్లి పోతున్నదనే చెప్పొచ్చు. ఇటీవల ప్రపంచ ఆహారనివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం పౌష్టికాహారంతో బాధపడేవారి సంఖ్యప్రపంచంలో ఎనభైకోట్లకుపైగా ఉంటుందని అంచనా వేశారు. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. రకరకాల నూతన పథకాలను ప్రవేశపెడు తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లల్లో తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశుఅభివృద్ధి పథకాన్ని (ఐసిడీఎ) ప్రవేశపెట్టింది.ఈపథకం ప్రవేశపెట్టినప్పుడు దేశవ్యాప్తంగా ఎంతోమంది నిరుపేదలకుచేయూతనిచ్చింది.కానీ రానురాను అవకతవకలు, అవినీతి కారణంగా ఈపథకం పక్కదారి పట్టిందనే చెప్పొచ్చు. అర్హులైన వారికి ఎందరికో ఇది అందకుండాపోయింది. ఎన్నో ఆరోపణలు వచ్చాయి. విచారణలు జరిగాయి. కొన్ని సంఘటనలపై చర్యలు కూడా తీసుకున్నారు. పటిష్టమైన పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడంవల్లనే ఈ పథకం ఆశించిన మేరకుఫలితాలు ఇవ్వలేకపోతున్నదనే ఆరోపణలను కొట్టివేయలేం. ఇవేకాదు ఇంకెన్నో పథకాలు ప్రవేశపెట్టారు.ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం, తదితర ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈపథకాలను ఇంటర్మీడియేట్ కాలేజీల్లోకూడా ప్రవేశపెట్టాలని ఇటీవలనే తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. దేశంలో కొన్నిప్రాంతాల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగ మించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా అందిస్తున్నారు. అయినా భారత్‌లో పౌష్టికాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది.ప్రపంచ ఆకలి సూచీలో మూడేళ్ల క్రితం వెల్లడించిన వివరాల ప్రకారం నూట ఇరవైఒక్క దేశాల్లో భారత్ నూట ఏడో స్థానంలో ఉంది. ఈపౌష్టికాహార లోపంకారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళలలో, చిన్నారుల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పై శాతానికి పైగా వయసుకు తగిన ఎత్తు పెరగడం లేదు. మరో పంతొమ్మిది శాతం ఎత్తుకుతగిన బరువు ఉండడం లేదు. ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాన్ని ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర,అసోం, గుజరాత్,తదితర రాష్ట్రాల్లో ఈపౌష్టికాహార సమస్యఅధికంగా ఉంది. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైఏళ్ల లోపు ఉన్న మహిళలలో దాదాపు యాభైఏడుశాతం రక్తహీనతతో బాధపడుతున్నారు.ఎనభైశాతానికి పైగాసూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యాయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థద్వారాపోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం కొనసాగిస్తూనే ఉన్నారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక పథకాల ద్వారా ఒడిశా ప్రభుత్వం కృషి చేస్తున్నది. మరికొన్ని రాష్ట్రాల్లో కూడా పలురకాల పథకాలు ప్రవేశపెడుతున్నారు. పథకాలు, ఉద్దేశ్యాలు సక్రమంగా ఉన్నా సంతృప్తి కలిగించే విధంగాకన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి చాలా వరకు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహారధాన్యాల ఉత్పత్తులకు కొరత లేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు వస్తున్నాయి.నిల్వలు చేసుకోవడానికి అవసరమైన గోదాములు లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా అందరికి రెండుపూటలా ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. మరొకపక్క పాఠశాలల్లో పారిశుధ్య సౌకర్యంలేకపోవడం వల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఇవన్నీ పాలకులకు తెలియనివికావు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తపథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లో లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

అందరిలోనూ శక్తిసామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# నకిలీ విత్తనాల కాటుకు రైతాంగం బలి!

*జాతీయ నేర గణాంకాల బ్యూరో ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం వేలాదిమంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2022లో దేశవ్యాప్తంగా 11 వేలకుపైగా రైతులు, వ్యవసాయ రంగానికి చెందిన వ్యక్తులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు నమోదైంది. నకిలీ విత్తనాలకు రాష్ట్రాల సరిహద్దులు లేవు. ఒక రాష్ట్రంలో తయారై, మరోరాష్ట్రంలో ప్యాక్ అయి, ఇంకో రాష్ట్రంలో రైతు చేతికి చేరుతున్నాయి. అందుకే ఇది ఒక రాష్ట్ర సమస్య కాదు, జాతీయ వ్యవసాయ భద్రతకు సంబంధించిన సమస్య. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు తరచూ ఈకేసుల్లో ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా నకిలీ విత్తనాల మాఫియా వేర్లు విస్తరించాయని దర్యాప్తులు సూచిస్తున్నాయి. నకిలీ విత్తనం పొలంలో పడితే పంట నష్టం, మార్కెట్‌లో అమ్మితే రైతుకు నష్టం, దాన్ని అరికట్టకపోతే దేశానికే నష్టం. అందుకే నకిలీ విత్తనాలపై యుద్ధం ప్రతి ఒక్కరి బాధ్యత.*

డాక్టర్ మోటె చిరంజీవి

వ్యవసాయ రంగంలో విత్తనం అత్యంత కీలకమైన ఉత్పాదక సాధనం. రైతు వేసే పంట భవిష్యత్తు, దిగుబడి, ఆదాయం అన్నీ విత్తనం నాణ్యతపై ఆధారపడి ఉంటాయి. ముఖ్యంగా వానాకాలం ప్రారంభమయ్యే సమయంలో రైతులు విత్తనాల కొనుగోలుకు పెద్ద ఎత్తున సిద్ధమవుతారు. ఈ అవకాశాన్ని కొందరు అక్రమ వ్యాపారులు నకిలీ విత్తనాలను మార్కెట్‌లోకి విడుదల చేయడానికి వినియోగిస్తుంటారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నకిలీ విత్తనాల వల్ల మొలక శాతం తగ్గిపోవడం, మొక్కల ఎదుగుదల సరిగా లేకపోవడం, తెగుళ్ల అధికంగా సోకడం, ఆశించిన దిగుబడి రాకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. రైతు ఒకసారి నష్టపోతే ఆ ప్రభావం మొత్తం వ్యవసాయ చక్రంపై పడుతుంది. అందుకే నకిలీ విత్తనాల నివారణకు రైతులు, అధికారులు, విత్తన విక్రేతలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. రైతులు విత్తనాలను కొనుగోలు చేసే ముందు ప్రభుత్వం గుర్తింపు పొందిన డీలర్లు లేదా లైసెన్స్ కలిగిన విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలి. విత్తన ప్యాకెట్‌పై కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, గడువు తేదీ, మొలకశాతం, ధృవీకరణ గుర్తులు ఉన్నాయో లేదోపరిశీలించాలి. ముఖ్యంగా కొనుగోలు చేసిన ప్రతి విత్తనానికి బిల్లు తీసుకోవడం తప్పనిసరి. భవిష్యత్తులో ఏదైనా సమస్య తలెత్తితే ఆ బిల్లు రైతుకు చట్టపరమైన ఆధారంగా ఉపయోగపడుతుంది. అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. రైతులకు నాణ్యమైన విత్తనాల గుర్తింపు, నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలపై శిక్షణ ఇవ్వాలి. మార్కెట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాలను మరింత కఠినంగా అమలు చేయడం ద్వారా మాత్రమే ఈ అక్రమ వ్యాపారాన్నిఅరికట్టగలం. నేటి పరిస్థితుల్లో రైతు కేవలం పంట సాగు చేయడమే కాకుండా వినియోగదారుడిగా కూడా అప్రమత్తంగా ఉండాలి. తక్కువ ధరకు వస్తోందని నాణ్యతను విస్మరించడం ప్రమాదకరం. నాణ్యమైన విత్తనం కొనుగోలు చేయడం రైతు హక్కు మాత్రమే కాదు, అతని భవిష్యత్తుకు భరోసా కూడా. భారతదేశ వ్యవసాయ రంగం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, వాటిలో అత్యంత ప్రమాదకరమైనది నకిలీ విత్తనాల వ్యాపారం. రైతు పొలంలో విత్తనం నాటే క్షణం నుంచే అతని భవిష్యత్తు నిర్ణయమవుతుంది.అలాంటి విత్తనమే నకిలీగా మారితే రైతు కష్టం, పెట్టుబడి, ఆశలు అన్నీ ఒక్కసారిగా కూలిపోతాయి. ఇది కేవలం పంట నష్టానికి మాత్రమే పరిమితం కాకుండా, అప్పుల భారానికి, మానసిక వేదనకు, చివరకు రైతు ఆత్మహత్యలకు కూడా దారి తీస్తున్న సామాజిక సమస్యగా మారింది.దేశంలో ప్రతి ఏటా లక్షలాది మంది రైతులు విత్తనాలపై భారీ మొత్తంలో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే నాణ్యతలేని లేదా నకిలీ విత్తనాల కారణంగా పంటలు విఫలమైన సంఘటనలు అనేక రాష్ట్రాల్లో నమోదవుతున్నాయి. ముఖ్యంగా పత్తి, మొక్కజొన్న,సోయాబీన్, కూరగాయల పంటల్లో ఈసమస్య తీవ్రంగా కనిపిస్తోంది.విత్తనాలు మొలకెత్తకపోవడం, మొక్కల ఎదుగుదల సరిగా లేకపోవడం,దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంవల్ల రైతులు తీవ్రనష్టాలను చవిచూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన వివరాల ప్రకారం,



గత కొన్నేళ్లలో పలు రాష్ట్రాల్లో భారీ మొత్తంలో నకిలీ విత్తనాలు స్వాధీనం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో నకిలీ విత్తనాల తయారీ, విక్రయాలపై కేసులు నమోదయ్యాయి. అయినప్పటికీ ఈ అక్రమ వ్యాపారం పూర్తిగా అరికట్టబడలేదన్నది వాస్తవం. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, నకిలీ విత్తనాల వల్ల కలిగే పంట నష్టాలు రైతులను తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయి. రైతు ఒక పంట కోసం అప్పులు చేసి పెట్టుబడి పెడతాడు. పంట విఫలమైతే అప్పు తీర్చలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితుల్లో అనేక మంది రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. దేశవ్యాప్తంగా నమోదవుతున్న రైతు ఆత్మహత్యల్లో నకిలీ విత్తనాలు ఒక పరోక్ష కారణంగా అనేక రైతు సంఘాలు, వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వ గణాంకాల్లో 'నకిలీ విత్తనాల వల్లే ఆత్మహత్య' అని ప్రత్యేకంగా నమోదు చేసే విధానం లేకపోవడం వల్ల అసలు సమస్య తీవ్రత పూర్తిగా బయటకు రావడం లేదు. జాతీయ నేర గణాంకాల బ్యూరో నివేదికలు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు చూపిస్తున్నాయి. ఈ మరణాల వెనుక అప్పులు, పంట వైఫల్యాలు, మార్కెట్ సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి అనేక కారణాలు ఉంటాయి. అయితే పంట వైఫల్యానికి నకిలీ విత్తనాలు కూడా ఒక ముఖ్య కారణంగా నిలుస్తున్నాయనే విషయాన్ని విస్మరించలేం. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం రైతులను అప్రమత్తం చేయడం సరిపోదు. నకిలీ విత్తనాల తయారీ, నిల్వ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి. నేరస్తులపై కఠిన శిక్షలు అమలు చేయాలి. అదే సమయంలో నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలి. రైతు దేశానికి అన్నదాత. అతని చేతిలోని విత్తనం నాణ్యంగా ఉంటేనే దేశ ఆహార భద్రత సురక్షి తంగా ఉంటుంది. నకిలీ విత్తనాల వ్యాపారం రైతు జీవితాలతో చేసే చెలగాటం మాత్రమే కాదు, దేశ వ్యవసాయ భవిష్యత్తుపై జరిగే దాడికూడా. ఈమౌన విప త్తును అరికట్టడం ప్రభుత్వాలు,అధికారులు,విత్తనకంపెనీలు, రైతు సంఘాలుసమాజం మొత్తం బాధ్యతగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక పంట విజయంలో 20నుంచి25శాతం వరకు ప్రభావం విత్తన నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. కేంద్ర వ్యవసాయశాఖ పార్లమెంట్‌లో వెల్లడించిన సమాచారం ప్రకారం, గత కొన్నేళ్లలో దేశవ్యాప్తంగా వేలాది క్వింటాళ్ల నకిలీ, నాణ్యతలేని విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో నకిలీ విత్తనాల విక్రయాలపై వందలాది కేసులు నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2015-2022 మధ్య కాలంలో 21,724 టన్నుల నకిలీ లేదా నాణ్యతలేని విత్తనాలు స్వాధీనంకాగా, తెలంగాణలో 1.17 లక్షలటన్నులకు పైగా విత్తనాలు పట్టుబడినట్లు కేంద్ర ప్రభుత్వ సమాచారం. ఇది సమస్య తీవ్రతకు నిదర్శనం.జాతీయ నేరగణాంకాల బ్యూరోప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం వేలాదిమంది రైతులు,వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 2022లో దేశవ్యాప్తంగా 11వేలకుపైగా రైతులు,వ్యవసాయ రంగానికి చెందిన వ్యక్తులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు నమోదైంది. నకిలీ విత్తనాలకు రాష్ట్రాల సరిహద్దులు లేవు. ఒక రాష్ట్రంలో తయారై, మరోరాష్ట్రంలో ప్యాక్ అయి, ఇంకో రాష్ట్రంలో రైతుచేతికి చేరుతున్నాయి. అందుకే ఇదిఒక్క రాష్ట్ర సమస్య కాదు,జాతీయ వ్యవసాయ భద్రతకు సంబంధించిన సమస్య. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు తరచూ ఈకేసుల్లో ప్రస్తావనకు వస్తున్నప్పటికీ, దేశవ్యాప్తంగా నకిలీ విత్తనాల మాఫియా వేర్లు విస్తరించాయని దర్యాప్తులు సూచిస్తున్నాయి. నకిలీ విత్తనం పొలంలో పడితే పంట నష్టం,మార్కెట్‌లో అమ్మితే రైతుకు నష్టం, దాన్ని అరికట్టకపోతే దేశానికే నష్టం. అందుకే నకిలీ

# బాలల భవిత బంగారు బాట... సమాజ సంక్షేమం

రామకిష్టయ్య సంగనభట్ల

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, వివిధ దేశాలలో చట్టాలు ఎన్ని చేసినా అవి అమలుకు నోచుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితి ప్రత్యేక విభాగమైనఅంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) 2002లో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవంను ప్రారంభించింది. ప్రపంచంలో అసంఘటిత రంగంలో బాల కార్మికుల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఉదాహరణకు ఇళ్లలో పనిచేసే బాలలు. వాస్తవానికి అనేక సందర్భాల్లో బాలకార్మిక వ్యవస్థప్రభుత్వ లెక్కల్లోకి రాదని కూడా జాతీయ బాలల హక్కుల కమిషన్ పేర్కొంటోంది. యునిసెఫ్ ప్రకారం దాదాపు సగం మంది, ప్రణాళికా సంఘం అంచనా ప్రకారం సుమారు 43 శాతం మంది బాలబాలికలు ఎనిమిదో తరగతిలోపే బడి మానివేస్తున్నారు. షెడ్యూల్డ్ కులాల్లో ఇది 55శాతం షెడ్యూల్డ్ తెగల్లో 63శాతం దాకా ఉందని అంచనా. బడి మానేసిన ప్రతి పిల్లవాడూ అనివార్యంగా బాలకార్మికుడిగానే జీవిస్తున్నాడని వివిధ అధ్యయనాలు తెలియ జేస్తున్నాయి. ఫలితంగా బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లెంగిక వేధింపులు పెరుగుతున్నాయి. 2005 నాటికి జాతీయ బాలల కార్యాచరణలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిషేధంతో పాటు బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ, ఈ లక్ష్య సాధనలో విఫలమయ్యాం. ప్రపంచ బాలలహక్కుల దినోత్సవం జరుపుకుంటున్నా ప్రయోజనం లేకుండాపో యింది. అందమైన బాల్యాన్ని లేకుండా చేయడం అతి పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన. బాలకార్మిక వ్యవస్థను రద్దు చేయాలన్నా లేదా బాల్యవివాహాలను పూర్తిగా నిషే ధించాలన్నా ముందు జరగాల్సింది సార్వత్రిక ప్రాథమిక విద్యను అందుబాటులోకి తేవడం. అందుకే విద్యను ప్రాథ మిక హక్కుగాచేశారు. చట్టంఅమల్లో భాగంగా బడిబయట ఉన్న పిల్లలను, మధ్యలో మానేసిన వారిని తిరిగి బడిలో చేర్పించడం సవాలుగా మారింది.విద్యాహక్కు చట్టం హామీ ఇచ్చినవిధంగా వీరందరికీ వాళ్ల వయసుకు తగినతరగతిలో చేర్పించి విద్యనందించడమూ ఒక సవాలే. మధ్యలో బడి మానేయకుండా చూడటానికి ఎనిమిదో తరగతి వరకూ పిల్లలకు డిటెన్షన్ పద్ధతి ఉండకూడదని, వీరిని సమగ్ర, నిరంతర మూల్యాంకన పద్ధతిద్వారా పరీక్షి ంచాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. నాణ్యమైన విద్యనందించడం ద్వారా ప్రతిఒక్కరూ అవసరమైన స్థాయిలో చదువు నేర్చుకుని, తర్వాతి తరగతిలోకి ప్రవేశించగలిగేలా చేయా ల్సిన బాధ్యత పాఠశాలపై ఉంటుందనీ చట్టం పేర్కొంటోం ది. బాలలు బాలకార్మికులుగా మారకుండా చేసేందుకు విద్యాహక్కు చట్టంలో అనేక ఇతర నిబంధనలూఉన్నాయి. విద్యా సంవత్సరంలో ఏ సమయంలో వచ్చినా తగిన తరగతిలో చేర్చుకోవాలి. అవసరమైన అదనపు శిక్షణ ఇవ్వాలి. దండన లేనిబోధన అందించాలి.బడిలో ఉండాల్సిన పిల్లలు అందులో చేరకపోవడానికి, మధ్యలో బడి మానేసి బయట ఉండటానికి తల్లిదండ్రుల పేదరికం,సామాజిక వెనక బాటుతనం, పిల్లలకు అనుకూలంగా లేని బోధనాంశాలు,బోధనా ప్రణాళిక తదితర కారణాలున్నాయి.భారత రాజ్యాంగంలోని 24,39,45వ అధికరణలు పిల్లలకు శ్రమ దోపిడీ నుంచే కాకుండా ఇతర రక్షణలనూ కల్పిస్తున్నాయి.వయసుకుతగని ఆర్థిక కార్యకలాపాలు, వృత్తుల్లో పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణకల్పిస్తోంది. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడానికి భారత ప్రభుత్వం త్రిముఖవ్యూహాన్ని అమలుచేస్తోంది.బాలకార్మిక చట్టాల అమలు,బాలలసమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన,అమలు,

# ప్రజావాక్కు

## విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించండి

చాగంటి, నాగపని శర్మలాంటి వారిని దూరం పెట్టండి. విద్యార్థులకువిలువలు పెంచేందుకుఒకటవతరగతి నుండి చాగంటి వారి ప్రవచనాలు బోధించేందుకు ప్రభుత్వం సిలబసు ఇచ్చింది. అయ్యా ..విద్యాశాఖామంత్రి గారు మీరు విదేశాలలో చదువుకొని వచ్చారు, మీలో శాస్త్రీయ ఆలోచనలు మెండుగా ఉంటాయి అనుకున్నాము.మరి మీరేమో విలువల కొరకు చాగంటి వారిని ఆశ్రయిస్తున్నారు.ప్రజాకవి వేమనపద్యాలు సిలబస్‌లోచేర్చండి. విద్యార్థులకు..చాగంటి సూక్తులు కాదు. సూర్యుడు చంద్రుడు భూమి తమ చుట్టూ తాము అలా అలా తిరిగే క్రమంలో ఒకదాని నీడఒకదాని మీదపడి గ్రహణాలు ఏర్పడతాయి. పాఠశాలలో ఇవి చెప్పే సైన్స్ పంతులు గ్రహణం రోజు కదలకుండా దుప్పటి కప్పుకొని పడుకునే వాళ్ళు కూడా ఉన్నారు. ఆచరణ ముఖ్యం. అలాంటి విద్యను విద్యార్థులకు నేర్పండి. శాస్త్రీయ సమాజం నిర్మించండి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## ఫిరాయింపుదారుల సభ్యత్వాన్ని రద్దుచేయాలి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు తీర్పు అత్యంత పవిత్రమైనది. ప్రజలు ఒకసిద్ధాంతాన్ని నమ్మి తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. అయితే ఇటీవల రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న ఫిరాయింపులు ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాయి. ప్రజాప్రతినిధులు ప్రలోభాలకు గురై పక్షాలు మార్చడం ప్రజాస్వామ్య విలువలకే గొడ్డలి పెట్టు.ప్రస్తుతం ఉన్నఫిరాయింపు నిరోధకచట్టం ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. ఈ చట్టంలోని లొసుగులను వాడుకుని ప్రతినిధులు స్వార్థ ప్రయోజనాల కోసం పక్షాలు మారుతున్నారు. ఒక గుర్తుపై గెలిచి మరో పక్షంలోకి వెళ్లడం ఓటర్లను మోసం చేయడమే. ఫిరాయింపులకు పాల్పడినప్పుడు సభ్యత్వం తక్షణమే రద్దు అయ్యేలా కఠిన నిబంధనలు ఉండాలి.

- కె.నాగరాజు, నల్గొండజిల్లా

## చెత్త సేకరణలో నిర్లక్ష్యం

పట్టణాలలో, గ్రామాలలో నిరంతరం ప్రయాణిస్తూ రోడ్ పైన ఎక్కడబడితే నిరుపయోగమైన ప్లాస్టిక్ కవర్లు, తినుబండారాలు, తడి చెత్త పొడి చెత్త వేస్తుంటాం. దీని వలన దానికి దగ్గరగా ఉన్న కుటుంబాలు అనారోగ్యాల పాలు అవుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ప్రాణాలు పోగొటుకుంటున్నాం.కావున సిబ్బంది ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్‌లలోమాత్రమే చెత్తవేసి ప్రాణాలను కాపాడుదాం.

- ఎం. శంకర్‌రావు, హైదరాబాద్

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పెనుముప్పు

మానవ మనుగడలో సాంకేతిక పరిజ్ఞానం భాగమైన వేళ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను సవాలుగా మారాయి. పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్ల వంటి పరికరాలు పనికిరాకుండా పోయినప్పుడు అవి ఇ వ్యర్థాలుగా మారుతాయి. భారతదేశంలో ఈ సమస్య తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఇవ్యర్థాల ఉత్పత్తిలో అమెరికా,చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉంది.భారతదేశం ఏటా సుమారు 3.2మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలనుఉత్పత్తి చేస్తోంది. ఇందులో కేవలం పది శాతం మాత్రమే శాస్త్రీయంగా పునర్వినియోగం అవుతోంది.మిగిలిన వ్యర్థాలు అసంఘటిత రంగం చేతుల్లోకి వెళ్లడంవల్ల విషపూరితమైన సీసం, పాదరసం, కాడ్మియం వంటి మూలకాలు నేలలోకి, నీటిలోకి చేరుతున్నాయి. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. కనుక ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బాధితులకు ఉపశమనం

ప్రకృతి విపత్తులు ఊహించుకుని సమయంలోనే కాకుండా ఎప్పుడైనా సంభవించి జనజీవితం అతలాకుతలం అవుతుంది. దీనికితోడు తుఫానుకు, అగ్నిప్రమాదాలకు నివాస గృహాలుపోయి గూడులేక, పనులు స్తంభించి కుటుంబాల రోదనతో బాధ వర్ణనాతీతం. ప్రభుత్వ పరిహారం అందేలోపున రిజర్వ్ బ్యాంక్ ప్రభావిత ప్రాంతాల అభ్యర్థులకు వారు అడగక ముందే రుణ ఉపశమన చర్యలు అమలు చేయొచ్చునని మార్గదర్శకాలు వెలువడినవి. ఈ నిర్ణయం బాధలతో ఉన్న వారిని దయతో,బ్యాంకులు ఆదుకోవడం మానవత్వం తో తీసుకున్న ఉత్తర్వు. దీనితోపాటు బ్యాంకుల సేవలను తాత్కాలిక ప్రాంగణం నుండిచేస్తారు. ఇంటిని పునర్నిర్మాణం చేయుటకు బాధితులకు ఎంతో ఉపశమనం కల్గించే విషయం.

- బి మేఘనాదం, విశాఖపట్నం

## సర్ పై అప్రమత్తంగా ఉందాం..


ఎలక్షన్ కమిషన్ ప్రవేశపెడుతున్న ఓటర్ సవరణ చట్టం పై నిరంతరం అవగాహన కలిగి ఉండి మనం అప్రమత్తంగా అర్హులుగా ఉన్న కూడా మన ఓటును తొలగించే అవకాశాలు లేకపోలేదు.అప్రమత్తంగా ఉంటేనే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వ్యక్తులవుతాము. మన ఓటు హక్కును మనమే కాపాడుకోవాలి. తప్పులు చూపించి తప్పించుకునే అవకాశాలు ఉన్నాయి.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

# ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిందేనా?

దాడిశెట్టి శ్యామ్ కుమార్

విద్య అనేది దేశ నాగరికత జీవన విధానాలపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటుంది. దేశం శాస్త్ర సాంకేతిక అభివృద్ధి పథంలో ముందుకు పురోగమించాలంటే అక్షర జ్ఞానం కూడా ప్రతిఒక్కరికి అందాల్సి ఉంటుంది.ఈక్రమంలో దేశంలో ప్రతి ఒక్కరికి విద్యను అందించే రీతిలో రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రీ ప్రైమరీ మొదలు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాల విద్యాభివృద్ధికి ఉచిత విద్యాబోధనతో పాటు అనేక సదుపాయాలను కల్పిస్తున్నాయి. ప్రధానంగా ప్రాథమిక స్థాయి నుండి ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో విద్యాహక్కు చట్టం అమలుకు ప్రభుత్వాలు ప్రాధా న్యతనిస్తూ దేశంలోని బడిఈడు పిల్లలందరికి నిర్బంధవిద్య ను అమలు పరుస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో విద్యాహక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదనే విమర్శలు కూడా లేకపోలేదు.అయితే విద్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో చేర్చడం జరిగింది. ఈ క్రమంలో అనేక రకాలైనటువంటి విద్యా ప్రయోజనాత్మక విలువలు గణనీ యంగా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు సైతం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత కలిగిన విద్య కోసం ఉత్తమమైన విష య బోధకులను నియమిస్తూ అత్యున్నతమైన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ప్రయత్నిస్తుంది. ఆధునిక సాంకేతిక విధానాలను కూడా ప్రభుత్వ పాఠశాలలో వినియోగించుకునే రీతిలో ఇంటర్నెట్ సదుపాయం ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు డిజిటల్ బోధనతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల నిర్వహణ కూడా చేపడుతుంది. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు కావలసిన బడ్జెట్ సరిపోవడంలేదని భిన్న వాదనలు తరచుగా వినిపిస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం పాఠశాల మౌలిక వసతులకు కొంత బడ్జెట్‌ను కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధిపరిచే దిశగా ప్రయత్నిస్తూనే ఉన్నప్పటికి కారణాలు ఏవైనా క్షేత్రస్థాయిలో ఎందుకో పరిపూర్ణంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అనుకున్న స్థాయి చేరుకోలేకపోతుందనే సంశయం కలగక మానదు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మాధ్యమాలలో విద్యాబోధన, సహ పాఠ్య కార్యక్రమాలు ఆధునిక శాస్త్ర సాంకేతిక భావన అభివృద్ధి పరిచే సైన్స్ ప్రయోగశాలల నిర్వహణతో పాటు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నైపుణ్యాలను పెంపొందించే విధంగా క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తున్నాయి. అయితే ఇన్ని విధాలుగా ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాల నిర్మాణాత్మక విధానాలకు ప్రత్యేక కార్యచరణ చేపడుతున్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలో అనుకున్న స్థాయిలో విద్యార్థులు నమోదు కాకపోవడం గమనార్హం.దీనికి ప్రధానంగా స్థానికంగా ప్రభుత్వపాఠశాలపై పూర్తి అవగాహన లేకపోవడమా లేక ప్రభుత్వ పాఠశాల ఔన్నత్యాన్ని పూర్తిస్థాయిలో స్థానికులు గుర్తించలేకపోతున్నారా అనిపిస్తుంది. ప్రభుత్వాలు నడిపే ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో చాలా వరకు విశాలమైన



ఆటస్థలాలు అనుకూలమైన నీటివసతి, శానిటేషన్ వ్యవస్థ విద్యార్థులకు అడపాదడపా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం, సరైనవిద్యార్హతలు కలిగిన బోధనా సిబ్బందిని నియమించడంతోపాటు ఉచిత మధ్యాహ్న భోజనం పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు,స్కూల్ యూనిఫార్మ్స్ ఇలాంటిఎన్నో పథకాలు ప్రభుత్వాలు అమలుచేస్తుండడం ఒక ఎత్తు అయితే ప్రభుత్వ పాఠశాలలో అనుకున్న స్థాయిలో విద్యార్థులు తగినంతగా లేకపోవడం మరో ఎత్తుగా ఉంటుంది. నాణ్యత ప్రమాణాలు పుష్కలంగా ఉన్నటువంటి విద్యావ్యవస్థగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అన్ని వర్గాల వారితో పాటు ఎక్కువగా పేద, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్న విభిన్నవర్గాల వారికి ఉపయోగకరంగా ఉంటున్నప్పటికీ, విద్యార్థుల సంఖ్య అనుకున్న స్థాయిలో లేకపోవడం ఆర్థికంగా వెనుకబడిన వారు దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నటువంటి కుటుంబాల నుండివస్తున్న విద్యార్థుల సంఖ్యనే ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం గోచరిస్తుంది. గత రెండు దశాబ్దాల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గిపోతుండడం ప్రధానంగా ప్రభుత్వాలే కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు మోడల్ స్కూల్స్, సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో చాలా వరకు ఆయా విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తున్నది. తద్వారా స్థానికంగాఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య తగ్గిపోతుందా అనిపిస్తుంది. ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో కనీస స్థాయిలో నిరంతరం నమోదు శాతం పెరుగుతూ ఉండాలి. అయితే ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో ప్రీప్రైమరీ స్కూళ్లను ప్రారంభించడం ద్వారా కొంతవరకు ప్రభుత్వ పాఠశాలలో క్రమంగా విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు ఆస్కారం ఉంటుందని అనుకుంటున్నారు. ప్రాథమిక స్థాయి నుండే మౌలిక వసతులు మరింత ఉన్నతీకరించబడి తరగతి గదుల సంఖ్యతోపాటు అవసరమైన విషయ బోధకులు ఉన్నట్లయితే ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల వైపు గణనీయంగా ఆకర్షింపబడతారని అంచనా. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక స్థాయిలో ఐదు తరగతులకు ఎక్కువగా ఒకటి నుండి రెండు తరగతి గదులు ఉండడమే కాకుండా ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారు. ఇలా కాకుండా ప్రాథమిక స్థాయి పటిష్టంగా ఉండాలంటే విషయ బోధకులు సరిపడా ఉండాలనే వాదనలు వినిపిస్తున్నాయి . ప్రాథమిక స్థాయి పటిష్టంగా ఉంటే తద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి అవకాశం ఏర్పడుతుందనే భిన్న అభిప్రాయాలు లేకపోలేదు. ఏది ఏమైనప్పటికీ విద్యా లక్ష్యాలకువిద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు ప్రభుత్వ పాఠశాలలు చాలా ప్రాధాన్యతను ఇస్తూనేఉన్నాయి.విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సాంకేతికతను కూడా వినియోగించుకుని విద్యా బోధన పద్ధతులతో బాధ్యతగా విషయ బోధకులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు ప్రీప్రైమరీ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత స్థాయి తరగతులలో విద్యార్థులను అధికంగా నమోదు చేయించడానికి స్థానికంగా ఉన్నటువంటి పాఠశాలవిద్యా కమిటీలతో సహా అన్నివర్గాల ప్రజలు సంయుక్తంగాప్రభుత్వ సహకారంతో బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించేందుకు అవసరమైన అన్ని చర్యలను

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎమ్మెల్యే నసీర్‌కు ఘనస్వాగతం

## హజ్ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూన్ 11,ప్రభాతవార్త : పవిత్ర హజ్ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ కు గురువారం రాత్రి హైదరాబాద్లోని శంషాబాద్ విమానాశ్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ మైనారిటీ నాయకులు, కూటమి నేతలు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో



అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఎమ్మెల్యే నసీర్ కు వివరించారు. పవిత్రమైన హజ్ యాత్ర పూర్తి చేసుకోవడం అల్లాహ్ కృపగా భావిస్తున్నానని ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించానన్నారు. సీఎం మార్గదర్శకత్వంలో ఆంధ్ర రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే హజీలకు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అందిస్తోన్న సహకారం చాలా బాగుందని చెప్పారు. హజీలు ఈ ఏడాది గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన విషయాన్ని సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ చాలా ఆధ్యాత్మికంగా సంతోషకరంగా హజ్ యాత్రను పూర్తి చేసుకున్నారని తెలిపారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు అందుకున్న రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ



గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికై ధ్రువ పత్రాన్ని అందుకున్న సందర్భంగా భాష్యం రామకృష్ణ ని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అభినందించారు.

### మన బడి మన పండగ.. తొలిరోజు పాఠశాలల్లో

# ఘనంగా నిర్వహించాలి

## పాఠశాల విద్యాశాఖ గుంటూరు ఆర్జెడి లింగేశ్వర్ రెడ్డి

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: వేసవి సెలవుల అనంతరం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా 12 జూన్ 2026 న మనబడి మన పండుగ క్రింద నిర్వహించవలసిన కార్యక్రమాలను పాఠశాల విద్యాశాఖ గుంటూరు రీజినల్ డైరెక్టర్ లింగేశ్వర రెడ్డి గురువారం విడుదల చేశారు. పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే మొదటి రోజు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ సమాజం, పూర్వ విద్యార్థులు భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలి అంటూ గుంటూరు ప్రకాశం నెల్లూరు జిల్లాల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల సిద్ధం చేయడం,పాఠశాల ఆవరణ, తరగతి గదులు పరిశుభ్రంగా ఉంచడం .రంగవల్లులు (ముగ్గులు) వేయించడం. మామిడి తోరణాలు కట్టడం ,అరటి బోదెలు ఏర్పాటు చేయడం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర సౌకర్యాలు సిద్ధంగా ఉంచడం, తరగతి గదులను అలంకరించడం, విద్యార్థులకు ఘన స్వాగతం పలకడం లాంటివి సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు.తల్లిదండ్రులు , విద్యార్థులను పూలతో, చప్పట్లతో ఆహ్వానించడం, వారికి చాక్లెట్స్ ,బిస్కెట్స్ , ఫ్లాగ్స్ వంటివి అవకాశం ను బట్టి ఇవ్వడం,కొత్తగా చేరిన విద్యార్థులకు ప్రత్యేక స్వాగతం,తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం చేయాలని ఆర్జెడి జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు. ప్రార్థన సభ నందు జాతీయ గీతం, ప్రతిజ్ఞ, ప్రధానోపాధ్యాయుల సందేశం. విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.గత సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం. "మన బడి మన పండగ" ప్రత్యేక కార్యక్రమాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు (పాటలు, నృత్యాలు, నాటికలు),విద్యార్థులతో సరదా ఆటలు, చిత్రలేఖనం, వ్యాసరచన, ప్రసంగ పోటీలు, పాఠశాల అభివృద్ధిలో సమాజం పాత్రపై చర్చ, ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం లాంటివి నిర్వహించాలన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

### ... ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను ఈడబ్ల్యూఎస్ శాఖ పరిధి నుండి ఎండోమెంట్స్ శాఖ పరిధిలోకి తీసుకువస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి, అర్చకుల సంక్షేమానికి, ధార్మిక వ్యవస్థ బలోపేతానికి ఎంతో దోహదపడుతుంది. ఇది కేవలం పరిపాలనా మార్పు మాత్రమే కాదు, బ్రాహ్మణుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, నిబద్ధతకు నిదర్శనం. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ధార్మిక విలువల పట్ల అంకితభావం, మంత్రి లోకేష్ గారి ప్రత్యేక చొరవ కార్యాపద్ధతిలో పివిఎన్ మాధవ్ గారి మార్గదర్శనం వల్లే ఈ కీలక నిర్ణయం సాధ్యమైంది. బ్రాహ్మణ సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం హర్షణీయం. బ్రాహ్మణుల సంక్షేమం, అర్చకుల అభ్యున్నతి, దేవాలయ వ్యవస్థ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనే విషయాన్ని ఈ నిర్ణయం మరోసారి స్పష్టం చేసింది. భవిష్యత్తులో కూడా బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందనే విశ్వాసం మాకు ఉంది. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, మంత్రి లోకేష్ గారికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ గారికి కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాను. అదేవిదంగా బ్రాహ్మణ సమాజ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బుచ్చిరాం ప్రసాద్ గారి విశేష కృషి, వారి నాయకత్వంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైనదని, ఈ నిర్ణయం ద్వారా బ్రాహ్మణులు, అర్చకులు, వేద పండితులకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశం కలుగుతుందని ఆశిస్తున్నామని తెలిపారు.

### స్టీల్ ప్లాంట్ ఘోర ప్రమాదంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత

# న్యాయ విచారణ జరిపించాలి

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరిగిన ఘోర ప్రమాదం పైన మేనేజ్మెంట్ కుట్రలు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలు పైన హై కోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్టు అడ్వకేట్ వడ్లమూరి. కృష్ణ స్వరూప్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా మీడియా కీ ప్రెస్ నోట్ విడుదల చేసారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కార్పొరేట్ అంబానీ, అదానీ గ్రూప్ లకు దారాదత్తం చేయడానికి రాష్ట్ర పాలకులు స్టీల్ అదారిటీ అఫ్ ఇండియా బిజెపి కేంద్ర సర్కార్ లు ఇదివరికే



ప్రయత్నం చేశాయనీ ఆరోపణలు చేసారు. ప్రభుత్వ విధానాలు మేనేజ్మెంట్ ఉద్దేశ్య పూర్వకంగా చేస్తున్న చర్యల నిర్లక్ష్యం వలన పలు ప్రమాదాలు దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రస్తుతం జరిగిన ఘటనలో పది మంది కార్మికులు చనిపోయారని వందల మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ఈ మరణాలకు బాధ్యత గా స్టీల్ యాజమాన్యం పైన హత్య నేరం కింద కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలనీ ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. మృతుల కుటుంబం నకు రెండు కోట్ల రూ.. ఎక్సగ్రేష్యా ప్రకటించాలని తీవ్రంగా గాయపడిన వారికీ కోటి రూ.. గాయపడిన వారికీ ఏభై లక్షల రూ.. నష్ట పరిహారం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ప్లాంట్ బాధితులను పరామర్శించిన అధికార నేతలు మంత్రులు నారా లోకేష్. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని విపక్ష నేత వైస్. జగన్ సైతం రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి దోపిడీ రాష్ట్ర పాలక పార్టీ లు ప్రయత్నం చేయకుండా అదానీ గ్రూప్ ప్రైవేట్ కార్పొరేట్ వర్గం కు అమ్మేయడానికి అధికార విపక్షాలు సైతం సిద్ధం గా ఉన్నారని, బిజెపి కేంద్ర సర్కార్ కు జీ హుజూర్ అంటున్నారని కృష్ణ స్వరూప్ విమర్శలు చేసారు. ప్రజల ఆస్తులను. ప్లాంట్ లను దోచుపెట్టడానికి బాబు పవన్ వైస్ జగన్ చూస్తు ఘటనకు కారణం మీరు అంటే.. మీరు అంటూ పైకి విమర్శలు చేసు కుంటూ..రాజకీయ డ్రామాలు ఆడుతూ రాష్ట్ర ప్రజలు ను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ద్రోహం చేసే నేతలపైన తిరుగుబాటు చేయాలనీ, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం ను నిజం చేయడానికి స్టీల్ ప్లాంట్ ను రక్షించికోవడానికి తెలుగు ప్రజలు పోరాటం చేయాలనీ కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు.

గుంటూరు వార్త

# నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

## కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 11 (ప్రభాతవార్త) : గుంటూరు నగరంలో మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సిబ్బంది, అదనపు మెటీరియల్ కోసం ప్రతిపాదనలు ఇస్తే అనుమతులు ఇస్తామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో పశుసంవర్ధక శాఖ, ప్రజారోగ్య అధికారులు, బయాలజిస్ట్ లతో యాంటీ మలేరియా యాక్టివిటీలు, నగరంలో వీధి కుక్కల కుంటుంబ నియంత్రణ చర్యలు, ఏఆర్వీ పై గురువారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున నీరు నిలిచే ప్రాంతాల్లో గంబూషియా చేపలు విస్తృతంగా వదలాలని, ఈ సీజన్ లో



కనీసం 30 లక్షలు చేపలు వదిలెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్తితుల్లో నగరంలో మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల బారిన ప్రజలు పడకూడదన్నారు. ఫాగింగ్ మెషిన్స్ అన్నీ పూర్తి స్థాయిలో వర్క్ చేయాలని, ప్రజల నుండి ఫాగింగ్, దోమల నియంత్రణపై సంతృప్తికరమైన సమాధానం ఉండాలన్నారు. అనంతరం ఏబీసి యాక్టివిటీస్ పై మాట్లాడుతూ నగరంలో ప్రతి రోజు 2 వందల వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ జరగాలన్నారు. ఇప్పటికే ఉన్న సెంటర్ కి అదనంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెండో సెంటర్ అందుబాటులోకి వచ్చిందని, 3వ సెంటర్ కూడా ఈ నెలాఖరుకు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. సెంటర్ లో నిర్దేశిత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సెంటర్లలో జరుగుతున్న సర్జరీలపై రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. ప్రజలు కూడా జిఎంసి ఏర్పాటు చేసిన డాగ్ ఫీడింగ్ సెంటర్లలోనే ఆహారం ఇవ్వాలని, జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఫీడింగ్ సెంటర్లపై అవగాహన కల్గించాలన్నారు. సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఈఈ సుందర్రామిరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ మోహనరావు, డాక్టర్ ఈశ్వరరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, డిఈఈ సతీష్, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గుంటూరు డివిజన్ లోని పాఠశాలలలో సబ్జెక్టు వారీగా ఖాళీలు ఉంటే తెలపండి

### ఎంఈఓ లకు గుంటూరు డిప్యూటీ డీఈవో సూచన

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: 2026.27 విద్యా సంవత్సరానికి మండలంలోని క్లస్టర్ వారీగా ఉన్నత పాఠశాలలో ఏమైనా సబ్జెక్టు వారిగా ఖాళీలు ఉంటే, ఆ పాఠశాలకు పని సర్దుబాటు ద్వారా టీచర్లు ను పంపించబడుననీ, సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా పాఠశాల ఖాళీల వివరాలను సేకరించి ఆ సమాచారంను వెంటనే ఉప విద్యాశాఖాధికారి, గుంటూరు వారి కార్యాలయమునకు పంపించాలని గుంటూరు డివిజన్ పరిధిలోని ఆయా మండల విద్యాశాఖ అధికారులకు గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి సూచించారు. ఇది అతి ముఖ్యమైన పనిగా భావించి వెంటనే చేయగలరనీ ఆయా ఎంఈఓ లకు సూచించారు.

# నేను మీలో ఒకడిని...

### భాష్యం రామకృష్ణ..

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: నేను మీలో ఒకడిని మీకెలాంటి కష్టమొచ్చినా నేనున్నానంటూ తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థి భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం రామకృష్ణను విజువల్లీ ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ గతంలో అసోసియేషన్ ప్రతినిధులు



వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించినపుడు వారికి సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. ఇకముందు కూడా ఎప్పుడు వారికి అందుబాటులో ఉంటూ వారికి వెన్నుదన్నుగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వి.సి.ఈ.ఎ అండ్ క్రికెటర్ అసోసియేషన్ ఫర్ ది ప్లేన్, ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్ రెడ్డి, వి.సి.వై.ఎ. ప్రెసిడెంట్ ఎల్.రత్నరాజు, సి.ఎ.బి. గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ ఎ. వెంకటేశ్వరరావు, అంధ ఉద్యోగులు, నిరుద్యోగులు, క్రీడాకారులు పాల్గొని రామకృష్ణకు అభినందనలు తెలియజేశారు. రామకృష్ణ కేక్ కట్ చేసి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెనాలి డివిజన్ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత ఉంటే తెలపండి...

గుంటూరు విద్య జూన్ 12 ప్రభాతవార్త : తెనాలి డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని ప్రస్తుత ఉపాధ్యాయుల వివరాలను వెంటనే పరిశీలించాల్సిందిగా ఉప విద్యాశాఖ అధికారి సూచించారు. పాఠశాలలో ఏదైనా సబ్జెక్టుకు ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేని పరిస్థితి (జీరో టీచర్స్) ఉంటే, ఆ సిబ్బంది కొరతపై వెంటనే డిప్యూటీ డిఇఓ కార్యాలయానికి అధికారికంగా లేఖ సమర్పించవలెననీ సూచించారు .ఏ సబ్జెక్టు ఖాళీగా ఉందో ఆ వివరాలతో కూడిన లేఖను ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే అందజేయాలనీ, ఒకవేళ మీ పాఠశాలలో అటువంటి ఖాళీలు ఏవీ లేనట్లయితే, దానికి బదులుగా నిల్ రిపోర్టు అని గ్రూప్‌లో తప్పనిసరిగా మెసేజ్ చేయాలి అని పేర్కొన్నారు. ఈ విషయ ప్రాధాన్యతను గుర్తించి అత్యంత అత్యవసరంగా భావించగలరనీ తెనాలి డిప్యూటీ డిఇఓ సూచించారు.

## పాఠశాలల ప్రారంభ రోజు నుంచే మధ్యాహ్నం భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు జరపాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్సరం 2026. 27 పాఠశాల పునఃప్రారంభ రోజు నుండి ఎలాంటి పొరపాట్లు జరగకుండా మధ్యాహ్న భోజనపథకం మంచిగా అమలు చేయాలని జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకము ప్రతి పాఠశాల నందు సక్రమముగా అమలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ టాయిలెట్స్, పాటశాల ఆవరణ, వాటర్ ట్యాంక్ మరియు తరగతి గదులు, వంట పాత్రలు పరిశుభ్రముగా ఉండేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. మధ్యాహ్న భోజనము నిర్వహించే ముందు ప్రతి పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు వారి లీపు యాప్ ద్వారా ఒక టీచరును నామినేట్ చేసి వారి ద్వారా మధ్యాహ్న భోజనము రుచి చూసి యాప్ నందు ఫీడ్ బ్యాక్ ఫామ్ సబ్మిట్ చేయాలన్నారు. సబ్మిట్ చేయకపోతే ప్రధానోపాధ్యాయులు భాద్యత వహించాలన్నారు. మధ్యాహ్న భోజనము పథకము అమలుపై ఎటువంటి నెగిటీవ్ ఆరోపణలు రాకుండా జాగ్రత్త వహించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాష సూచించారు.

## యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన

గుంటూరు క్రైమ్,జూన్11,ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21వ తేదీన తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామపంచాయతీ పరిధిలో హైకోర్టుకు వెళ్లే రహదారి కుడివైపున ఉన్న ఆర్.డి. పరేడ్ గ్రౌండ్‌లో సుమారు 12,000 మంది పాల్గొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న "యోగాంధ్ర" కార్యక్రమానికి సంబంధించి గుంటూరు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నేపథ్యంలో గుంటూరు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయి కాంత్ వర్మ,గుంటూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందల్, గుంటూరు మున్సిపల్ కమిషనర్ మయూరి అశోక్,ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమ వేదికను సందర్శించి స్థల పరిశీలన నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించిన భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ,పార్కింగ్, అత్యవసర సేవలు,ప్రజా సౌకర్యాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం వెంకటపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంఎస్ఆర్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా, ప్రకృతి వైద్యం సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. సమావేశంలో ప్రజల రాకపోకల నిర్వహణ, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, వైద్య సేవలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు, అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయ అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సీఎం సాయి కాంత్ వర్మ,జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,మునిసిపల్ కమిషనర్ మయూరి అశోక్,జయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ,అదనపు ఎస్పీ ఎ.టి.వి. రవికుమార్,ఆర్డీవో శ్రీనివాసరావు,తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ,స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ అలహరి శ్రీనివాస్, ఇక్బాల్ సాదిక్ ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త,తుళ్లూరు తహశీల్దార్ హరిబాబు,అదేవిధంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సమావేశంలో పాల్గొని "యోగాంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించి, పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు.

## నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త: గుంటూరు జిల్లా వ్యాప్తంగా వేసవి సెలవుల అనంతరం అన్ని యాజమాన్యాల పాఠశాలలు జూన్ 12 శుక్రవారం నుంచి పునః ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పునః ప్రారంభం నాటికి పాఠశాలల సంసిద్ధతపై మౌలిక వనరులు వసతులు ఇత్యాది వనరుల కల్పనపై దిశా నిర్దేశం చేశారు. పాఠశాల ప్రారంభమైన తెలుగు రోజే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు లను అందచేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. వేసవి సెలవులలోనే పాఠశాలల్లో అడ్మిషన్లు పెంపుకు అధికారులు తీసుకున్న వివిధ చర్యలు ఫలవంతంగా మారాయి. అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో నూతన అడ్మిషన్లు ఆశ జనకంగానే ఉండటంతో ఇటు అధికారులను అటు ఉపాధ్యాయులలోనూ ఉత్సాహం నిండింది. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కూడా గుంటూరు జిల్లా విద్యార్థుల ఉత్తీర్ణత ఆశాజనకంగా ఉండటమే కాకుండా విద్యాశాఖ మంత్రి ప్రశంసలను కూడా అందుకుంది. ముఖ్యంగా ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో అత్యధికంగా వసూలు చేయడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్దిష్టమైన ఫీజుల వసూళ్లపై పిల్లల తల్లిదండ్రులకు తప్పకుండా ఆయా పాఠశాల యాజమాన్యాలు ముందస్తుగానే అవగాహన పరచాల్సిన అవసరం ఉందని అయితే యాజమాన్యాలు అలా చేయడం లేదని తల్లిదండ్రుల నుండి పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి . ఆయా పాఠశాలల యాజమాన్యాలు తరగతులు వారీగా పిల్లల తల్లిదండ్రుల నుండి వసూలు చేసే ఫీజుల డిస్ప్లే బోర్డులు ఏ పాఠశాలలో కూడా కనిపించకపోవడం గమనించదగ్గ విషయం. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా చూసి చూడనట్లు పోవడమే కాకుండా క్షేత్రస్థాయి తనిఖీలకు ఆయా పాఠశాలలకు వెళ్ళినప్పుడు కూడా అధిక ఫీజుల వసూళ్లపై , కనిపించని ఫీజు డిస్ప్లే బోర్డుల పై ఎలాంటి చర్యలు విద్యాశాఖ అధికారులు తీసుకోవడం లేదనేది కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలలో వాళ్లు స్కూల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లోనే నోటు పుస్తకాల నుంచి స్కూలు బ్యాగు యూనిఫామ్ వరకు మొత్తం ఒక సెట్ గా నిర్ణయించి దానికి ఒక నిర్దిష్టమైన రేటును పెట్టి ఆ రేటుకు మాత్రమే అమ్మే విధంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఈ తంతు ఆయా పాఠశాలలలో జరుగుతుంది. ఈ విక్రయాలకు ప్రత్యేకంగా ప్రతి తరగతిలోని ఒక క్లాస్ టీచర్ను నియమించడం ఆ టీచర్కు టార్గెట్ పెట్టడం గమనించదగ్గ విషయం. ఉత్తుత్తి తనిఖీలతో పొద్దు గడుపుతున్న విద్యాశాఖ అధికారులకు ఈ విషయం పట్ల ఏమాత్రం పట్టించుకోవడం లేదని కూడా తల్లిదండ్రుల నుండి భారీగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన జోసఫ్ విజయ్ ఆ రాష్ట్రంలోని పాఠశాలల ఫీజుల అంశంలో తీసుకున్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కూల్ ఫీజుల విషయంలో నిర్దిష్టమైన నిర్ణయాలు చట్టపరంగా తీసుకోవాల్సిన అవసరాన్ని పిల్లల తల్లిదండ్రులు గుర్తు చేస్తున్నారు. పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎల్కేజీకి 35 వేల నుండి 40000 వసూలు చేస్తున్నారు. ఇక ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ విషయాల్లో లక్ష నుంచి లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పాఠశాలల బస్సుల ఫిట్నెస్ అంశంలో కొద్ది వారాల క్రితమే ఆర్.టి.ఐ అధికారులు విస్తృతంగా బస్సులను తనిఖీ చర్యలు చేపట్టారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను మరింత బలోపేతం చేసే దిశగా ఉపాధ్యాయులకు అవసరమైన అత్యుత్తమ శిక్షణను అందించనున్నారు. ముఖ్యంగా ఒకటి రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులకు పకడ్బందీగా శిక్షణను అందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింతగా మెరుగుపడే దిశగా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

## సంస్కారవంతమైన విద్యార్థులను సమాజానికి అందించటమే చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం లక్ష్యం

గుంటూరు విద్యా జూన్ 11 ప్రభాతవార్త : సంస్కారవంతమైన విద్యార్థులను సమాజానికి అందించటమే శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం లక్ష్యం అని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ గుళ్ళపల్లి శ్రీనివాసరావు తెలిపారు. హిందూ ఫార్మసీ కళాశాలలో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కోర్సులలో ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైస్ ఛాన్స్ లర్ మాట్లాడారు. విద్యార్థులకు అత్యుత్తమమైన చదువులతో పాటు భారతీయ సంస్కృతిని అలవర్చటం ప్రధాన అంశంగా ఆయా కోర్సులను బోధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా విశ్వవిద్యాలయం 1993 లో అప్పటి దేశ ప్రధాని పీవీ నరసింహారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎంతో



మంది విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కూడా అందిపుచ్చటం జరిగిందన్నారు. ఈ విశ్వవిద్యాలయంలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో అత్యుత్తమ హోదాలలో పని చేస్తున్నారని తెలిపారు. అండర్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం కింద బి ఈ, బి ఈ హానర్స్, బి ఈ పార్ట్ టైం, బి ఏ ఎం ఎస్, బి ఈ డి, బి ఎస్ ఈ, బి సి ఎ, బీకాం, బి బి ఏ, బి ఏ, బి ఏ శాస్త్రి కోర్సులను అందిస్తున్నామన్నారు. ఆ లైడ్ హెల్త్ సైన్సెస్ క్రింద బిపిటి, బి ఎస్ ఈ కోర్సులను ఆఫర్ చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళల కొరకు లా ప్రోగ్రామ్ ను రన్ చేస్తున్నామని తెలిపారు. ఎల్.ఎల్.బి హానర్స్, బి ఏ ఎల్ ఎల్ బి హానర్స్, బి బి ఏ ఎల్.ఎల్.బి హానర్స్ కోర్సులను అందిస్తున్నామన్నారు. ఆయా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్లేస్మెంట్స్ చాలా బాగున్నాయన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం చాలా ప్రశాంతమైన వాతావరణంలో ఉంటుందని, ఆడపిల్లలకు, మగ పిల్లలకు సురక్షితమైన సౌకర్యాలు ఉన్నాయన్నారు. విలేకరుల సమావేశంలో హిందూ ఫార్మసీ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు , ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ, హిందూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం, హెచ్ ఓ డి పి సీతారామయ్య, సంఘ సేవకులు రామారావు, కొప్పర్తి సీతా రమేష్, మాచిరాజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి గుంటూరు జిల్లాలో 300 మంది మినిమం టైం స్కేల్ టీచర్లు కొనసాగింపు

గుంటూరు విద్య జూన్ 11 ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ విద్యా సంవత్సరం కూడా 300 మంది మినిమం టైం స్కేల్ టీచర్లు ను కొనసాగిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఆయా టీచర్లకు గత విద్యా సంవత్సరంలో ఎలాంటి నిబంధనలు షరతులు ఉన్నాయో అవే నిబంధనలు షరతులు ఈ విద్యా సంవత్సరం కూడా అమలులో ఉంటాయని పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొంది. మినిమం టైం స్కేల్ ఎస్జీటీ లు గత విద్యా సంవత్సరం ఏ పాఠశాలలో అయితే విధి నిర్వహణలు చేశారో అదే పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగింపుగా ఉత్తర్వులు ఇచ్చారు. గత విద్యా సంవత్సరంలో ఎవరైతే విధి నిర్వహణలకు గైర్హాజరయ్యారో ఆ టైం స్కేల్ ఉపాధ్యాయులకు మాత్రం కొనసాగింపుగా అంగీకారం లేదని పాఠశాల విద్యాశాఖ పేర్కొంది. ఎం టి ఎస్ టీచర్లు జూన్ 1వ తేదీ నుండి రెన్యువల్ అయినప్పటికీ జూన్ 12 నుండి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న అంశంలో శుక్రవారం నుండి వారికి కేటాయించిన పాఠశాలలకు విధి నిర్వహణ నిమిత్తం హాజరు కావాలని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ఉత్తర్వులు జారీ చేశారు.

## నియోజకవర్గంలో టీడీపీ విజయం శాశ్వతం కావాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: టీడీపీ విజయం వెనుక నియోజకవర్గ పార్టీ విభాగాలు, కార్యకర్తలందరి కష్టం ఉందని, డిజిటల్ మహానాడుని సమర్థవంతంగా నిర్వహించి చరిత్ర సృష్టించామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలో టీడీపీ జెండా తప్ప





మరో జెండా ఎగరడానికి వీల్లేదనే, పార్టీ విజయం శాశ్వతం అయ్యేలా గట్టి పట్టుదలతో శ్రేణులు పనిచేయాలన్నారు. సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) విధివిధానాలపై ప్రతి కార్యకర్తా అవగాహన పెంచుకోవాలని, ఓటర్ల సమగ్ర సర్వేలో చిన్న తప్పుకు కూడా ఆస్కారం లేకుండా నిబద్ధతతో పనిచేయాలని ప్రత్తిపాటి బీఎల్ఓ లకు పిలుపునిచ్చారు. స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో జరిగిన నియోజకవర్గ బీఎల్ఓల అవగాహనా సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ప్రత్యేక అతిథిగా రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి, టీడీపీ నాయకులు తొలుత కొత్తగా రాజ్యసభకు ఎన్నికైన ప్రముఖ విద్యావేత్త భాష్యం రామకృష్ణను ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు ప్రసంగించారు. రాజధాని పురోగతిలో కేంద్రం ప్రధాన పాత్ర పోషిస్తోంది... పార్టీ బలోపేతం కోసం ఎలాంటి మొహమాటాలకు తావులేకుండా పనిచేయని వారిని పక్కన పెట్టడంలో అధినాయకత్వం విధానాన్నే తాను అవలంభిస్తున్నట్టు ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం బాగా సహకరిస్తోందని, మోదీ నాయకత్వం వల్లే ప్రపంచంలో భారత్ కు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. అమరావతికి చట్టబద్ధత సహా, నిర్మాణానికి సకాలంలో నిధులు అందించడం, కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుతో ప్రజా రాజధాని పురోగతిలో కేంద్రం ప్రధాన పాత్ర పోషిస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి చంద్రబాబు అందిస్తున్న ప్రజాసంక్షేమంపై గొడ్డలపార్టీ విష ప్రచారాన్ని పార్టీశ్రేణులు సమర్థవంతంగా తిప్పికొట్టాలని, సోషల్ మీడియాలో యాక్టివ్ గా వ్యవహరించాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 201419మధ్య, ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కొండవీడు అభివృద్ధి, ముస్లిం బాలికల ప్రత్యేక పాఠశాల, కేంద్రీయ విద్యాలయం, బైపాస్ నిర్మాణం, తాజాగా ఆటోనగర్ ప్రారంభోత్సవం. రోడ్లు, డ్రైన్ల నిర్మాణం సహా గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి సాధించామన్నారు.అప్పుల నుంచి తప్పించుకోవడానికి పార్టీని, నాయకుల్ని అప్రతిష్ఠ పాలు చేయడమేంటి? కొందరు పార్టీ ప్రతిష్ఠ మంటగలపడానికి తమ తప్పులను పార్టీకి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. తన స్వప్రయోజనాలకోసం అప్పులు చేసి, వాటి నుంచి తప్పించుకోవడానికి తనను, లోకేశ్ ను, టీడీపీని అప్రతిష్ఠపాలు చేస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోకుంటే మూల్యం చెల్లించుకుంటారని ప్రత్తిపాటి సభాముఖంగా హెచ్చరించారు.టీడీపీ విజయం వెనకున్న అదృశ్య శక్తి భాష్యం రామకృ ష్ణకష్టపడి పైకి వచ్చిన అతికొద్ది మంది విద్యావేత్తల్లో భాష్యం రామకృష్ణ ఒకరని, టీడీపీ తరుపున రాజ్యసభకు ఎన్నికైన తరుణంలో చిలకలూరిపేట టీడీపీ తరుపున ఆయనకు తొలి సన్మానం ఏర్పాటు చేసినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. 2019 ఎన్నికల సమయంలో పార్టీ గెలుపుకోసం రామకృష్ణ తీవ్ర కృషిచేశారని, అలానే 2024 ఎన్నికల్లో కూటమి విజయం కోసం అదృశ్య శక్తిగా వ్యవహరించారని ప్రత్తిపాటి తెలిపారు.. అలాంటి నాయకుడిని సన్మానించుకోవడం మనల్ని మనం సన్మానించుకోవడమేనని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

**కష్టంలో చంద్రబాబే ఆదర్శం :**

భాష్యం రామకృష్ణ పనితీరు, కష్టపడే స్వభావంలో తనకు చంద్రబాబే ఆదర్శమని, ఆయన్నుంచి రోజూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, లోకేశ్ నాయకత్వాన్ని తాను అమితంగా ఇష్టపడతానని భాష్యం రామకృష్ణ చెప్పారు. చిలకలూరిపేట ప్రజలు తనపై ఎప్పుడూ ఆత్మీయత, అభిమానం చూపుతారని, ప్రత్తిపాటి నాయకత్వ ప్రభావమే అందుకు కారణమై ఉండొచ్చని రామకృష్ణ అభిప్రాయపడ్డారు. ప్రత్తిపాటి చేతల మనిషని, అలాంటి నాయకుడి సమక్షంలో నాకు తొలి సన్మానం జరగడం చెప్పలేని సంతోషాన్ని ఇచ్చిందన్నారు. మంచి రాజకీయ లక్షణాలున్న తెలుగుదేశం అధికారంలో ఉంటే ప్రజలకు, రాష్ట్రానికి ఎలాంటి లోటు ఉండదన్నారు. చంపుతాం. పొడుస్తాం. రప్పారప్పా నరుకుతామనే వారు ప్రజల్ని, రాష్ట్రాన్ని పరిపాలించడానికి పనికిరారు అని రామకృష్ణ తేల్చిచెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పేర్ని వీరనారాయణ, అబ్జర్వేఆర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చేసిన మంచిని ప్రజలకు చెప్పడం.. ప్రభుత్వ బాధ్యత : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త:కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలపై ప్రజల్లో విస్తృత చర్చ జరుగుతోందని, తన అబద్ధాలు, అసత్యాలను ప్రజలు పట్టించుకోవడం లేదన్న అక్కసుతోనే జగన్.. నిరాధార ఆరోపణలతో ప్రజా ప్రభుత్వాన్ని నిందిస్తున్నాడని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. డీఎస్సీపై జగన్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజంత కూడా వాస్తవం లేదని, వ్యవస్థాగతంగా డీఎస్సీలో అక్రమాలు జరిగినట్టు నిరూపించే



ధైర్యం జగన్ కు లేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నేడు (12న) తిరుచానూరు సమీపంలోని దామినేడు వద్ద జరగనున్న కూటమి ప్రభుత్వ విజయోత్సవ సభ ఏర్పాట్లను గురువారం ప్రత్తిపాటి స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. టీడీపీ అధిష్ఠానం తనకు అప్పగించిన బాధ్యతల్లో భాగంగా సంక్షేమ సభ విజయవంతం చేసేందుకు చంద్రగిరి నియోజకవర్గం కూటమి నాయకులతో మాట్లాడి, సభను విజయవంతం చేయటానికి అందరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. రెండేళ్లలోనే ప్రజల మన్ననలు.. అద్భుతమైన అభివృద్ధి, ఊహించని సంక్షేమ పథకాల అమలుతో కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ప్రజల మన్ననలు పొందిందని, 4,400 కోట్లు విలువైన పోలవరం ప్రధానిగా మోదీ సృష్టించిన రికార్డుపై దేశమంతా చర్చ జరుగుతోందని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిస్తే, చంద్రబాబు పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, దీపం, స్త్రీశక్తి పథకాల అమలుతో సంక్షేమప్రదేశ్ ను చేశారన్నారు. అమరావతి, పోలవరం.. జాతీయ రహదారులు, పోర్టులు, విమానాశ్రయాల నిర్మాణం, పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల ఏర్పాటుతో పాటు రైల్వే జోన్ వంటి ఎన్నో విజయాలను చంద్రబాబు పనితీరుకు నిదర్శనాలని ప్రత్తిపాటి తెలిపారు. చేసిన మంచిని ప్రజలకు వివరించడం కూడా ప్రభుత్వ యొక్క బాధ్యతేనని ప్రత్తిపాటి తెలిపారు. 201419లో చేసిన మంచిని నాటి టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చెప్పుకోలేకపోయిందనన్నారు.. వారు జగన్ మాయమాటలు,మోసపు హామీలు నమ్మి అధికారం అప్పగించి ఐదేళ్లు నరకం చూశారన్నారు. జగన్..ప్రైవేటీకరణకు రాజకీయ ప్రయోజనాలు తప్ప.. ప్రజాహితంతో పనిలేదు. స్టీల్ ప్లాంట్ ను తరలించాలని చూసిన జగన్.. ఉక్కు ఫ్యాక్టరీ కార్మికులకు అన్యాయం జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని, విశాఖ దుర్ఘటనలో బాధితులకు అండగా నిలవడం కంటే జగన్ కు రాజకీయాలే ముఖ్యమైపోయాయని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా కూటమి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగితే.. జగన్ వారి పక్షాన న్యాయపోరాటం చేయకుండా వీధిపోరాటాలు ఎందుకు చేస్తున్నాడో సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి నిలదీశారు. జగన్.. ప్రైవేటీకరణపై ప్రతి దానిలో రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటారు గానీ, ప్రజాహితాన్ని పట్టించుకోరని ఆయన స్పష్టంచేశారు. డీఎస్సీలో లేని అక్రమాలను వెతకడం మానేసి ... తన హస్తం ఉన్న లిక్కర్ స్కామ్ లింకులపై జగన్ స్పందిస్తే బాగుంటుందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు.


## ఒయాసిస్ సేవల్ని ప్రజలు గుర్తించాలి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యాభ్యాసం, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కృషి చేస్తున్న ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ కృషి, సేవల్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. గురువారం పట్టణంలోని కందిమళ్ల



జయమ్మ ఆసుపత్రిలో ఒయాసిస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. పది, ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ చూపిన 25 మంది ప్రభుత్వ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించారు. 7 గురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.విద్యార్థులు, మహిళలకు అండగా నిలుస్తూ, వారి జీవితాలను మెరుగుపరుస్తున్న ఒయాసిస్ సంస్థ సేవలు నిజంగా వెలకట్టలేనివని ప్రత్తిపాటి తెలిపారు. తనకు తెలిసిన దాతల్ని సంప్రదిస్తూ, వారు అందించే ఆర్థిక సాయంతో విద్యావంతం చేస్తున్న వైద్యురాలు శ్రీమతి జయమ్మ సేవల్ని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలన్నారు. ఉపాధి లేక కుటుంబపోషణ భారమైన ఎందరో మహిళల జీవితాలకు ఒయాసిస్ సంస్థ కొండంత భరోసా ఇచ్చిందన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తేళ్ల సుబ్బారావు, కారుమంచి శివరావు, ఒయాసిస్ సభ్యులు కరణం విజయ, మరేళ్ల ఇందిరా, ప్రఫుల్ల దేవి, పాములపాటి శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## నటన... రాజకీయం...సేవా రంగాల్లో బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి నివాసం నందు తెలుగుయువత ఆధ్వర్యంలో నటులు నందమూరి బాలకృష్ణ జన్మదిన సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కేక్ కటింగ్ చేశారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో నిర్వహించిన నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అభిమానులు ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రం ప్రారంభించి, మజ్జిగ వితరణ చేశారు. ఒకే వ్యక్తి అన్ని రంగాల్లో రాణించడం చాలా అరుదుగా చూస్తుంటామని, మా అభిమాన నాయకుడు, సహచర శాసనసభ్యులు, సోదర సమానులు శ్రీ నందమూరి బాలకృష్ణ అలాంటి వారిలో ఒకరని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. నటన..రాజకీయం.. సేవా రంగాల్లో బాలయ్య తనదైన ముద్ర వేస్తున్నారని, ప్రజలతో పాటు...అభిమానుల వెలకట్టలేని అభిమానంతో ఆయన నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ నాయకులు తుబాటి శ్రీహరి, కుమీర్, టీడీపీ గట్టినేని సాయి, జాస్టి కిన్ను, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, చెవూరి కృష్ణమూర్తి, పిల్లి కోటేశ్వరరావు, తేలప్రోలు సాంబశివ, అమరా మణి కుమార్, కొల్లిశెట్టి రంగా, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



## ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు అందజేయాలి

నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : నరసరావుపేటలో చంద్ర ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును జిల్లా కలెక్టరు కృతిక శుక్లా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులో ఉన్న ఎరువులు భౌతిక నిల్వలు, ఈపాసు నిల్వలు, అమ్మకాలు వివరాలు, స్టాకు రిజిస్టర్లు, రైతులకు ఇస్తున్న బిల్లులను



పరిశీలించి, కొన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సదరు షాపులో నిలుపుదల చేసిన వివరాలు పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు పంటకు అనుగుణంగా ఎరువుల విక్రయాలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు సరైన సమయంలో అనుగుణంగా అవసరం మేరకు ఎరువులు అందుబాటులో ఉంచాలని రిటైల్ డీలర్లు, సహకార సంఘాలు ద్వారా యూరియా, డిఎపి, ఇతర ఎరువులు నిల్వలు ఉంచాలని తెలిపారు. రైతులకు అందాల్సి న ఎరువులు అక్రమంగా వ్యవసాయ యేతర అవసరాలకు వినియోగించడం బ్లాక్ మార్కెటు, అక్రమ నిల్వలు పారిశ్రామిక అవసరాలకు వినియోగించిన అటువంటి డీలర్లపై ఎరువులు చట్టం ప్రకారం కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఎరువులు అందుబాటులో ఉంచుతుందని పేర్కొన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి జగ్గారావు, ఏవో శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా :ఎమ్మెల్యే

నరసరావుపేట, జూన్ 11 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో ప్రజలకు నిత్యావసరమైన 14 కీలక విభాగాల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) పల్నాడు జిల్లా కమిటీ నాయకులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 123 మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో 14 కీలక విభాగాలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ వెంటనే ఉపసం హరించుకోవాలని అన్నారు. వనరుల పరిరక్షణ, స్వావలంబన



కార్యాచరణ ప్రణాళిక పేరుతో మున్సిపాలిటీలకు పంపిన ఈ ఉత్తర్వుల వల్ల పారిశుద్ధం, తాగునీరు, వీధిలైట్లు, పర్యావరణ పరిరక్షణ వంటి నిత్యావసర సేవలకు విఘాతం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రమాధికారిగా ఉన్న జీవోను రద్దుచేసి కార్మికులను పర్మినెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. వారి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిలార్, నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబువెన్నుపోటుకు రెండేళ్లు" ర్యాలీని విజయవంతం చేయాలి:: డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట టౌన్,జూన్ 11 ప్రభాతవార్త : నారా చంద్ర బాబు నాయుడు మోసానికి, వెన్ను పోటుకు రెండేళ్లు సందర్భంగా జిల్లా కేంద్రంలో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు.ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీనిర్వహింపబడుతుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు అన్ని అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**జీవజలముల గ్రంథాలయాన్ని ప్రారంభించిన డా. గోపిరెడ్డి :** నరసరావుపేట పట్టణంలోని ఎస్సీ కాంప్లెక్స్ నందు గ్రంథాలయాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.వైఎస్ఆర్సిపి జిల్లా జనరల్ సెక్రెటరీ సుజాత పాల్ ఆధ్వర్యంలో జీవజల ముల గ్రంథాలయం ఏర్పాటు చేశారు.నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కార్యక్రమాల్లో డాక్టర్ గోపిరెడ్డిని సుజాతపాల్ కుటుంబ సభ్యులు, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఘనంగాసత్కరించారు. వారి వెంట వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

నరసరావుపేట టౌన్, జూన్ 11 ప్రభాతవార్త : నరసరావుపేటలో గురువారం ఉదయం కుండపోత వర్షం కురిసింది. దీంతో పట్టణ శివారులోని ఎస్ఆర్కేటీ కాలనీలో వర్షపు నీరు నిలిచిపోయింది. వర్షం పడిందంటే లోతట్టు ప్రాంతాల ప్రజలకు మురుగునీటి సమస్య, రోడ్లపై నీరు నిలిచిపోవడం సహజంగా మారింది. దీంతో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తనతో కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. వర్షంలో తడుస్తూనే కాలనీలోని ప్రతి వీధిని, ప్రతి డ్రైనేజీలో మురుగు, వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు ఎక్కడైనా అవరోధాలు ఉన్నాయా అని చూసి వెంటనే పూడిక తీయించాలని అధికారులను



ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ పనులు పూర్తి కావడంతో బూస్టర్ పంప్ హౌస్‌ను త్వరగా ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరు అందించాలని కమిషనర్‌కు సూచించారు. సీసీ రోడ్లు, శానిటేషన్ వంటి అత్యవసర పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై అవగాహన..

నరసరావుపేట టౌన్, జూన్ 11 ప్రభాతవార్త : స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు గురువారం పురపాలక సంఘ పరిధిలోని 1, 2వ డివిజన్లకు చెందిన పారిశుధ్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చెత్త సేకరణ, చెత్తను నాలుగు రకాలుగా తడి చెత్త (ఆకుపచ్చ డబ్బా), పొడి చెత్త(నీలం డబ్బా), శానిటరీ వ్యర్థాలు (ఎరుపు డబ్బా), ప్రత్యేక వ్యర్థాలు (నలుపు డబ్బా) విడి విడిగా సేకరించ వలెని కార్యక్రమానికి హాజరైన కమీషనర్ బి రమ్య కీర్తన సూచించారు.తడి చెత్త నుండి కంపోస్ట్ తయారీ, వార్డు అందలి వర్కర్ల బాధ్యత అన్నారు. ప్రజలతో సంభా షించే విధానం, సామర్థ్య పెంపుదల తదితర విషయాలపై కార్మికులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కరపత్రముల ద్వారా అవగాహన కల్పిం కల్పించాలని పేర్కొన్నారు. సోషల్ ఇంటరాక్షన్ మొదలైన వాని గురించి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా నియమితులైన ప్రతినిధులు సాయి తదితరులు తెలియజేశారు.పట్టణ పరిధిలోని ప్రజలందరికీ దీని ప్రాముఖ్యతను వివరించి, చెత్త విభజనచేయుటలోసహకరించాలన్నారు.ప్రజలందరూ ఆరోగ్యకరముగా ఉండేటట్లు చూడాలన్నారు., స్వచ్ఛ నరసరావుపేట సాధనకు ప్రజలందరూ హరిత రాయబారులకు సహకరించవలెననితెలియచేశారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ జి. రామకోటయ్య, పర్యావరణ కార్యదర్శులు, అయిల్స్ ప్రతినిధులు, శానిటరీ మేస్త్రీలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెఎన్ఆర్ విద్యాసంస్థల పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

రాజుపాలెం, జూన్ 11, ప్రభాతవార్త: పిడుగురాళ్ల కొండమోడు కె.ఎన్.ఆర్ విద్యాసంస్థలలో చదివిన పూర్వ విద్యార్థిని పాలకుర్తి శ్రీనివాస్ కుమారి డాటర్ ఆఫ్ కొండలు బ్రహ్మానందరెడ్డి కాలనీ. శ్రీనివాస కుమారి తండ్రి సిమెంట్ షాపులో రోజు కూలిగా పనిచేస్తూ పిల్లలను మంచి భవిష్యత్తు కోసం పట్టుదలతో చదివించినారు. శ్రీనివాస కుమారి తండ్రిగారి కష్టాన్ని చూస్తూ పట్టుదలతో 20152016 పదవ తరగతిలో 7.3 సాధించిన ఇంటర్మీడియట్ నలంద



కాలేజీ 2016 18 ఎంపీసీ గ్రూపులో 935 సాధించిన తర్వాత 2018 20వ టిటిసి కంప్లీట్ చేసి, శిళిళి డిగ్రీ కళాశాలలో 202023 డిగ్రీ నందు కూడా అత్యధిక పర్సంటేజ్ సాధించి 2026 డీఎస్సీ లో గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం సాధించిన విద్యార్థిని పాలకుర్తి శ్రీనివాస కుమారి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్ రావు మాట్లాడుతూ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి తన యొక్క ఉన్నత స్థానాలు చేరేవరకు వెన్నంటి ప్రోత్సహిస్తుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సాదినేని నరసింహారావు,దీపంగి సురేష్, యాకోబు, రాజా మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు

## నిరుపేదలకు భోజనం అందజేత

సత్తెనపల్లి, జూన్ 11, ప్రభాతవార్త: పట్టణంలోనీ యానాది కాలనీలో గురువారం మధ్యాహ్నంభరతమాత అన్నప్రసాధ వితరణ పథకం 805 రోజు సింగరి పురుషోత్తం పెద్దకర్మ



సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో 121 మంది నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించారు. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతలకు వీరి కుటుంబ సభ్యులకు,ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం మాజీ అధ్యక్షులు సింగరి మధుసూదనరావు కు మరియు ఈనాటి సేవా కార్యక్రమంలో సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు టీం కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమం

సత్తెనపల్లి, జూన్ 11, ప్రభాతవార్త: ధూళిపాళ్ల మరియు అబ్బూరు గ్రామాలలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాముఖ్యత, అధిక దిగుబడి, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, నాటే విధానం, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, తెగుళ్ల మరియు పురుగుల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. అలాగే స్క్వేర్ సిస్టమ్‌లో మొక్కల నాటకం, డ్రిప్ ఇరిగేషన్ వినియోగం, అంతర పంటల సాగు, దిగుబడి పెంపు



పద్ధతులపై రైతులకు సలహాలు మరియు సూచనలు అందించారు.ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. అరవింద,ఇంజినీర్ మోహన్ బాబు ,జిల్లా ఉద్యాన అధికారి ఐ.వెంకట్రావు , ఉద్యాన అధికారి ఎన్. సురేష్ ,ధూళిపాళ్ల గ్రామ నాయకులు కేదార్నాథ్ ,అబ్బూరు కట్టా రమేష్ , గోద్రెజ్ కంపెనీ ఏరియా ఇన్చార్జి శ్యామ్ సుందర్ రావు,కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు నాని , జగదీష్ , అబ్బూరు పంచాయతీ ఆఫీసర్ షేక్ ఇస్మాయిల్ , గ్రామ వ్యవసాయ సహాయకులు బి.సాయి ప్రసన్న కుమార్ ,గ్రామ ఉద్యాన సహాయకులు షేక్ ఆరిఫ్,రాజు,శివ సాయి , రైతులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ సబ్‌జూనియర్స్ బాలుర, బాలికల జట్ల ఎంపిక

సత్తెనపల్లి, జూన్ 11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుగాలి సత్తెనపల్లిలో సబ్ జూనియర్ ఎండ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ జిల్లా సెలక్షన్స్ జరిగినవి. ఇందులో 80 మంది గాల్స్ మరియు 120 మంది బాయ్స్ వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు .వీరు త్వరలో జరుగు



స్టేట్ మీట్లో పాల్గొంటారు. సబ్ జూనియర్స్ బాయ్స్ ను 25 మంది గర్ల్స్ ను 25 మంది అలాగని జూనియర్ బాయ్స్ 25 మంది గర్ల్స్ 25 మంది 25 తీసుకోవడం జరిగినది. వీరిని ప్రతిరోజు ఉదయం సాయంత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుగాలి సత్తెనపల్లి నందు ప్రాక్టీస్ చేయుట కు అసోసియేషన్ క్యాంపు నిర్వహించినారు. వీరిలో ప్రవీణ్ పొందిన వారిని స్టేట్ మీట్ కు అర్హత సాధించడం జరుగును. అని పల్నాడు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గారైన కే సుబ్రహ్మణ్యేశ్వర రావు, మరియు కార్యదర్శి ఎస్కె షమీ మరియు ఆర్గనైజర్ సెక్రెటరీ రియాజ్ ,అసోసియేషన్ బాధ్యులు సుభాని, శ్రీరామ్ రెడ్డి, ఆలీ, శ్రీనివాసరెడ్డి, జాన్ సైదా , మహేశ్వరి ,శ్రీను, ప్రవీణు, శ్రావణి, పాల్గొన్నారు. సబ్ జూనియర్స్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ ప్రాపబబుల్స్ లిస్ట్ పి విజయలక్ష్మి సత్తెనపల్లి, పి స్వాతి సత్తనపల్లి, ఎస్.కె నాజియా సత్తనపల్లి, ఎన్ నిఖిత భవ్య సత్తనపల్లి, కే సాయి నికిత సత్తనపల్లి ,కె నాగమల్లేశ్వరి సత్తనపల్లి ,పి అక్షయ్ సత్తనపల్లి, పి మానశ్రీ సత్తనపల్లి, ఆర్ శ్రీ భవ్య సత్తెనపల్లి ఎస్ కే ఆషిక సత్తనపల్లి, ఎస్ కే మదీనా జాహ సత్తెనపల్లి, ఏ విశ్వగ్న కృష్ణజ సత్తనపల్లి, పి వేదశ్రీ ముప్పాళ్ళ, ఎస్ నాగరాజ లక్ష్మీ ముప్పాళ్ళ, వీ ఫ్రిన్సీ సత్తనపల్లి ,పి విజయలక్ష్మి స త్తనపల్లి ,ఎస్ కే జాస్మిన్ సత్తనపల్లి, టీ త్రివేణి సత్తెనపల్లి, పి అలేఖ్య సత్తనపల్లి, పి ఈశ్వరి సత్తనపల్లి, టి స్వాతి కీర్తన వినుకొండ ఎస్ శ్రావ్య మాదల జి, చంద్రిక ఇరుగుపాలెం, పి ప్రవళిక ఇరుకుపాలెం, పి స్వాతి అచ్చంపేట, డి శివ సాయి సత్తెనపల్లి, ఎస్ కే దరియా హుస్సేన్ సత్తనపల్లి ,ఎస్ కే యం డి ఇర్ఫాన్ సత్తనపల్లి ,ఎస్ కే జావిద్ ఆలం సత్తనపల్లి, ఎస్ కే యం డి సాయిఫుల్ల నరసరావుపేట, ఆర్ వి బి శ్రీనివాస్ సత్తెనపల్లి, ఎస్ కే యం డి సల్మాన్ సత్తెనపల్లి, కే నాని గురజాల ,ఎస్ కే యం డి ఇర్ఫాన్ మాదల ,ఏ విజయ్ దుర్గ సత్తెనపల్లి ,ఎస్ కే యం డి అష్రఫ్ సత్తనపల్లి ,ఎన్ డి ఎం డి రఫీ సత్తనపల్లి ,కే ఆకాష్ సత్తెనపల్లి, జి గిరి ప్రతాప్ సత్తనపల్లి, ఎం కార్తిక్ సత్తెనపల్లి, ఎస్ కే ఫారుక్ సత్తెనపల్లి, ఎస్ కే జియావుద్దీన్ సత్తనపల్లి, కార్తీక్ చల్లగుండ్ల, ఆర్ కార్తీక్ సత్తెనపల్లి ,కె సాయి ధనుంజయ్ రెడ్డి సత్తెనపల్లి, సత్తెనపల్లి, కే షణ్ముఖ రెడ్డి సత్తనపల్లి, పి రామాంజనేయులు సత్తెనపల్లి, ఎం.ప్రన్విత్ సత్తెనపల్లి, అఖిల్ జోసెఫ్ రుద్రవరం, కే చైతన్య సత్తెనపల్లి, జి నిబిష్ రెడ్డి సత్తెనపల్లి, టి సాయి వెంకటప్రసాద్ సత్తనపల్లి, ఎండుండి వెంకట్ రుషిక్ అచ్చంపేట, ఎస్ కే యం డి సాయి ముల్లా నరసరావుపేట, పి కఫీజ్ సత్తెనపల్లి, కే కార్తికేయ సత్తెనపల్లి ,బి లోకేష్ చల్లగుండ్ల, ఎస్ కే సోహెల్ సత్తెనపల్లి, పి వాసు సత్తెనపల్లి ఎస్ కే రహిల్ సత్తెనపల్లి ఎస్ కే అబ్దుల్ రెహమాన్ సత్తనపల్లి, టి దీపక్ సత్తెనపల్లి ,ఎన్ నందకిషోర్ సత్తెనపల్లి పి దాని సత్తనపల్లి ఎస్ కే యం డి అబ్దుల్ రహీం సత్తనపల్లి, వై నరసింహ సత్తెనపల్లి ఉన్నారు.

## అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కన్నెదార మనోజ్

సత్తెనపల్లి, జూన్ 11, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా పెదకూరపాడుకు చెందిన సీనియర్ న్యాయవాది కన్నెదార హనుమయ్య కుమారుడు మనోజ్ ఐపిఎస్ శిక్షణ పూర్తి చేసుకొని గురువారం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సుందర్ బాన్ జిల్లా అడిషన్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. అడిషన్ ఎస్పీ కన్నెదార మనోజ్ మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణలో ఎలాంటి రాజీ లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వరమే సమస్యల పరిస్కారానికి కృషి చేస్తాను. అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. మనోజ్ అడిషన్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించటంతో ఈ సందర్భంగా న్యాయవాది



హనుమయ్య ను న్యాయవాదులు అనుమోలు జయరామ్, జొన్నలగడ్డ విజయ్ కుమార్, దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, చిట్టా విజయ్ భాస్కర్ రెడ్డి, కుర్రా శ్రీను, రాజారపు శివ నాగేశ్వరరావు తదితర న్యాయవాదులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## మోడల్ స్కూల్లో సీట్ల భర్తీకై నోటిఫికేషన్ విడుదల

రొంపిచర్ల, జూన్ 11 ప్రభాతవార్త : మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెంలోని పీ.ఎం.శ్రీ.ఏ.పీ.మోడల్ స్కూల్ లో 202627 విద్యా సంవత్సరానికి 6,7,8,9వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశము కోసం ఈ నెల 10 20 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి నోటిఫికేషన్ విడుదలైందని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవి నాయక్ గురువారం తెలిపారు. కావున విద్యార్థులు 20వ తేదీ లోపల https://apms.apcfss.in/ అనే వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్ లైన్ అప్లికేషన్లు మాత్రమే స్వీకరించబడతాయని చెప్పారు. ఆఫ్ లైన్ లో అప్లికేషన్లు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబడవని, విద్యార్థులకు 2362026 వ తేదీన హాల్ టికెట్లు విడుదల చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష 24న (శుక్రవారం) ఉదయం 10 12 గంటల వరకు తమ పాఠశాల ఆవరణలో జరుగుతుందని చెప్పారు. పరీక్షలో వచ్చిన మార్కులు, ప్రభుత్వం వారి రిజర్వేషన్ రూల్స్ ప్రకారం సీట్లు కేటాయిస్తానని, ఇంటర్మీడియట్ వారికి పదవ తరగతిలో వచ్చిన మార్కులు, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం సీట్లు ఉంటాయని అన్నారు. డి.ఇ.ఒ. ఎంపిక కమిటీ వారి సిఫార్సుల మేరకు సెలక్షన్ లిస్ట్ 26న విడుదల చేస్తారని అన్నారు.

## పెద్దమ్మ తల్లి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే వీరాభిమాని

రొంపిచర్ల, జూన్ 11 ప్రభాతవార్త : నరసరావుపేట సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అభిమాని సూ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గురువారం తన మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా ప్రజలతోపాటు ప్రకాశం జిల్లా ప్రజలకు దశాబ్దాలుగా



ఆర్థోపెడిక్ రంగంలో విశేషమైన వైద్య సేవలు అందించారని తెలిపారు. ప్రజాసేవలోనూ తనదైన ముద్ర వేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన ఆయన శాసనసభ్యునిగా విజయం సాధించాలని పెద్దమ్మ తల్లికి మొక్కుకోవడం జరిగిందన్నారు.ఇరవై సంవత్సరాల తర్వాత సుమారుగా 20వేల మెజార్టీతో నరసరావుపేటలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గెలుపు నేపద్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లి దేవస్థానంకు కుటుంబ సభ్యులతో రావడం జరిగిందన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర మంత్రివర్గంలో ఆయనకు స్థానం లభించాలని ఆకాంక్షిస్తున్నట్లు సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలియ జేశారు.

# ఉపాధి కోసం ఒకే వేదిక.. 50 కంపెనీలతో మెగా మేళా: రూరల్ సీఐ సుబ్బా నాయుడు

చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: పట్టణంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 16వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు రూరల్ సీఐ సుబ్బా నాయుడు తెలిపారు. ప్రత్తిపాటి ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మార్గదర్శకత్వంలో ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని



ప్రత్తిపాటి గార్డెన్స్‌లో 16వ తేదీన (మంగళవారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా కొనసాగుతుంది. ఈ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటున్నాయని, దాదాపు 2,500 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయని సీఐ సుబ్బా నాయుడు పేర్కొన్నారు. 10వ తరగతి నుండి పీజీ వరకు విద్యార్హత కలిగి, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువతీ యువకులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగుల కోసం ఇలాంటి ఉపాధి కార్యక్రమాలు చేస్తున్న శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకి, ప్రత్తిపాటి శరత్ కు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు , అర్హులైన అభ్యర్థులు హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మంగమ్మకు పలువురు ఘననివాళి



చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: గంగన్నపాలెం గ్రామం నందు జరుగుచున్న నందిగం రఘుపతిరావు అత్తయ్య మదమంచి మంగమ్మ పెద్దకర్మ ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై మంగమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## డిప్యూటేషన్లు రద్దు... యధా స్థానానికి అధికారులు బదిలీ



చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: .చిలకలూరిపేట తహసిల్దార్‌గా మొహమ్మద్ హుస్సేన్ తన యథాస్థానం అయిన నరసరావుపేట కు బదిలీ అయ్యారు. కాగానరసరావుపేట తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న వేణుగోపాల్ చిలకలూరిపేట కు బదిలీ అయ్యారు.

## శ్రీ దత్త సాయి సన్నిధిలో ప్రత్యేక పూజలు

చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: నిహారిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విడదల సాంబశివరావు భక్తులకు అన్నసంతర్పణ చిలకలూరిపేట ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు దత్త సాయి సన్నిధిలో గురువారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళల అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవనీయులు ప్రముఖ సినీ నాటక టెలి విజన్ నటులు పట్టణ పుర ప్రముఖులు విడుదల నిహారిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విడదల సాంబశివరావు గారు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి కుమారులు కమలేంద్ర , శిఖేంద్రనాథ్, సాయి ధనలక్ష్మి నిహారిక, నా ఆర్థిక సహకారంతో భక్తులకు అన్నసంతర్పణ



చేశారు, అనంతరం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను విడుదల నిహారిక ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టణంలో పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ చిలకలూరిపేట యొక్క ఖ్యాతిని ఆంధ్రప్రదేశ్ నలుమూలలకు సాటి చెప్పి తమ యొక్క విశిష్ట నటన కౌశలంతో పలు సీరియల్స్ లోను సినిమాలలోను నటించిన సాంబశివరావు గారు ధన్యులు అని ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొత్తూరు హనుమంతరావు గారు తెలియజేశారు, అనంతరం వారికి షిరిడి నుంచి తెచ్చిన సాయి వస్త్రంతో సత్కరించి సాయి సత్ చరిత్ర గ్రంధాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటిబాలాజీ పాల్గొన్నారు

## తహశీల్దార్ కుటుంబరావు బదిలీ



నాదెండ్ల (చిలకలూరిపేట), జూన్ 11, ప్రభాతవార్త: నాదెండ్ల తహశీల్దార్ గా పనిచేస్తున్న వైవిబి కుటుంబ రావు బదిలీ అయ్యారు. డిప్యూటేషన్ రద్దు కావడంతో ఆయన పూర్వ స్థానమైన గురజాల మండలానికి కుటుంబరావు వెళ్ళాల్సి ఉంది. దీంతో ఆయన గురువారం సాయంత్రం విధుల నుండి రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు కుటుంబ రావు కు ఘన వీడ్కోలు పలికారు. ఇదిలా ఉండగా మృదు స్వభావిగా పేరున్న కుటుంబ రావు అందరినీ కలుపుకుపోయి పనిచేశారు. మంచి వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు.కాగా, కుటుంబ రావు స్థానంలో ఆయనకు ముందు నాదెండ్ల తహశీల్దార్ గా పనిచేసిన ఎస్. చంద్ర శేఖర్ రేపు నాదెండ్ల తహశీల్దార్ గా విధులలో చేరనున్నారు.

## రైతులకు భూమి ఆరోగ్యం, భూసారంపై అవగాహన

చిలకలూరిపేట, జూన్ 11, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామం లో రైతులకు భూమి ఆరోగ్యం మరియు భూసారం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కె. వి. కె లాం మరియు వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో కె వి కె శాస్త్రవేత గంగా దేవి ముఖ్య అతిధులుగా విచ్చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భాస్వరం చివరి దుక్కు లోనే వేయాలని తరువాత ఎన్ని సార్లు వేసిన అది మొక్కకు అందదని తెలిపారు, పచ్చ రొట్టె ఎరువుల యొక్క



ఉపయోగాలను రైతులకు వివరించారు అలాగే దీని వలన భూసారం పెరిగి ,నీటి నిల్వ సామర్థం పెరుగుతుందని తెలిపారు,పంట మార్పిడి వలన కూడా భూమి యొక్క ఆరోగ్యాని పెంపొందించవచ్చునని తెలిపారు మండల వ్యవసాయ శాఖ అధికారిని సరిత మాట్లాడుతూ రైతులందరు మట్టి నమూన పరీక్ష చేయించుకొని వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులు వాడినాటలైతే ఖర్చు తగ్గించు కోవడంతో పాటు భూసారాని పెంచుకున్న వాళ్లవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్,, గ్రామ వ్యవసాయ సహాయకుడు పి హనుమంతరావు, శాంతి , గ్రామ పెద్దలు కట్టా వేణు,దొప్పలపూడి రాజేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## గాదెవారిపల్లెలో కార్డెన్‌సెర్చ్

కారంపూడి, జూన్ 11 ప్రభాతవార్త: మండల పరిధిలోని గాదెవారిపల్లెలో కారంపూడి సీఐ శరత్‌బాబు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని అనుమానిత ప్రాంతాలు, ఇళ్లు, పరిసరాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మారణాయుధాలు స్వాధీనం చేసుకోగా, సరైన పత్రాలు లేని 10 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలు వ్యవసాయ అవసరాల కోసం వాడుతున్నారా లేక ఇతర కారణాలకు ఇళ్లలో ఉంచారా అనే విషయంపై విచారణ చేపట్టారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలు పటిష్టం చేయడం, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడం కోసం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడమే తెదేపా లక్ష్యం: మద్దిరాల గంగాధర్

పెదకూరపాడు, జూన్ 11 ప్రభాతవార్త: బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడమే తెదేపా లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల




గంగాధర్ అన్నారు. కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయం మరింత బలపడేందుకు పార్టీ ప్రతీ నెలలో ప్రతీ బుధవారం కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని పిలుపునివ్వటం జరిగిందన్నారు..

## .మాదిగల పుణ్యక్షేత్ర నిర్మాణానికి అధిక సంఖ్యలో నేతలు పాల్గొనాలి

వట్టిచెరుకూరు, జూన్ 11, ప్రభాతవార్త : ఉద్యమ పురిటిగడ్డ, ప్రకాశం జిల్లా ఇరుమడి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మాదిగల పుణ్యక్షేత్ర నిర్మాణానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ, మాదిగ అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేటుకూరి విజయ్ కుమార్ మాదిగ, జాతీయ నాయకులు కారుమూరి బెనార్డు మాదిగ పిలుపునిచ్చారు. ప్రత్తి పాడు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మయ్య మాదిగ ఆదేశాలతో మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం నేతలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు మాట్లాడుతూ..మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమ పురిటిగడ్డ ఈదుముడి గ్రామంలో జులై 7వ తేదీన మాదిగల పుణ్యక్షేత్రం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం



అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. దళిత, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు రాజుపాలెం కోటేశ్వరరావు మాదిగ, జిల్లా ఇంచార్జ్ కొమరాల శ్రీనివాస్ మాదిగ, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు కె.వీరయ్య మాదిగ, కె.వీరరాఘవులు మాదిగ, కె.కోటేశ్వరరావు మాదిగ, పి.యేసోబు మాదిగ, కె. పరమేశ్వరరావు మాదిగ, పి.కృపా రావు మాదిగ, కె.యేసు మాదిగ, తదితర మాదిగ సోదరులు పాల్గొన్నారు.

## నృసింహుని ఆలయ మాడవీధుల్లో సంకీర్తన కార్యక్రమం

మంగళగిరి, జూన్ 11, ప్రభాతవార్త : సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మాడవీధులు ప్రదక్షణ చేసి మిద్దె సెంటర్ వినాయకుడి గుడి నుంచి వడ్లపూడి సెంటర్ మీదగా టిటిడి కళ్యాణ మండపం వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో పలనాడు గుంటూరు బాపట్ల జిల్లాల సమరసత సేవ సంస్థ కన్వీనర్లు ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్, హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నగర సంకీర్తన చేస్తూ కుల మతాలకతీతంగా అందరూ భగవంతుని నామస్మరణ చేయాలని ఈ సందర్భంగా కోరారు.



## లోతట్టు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

తెనాలి మున్సిపాలిటీ జూన్(ప్రభాతవార్త): బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం నేపథ్యంలో పట్టణంలోని వార్డుల పరిస్థితిని తెలుసుకునేందుకు తెనాలి మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు గురువారం ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబుతో కలిసి 3,35 వ వార్డులతో పాటు శివారు ప్రాంతాల్లో పర్యటించారు. వర్షపు నీటి పారుదల సక్రమంగా జరుగుతుందో లేదో పరిశీలించి, ఆటంకాలు ఉన్న చోట జేసీబీలతో కాలువలను శుభ్రం చేయించారు.3వ వార్డులో నీటి పారుదలకు అడ్డుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు.రోడ్లు, కాలువలపై పడిన విరిగిన చెట్లను జేసీబీ సాయంతో తొలగించారు.



ఈదురుగాలులకు చెట్లు పడిపోతే వెంటనే తొలగించేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం 35వ వార్డులోని హోటళ్లను తనిఖీ చేసి పరిశుభ్రత పాటించాలని యజమానులకు సూచించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడుతున్న హోటళ్ల నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ప్రజలను అనారోగ్యానికి గురిచేసే ప్లాస్టిక్ కవర్లకు బదులు చేతి సంచులు, టిఫిన్ బాక్సులు వాడాలని వినియోగదారులకు తెలియజేయాలని హోటల్ నిర్వాహకులకు చెప్పారు.35వ వార్డులో రోడ్డు మార్జిన్, కాలువలపై ఉన్న ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ సిబ్బందితో తొలగించారు. కాలువలపై ఆక్రమణల వల్ల శుభ్రం చేయడానికి వీలుకాక మురుగునీరు నిలిచిపోతుందని, అందుకే ఆక్రమణలు జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్11(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, గురువారం పట్టణంలోని 21వ వార్డు మరియు 34వ వార్డులలోని సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందితో సమావేశమై, ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ సర్వేలు, యోగా ఆంధ్ర రిజిస్ట్రేషన్లు , ఆపరేషన్ క్లీన్ స్వీప్ తదితర కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. దానితో పాటు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకునీ, సచివాలయాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు మరియు సూచనలను తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ సెక్రటరీ లు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వైసిపి ఆధ్వర్యంలో జరిగే నిరసనను విజయవంతం చేయండి

వట్టిచెరుకూరు, జూన్ 11, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూ చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల పోరుతో నేడు ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో వైసిపి ఆధ్వర్యంలో



నిర్వహించే ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తి పాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బలసాని కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బలసాని మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తూ, చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల పేరుతో నియోజకవర్గ స్థాయి భారీ నిరసన కార్యక్రమం ఉదయం గం.10లకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్తిపాడు మండల కేంద్రంలోని మల్లయ్యపాలెం రోడ్డు వద్దగల దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుండి హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి నిరసన తెలపటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని వైసిపి శ్రేణులు, రైతులు, మహిళలు, యువత, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్నవారు మరియు సోషియల్ మీడియా, వైసిపి ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాక్షస, అరాచక పాలన సాగుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని ఆరోపించారు. డీఎస్సీ అభ్యర్థుల ఎంపికలో భారీగా అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ, దీనిపై నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు. డీఎస్సీ అక్రమాలపై తక్షణమే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## మూలానపడిన తెనాలి వ్యవసాయమార్కెట్ యార్డ్ వేబ్రిడ్జి

తెనాలి జూన్11(ప్రభాతవార్త): తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో గత కొన్ని సంవత్సరాలుగా ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జి మూలనపడింది. 2014 ఎన్నికల ముందు అప్పటి స్పీకర్,ప్రస్తుత శాసనసభ్యులు, రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ చొరవతో 12 లక్షలు వెచ్చించి నిర్మించారు. అయితే ఇది కొంత కాలంగా మరమ్మత్తులకు గురై నిరుపయోగంగా ఉండటంతో దీనిని మూలన పడేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రజాప్రతినిధులు కానీ వ్యవసాయ మార్కెట్ యార్డు అధ్యక్షులు గాని అధికారులు గానీ దీని గురించి ఎవరు పట్టించుకోలేదు.ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం, తగిన నిధులు కేటాయించి, ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జి కి



మరమ్మత్తులు చేయించి తిరిగి ఉపయోగం లోకి తీసుకొని వస్తే అటు రైతులకు ప్రయోజనం కలగటంతో పాటు,ఇటు మార్కెట్ యార్డ్ కు అదనపు ఆదాయం చేకూరుతుందని అన్నదాతలు కోరుతున్నారు.

## మంత్రి మనోహర్ కు నరసింహారావు గౌడ్ కుటుంబీకుల విజ్ఞప్తి

తెనాలి జూన్11(ప్రభాతవార్త): తెనాలి వైకుంఠపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వ్యవస్థాపకులు తుళ్లూరు బాల నరసింహారావు గౌడ్ సమాధిని



కాపాడాలని, ఆయన కుటుంబీకులు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు తుళ్లూరు శ్రీనివాసరావు మంత్రి నాదెండ్ల మనోహర్ కు వినతి పత్రం అందజేశారు. సొంత స్థలంలో వెంకటేశ్వర స్వామి వారికి దేవాలయాన్ని నిర్మించి సమాజానికి ఎనలేని సేవలు అందించిన తుళ్లూరు బాల నరసింహారావు గౌడ్ చరిత్రను భావితరాలకు తెలిసేలా స్మారక స్థలాన్ని ఏర్పాటు చేసి, శాశ్వతంగా రక్షించాలని అదేవిధంగా స్వర్గీయ తుళ్లూరు బాల నరసింహారావు గౌడ్ కాంస్య విగ్రహాన్ని ఆ యొక్క స్మారక స్థలంలో ఏర్పాటు చేయవలసిందిగా ఆయన కుటుంబీకులు మంత్రి మనోహర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్, దేవాదాయ అధికారులతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకుంటానని వారికి భరోసా కల్పించారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..., ఓపెన్ మ్యాన్‌హోల్‌లో పడ్డ బైక్, విద్యార్థులకు గాయాలు:

తెనాలి జూన్11(ప్రభాతవార్త): స్థానిక గంగానమ్మ అమ్మవారి గుడి ముందు మున్సిపల్ సిబ్బంది నిర్లక్షయం విద్యార్థుల ప్రాణాల మీదకు తెచ్చింది. డ్రైనేజీ పనుల కోసం తెరిచిన మ్యాన్‌హోల్‌ను మూయకుండా, ఎలాంటి హెచ్చరికలు లేకుండా సిబ్బంది వదిలేసి వెళ్లారు. ఈ క్రమంలో రాత్రి సమయంలో అటుగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి నేరుగా తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడిపోయింది. బైక్‌పై ఉన్న విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. రద్దీగా ఉండే గుడి ముందు, అదీ రాత్రి వేళ మ్యాన్‌హోల్‌ను తెరిచి ఉంచి ఎలాంటి బారికేడ్లు, రెడ్ లైట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది బాధ్యతారాహిత్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం గాయపడిన విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు స్పందించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## దేవాదాయ శాఖా మంత్రి రామనారాయణరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే యరపతినేని


పిడుగురాళ్ల, జూన్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో గురువారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కలిశారు. ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ 2016 కృష్ణ పుష్కరాల సమయంలో గురజాల నియోజకవర్గంలో పుష్కరఘాట్లను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున పుష్కరాలను విజయవంతం చేశామన్నారు. రానున్న 2028 కృష్ణ పుష్కరాలకు కూడా దైద అమరలింగేశ్వరస్వామి దేవస్థానానికి, మోర్జంపాడు బుగ్గమల్లేశ్వరస్వామి దేవస్థానానికి, గుత్తికొండ బిలానికి ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు చెప్పారు.



రివర్ గెస్ట్ హౌస్, డీప్ ఫారెస్ట్ చేసి అక్కడ పార్కులు ఏర్పాటుకు సంబంధించి జూలై 4వ తేదీన జరిగే రివ్యూ సమావేశంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించినట్లు చెప్పారు. దైద అమరలింగేశ్వరస్వామి, మోర్జంపాడు బుగ్గమల్లేశ్వరస్వామి, గుత్తికొండ బిలం అభివృద్ధి చేయడం, పల్నాడును టూరిజం హబ్‌గా తయారు చేసేందుకు సహకారం కోరినట్లు చెప్పారు. అలాగే టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి కోరిక మేరకు దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలోని శ్రీపార్వతిదేవి సమేత శ్రీచెన్నమల్లిఖార్జునస్వామి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రులను ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

## నీటి పారుదల శాఖా మంత్రి రామానాయుడును కలిసిన ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూన్ 11 ప్రభాతవార్త : రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును



విజయవాడ క్యాంపు కార్యాలయంలో గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు గురువారం కలిశారు. గురజాల నియోజకవర్గ పరిధిలో ఇరిగేషన్ మైజర్లు, మైనర్లు, పంట కాలువల మరమ్మతుల కోసం నిధులు కేటాయించడంతోపాటు డ్రాపుల నిర్మాణానికి, షట్టర్ల ఏర్పాటుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే యరపతినేని వెంట నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ పులుకూరి కాంతారావు ఉన్నారు.

## చక్కెర వ్యాధిగ్రస్తులు పాదాల పట్ల శ్రద్ధ వహించాలి

### యశోద హాస్పిటల్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రాజు

పిడుగురాళ్ల, జూన్ 11 ప్రభాతవార్త : చక్కెర వ్యాధి గ్రసఉస్తులు పాదాల పట్ల శ్రద్ధ వహించాలని, లేకుంటే కాళ్లు కోల్పోవాల్సిన పరిస్థితి తలెత్తుందని యశోద హాస్పిటల్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రాజు అన్నారు. గురువారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డయాబెటిస్ అదుపులో లేని వారిలో కాళ్లకు రక్త ప్రసరణ నిలిచిపోయే సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాల్చుతుందన్నారు. నరాల బలహీనత కారణంగా పాదాలకు గాయాలైనా కనీసం నొప్పి కూడా తెలియకపోవడం ఈ వ్యాధిలో ప్రధాన సమస్య అన్నారు. నడుస్తున్నప్పుడు కాళ్లలో భరించలేని నొప్పి రావడం, కొద్దిపాటి నడకకే తీవ్రంగా అలిసిపోవడం, పాదాలు చల్లబడడం, పుండ్లు మానకపోవడం, కాలివేళ్లు నల్లబడడం వంటివి ఈ నిశ్శబ్ద మహమ్మారి లక్షణాలు అన్నారు. చిన్న గాయమే కదా అని నిర్లక్ష్యం చేస్తే పాదాలను తొలగించాల్సి




వస్తుందన్నారు. ప్రాథమిక దశలోనే డాప్లర్ స్కాన్ వంటి పరీక్షల ద్వారా ఈ ముప్పును పసిగట్టి కాళ్లను సురక్షితంగా కాపాడుకోవచ్చన్నారు. బాధితులు తమ రక్తంలో చక్కెర స్థాయిలను ఖచ్చితంగా నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. ప్రతి రోజూ పాదాలను నిశితంగా పరిశీలించుకోవాలన్నారు. వ్యాధి భారిన పడినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యాంజియోప్లాస్టీ వంటి అత్యాధునిక చికిత్సా విదానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సరైన సమయంలో స్పందించి చికిత్స తీసుకుంటే అవయవాల కోతను వంద శాతం అరికట్టవచ్చన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి మార్కెటింగ్ ప్రతినిధులు కె చంద్రశేఖర్, ఖాసింవలి తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీ ప్రభాకర్‌ను అరెస్ట్ చేయాలి

గురజాల, జూన్ 11 ప్రభాతవార్త : విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదానికి కారకుడైన ప్లాంట్ సీఎండి ప్రభాకర్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని, సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనిరాజు డిమాండ్ చేశారు. గురువారం




గురజాలలో ఆయన మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబానికి కోటి రూపాయలు చొపఉ్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 లక్షలు చొప్పున ప్రకటించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాండింగ్ లిఫ్ట్ చేస్తుండగా జరిగిన ఘోర ప్రమాదంలో 9 మంది కార్మికులు మృతిచెందగా ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారన్నారు. వారిని పరామర్శించేందుకు వచ్చిన మంత్రులు లోకేష్, అనితలు కార్మికులపై దురుసుగా ప్రవర్తించడం దురదృష్టకరమన్నారు. వైజాగ్ పార్మా కంపెనీలో ప్రమాదం జరిగినప్పుడు యాజమాన్యాలు కోటి రూపాయలు ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీను,శంకర్, కత్తి జానమ్మ, శ్రీనివాసరెడ్డి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల కోసం గార్డెన్

మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్త: స్థానిక సూర్యకిరణ్ మానసిక వికలాంగుల ప్రత్యేకపాఠశాల పర్యవేక్షణలో మండాది రోడ్డులో పాఠశాల పక్కన గ్రీన్ హెవెన్ గార్డెన్ కేఫ్‌ను టీడీపీ సీనియర్ నాయకులు ఎనుముల కేశవరెడ్డి, ప్రతిభ, పలనాడు జూనియర్ కళాశాలల సెక్రటరీ, కరస్పాండెంట్ పఠాన్ నాగూర్‌వలి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ గార్డెన్ అభివృద్ధికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కిరాణా షాపును కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకులు జనార్ధని, విద్యాధరణి ఫణీంద్ర కుమార్‌రాజు, రోటరీ, లయన్స్, వాసవీ క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మృతదేహం లభ్యం

మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్త: పట్టణంలోని బైపాస్ రోడ్డుకు సమీపంలో ఉన్న జగనన్న ప్లాట్ల ప్రాంతంలో గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు చల్లా భూదేవయ్య (50)గా పోలీసులు గుర్తించారు. లారీ క్లీనర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. మద్యానికి బానిస కావడంతో కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఉండేవాడని తెలిపారు. బైపాస్ రోడ్డుకు సమీపంలోని జామతోటలో మూడు నెలలుగా వాచ్‌మెన్‌గా పనిచేశాడు. మద్యం సేవించే అలవాటు ఉండటంతో యజమాని పనిలో నుంచి తొలగించాడు. ఈ నేపథ్యంలో జామతోట సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇంటిలో భూదేవయ్య మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించింది. సమాచారం అందుకున్న పట్టణ సీఐ నజీర్‌బేగ్, ఎస్సై, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటర్ల జాబితాపై సమగ్ర అవగాహన

మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్త: ఓటర్ల జాబితాపై సమగ్ర అవగాహన అవసరమని తహశీల్దారు కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం కార్యాలయంలో జరిగిన సర్ కార్యక్రమంలో భాగంగా బీఎల్‌ఓల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలకు సర్ కి సంబంధించిన కిట్ అందజేశారు. సమావేశంలో బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నేత తురకా కిషోర్‌పై కేసు నమోదు

మాచర్ల, జూన్ 11 ప్రభాతవార్త: వైసీపీ నేత తురకా కిషోర్‌పై మాచర్ల పోలీసు స్టేషన్లో కేసు నమోదైంది. నకిలీ ఇళ్ల పట్టాతో మోసం చేసిన ఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. రూ.4.50 లక్షలు తీసుకుని నకిలీ పట్టా ఇచ్చారని ఎమ్మెల్యేకు విజయాబాయి, శ్రీను నాయక్‌లు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టాలని రెవెన్యూ సిబ్బందికి, పోలీసులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. విచారణలో మోసం చేసినట్లు తేలడంతో తురకా కిషోర్, తని బంధువు చల్లా శివపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బడి ఈడు పిల్లలు బడిలో చేరాలి : ఎంఈఓ

పెదకూరపాడు,జూన్ 11 ప్రభాతవార్త: వేసవికాలం సెలవులు పూర్తి కావడంతో మండలంలో పాఠశాలలలో బడి గంట మోగింది. బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని ఎంఈఓ ఏ కుల ప్రసాదరావు కోరారు. ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలు పుస్తకాలు బట్టలు అన్ని



సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత క్రమశిక్షణతో కూడిన విద్య చిన్నారులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. మీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బావి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంది అని ఎంఈఓ అన్నారు. ప్రతి విద్యార్థికి అవసరమైన నోటి పుస్తకాలు పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు సమకూర్చామని చేరిన వెంటనే వారికి సకాలంలో అందిస్తారని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యతోపాటు బంగారు భవిష్యత్తు బాగుండాలంటే ప్రభుత్వ పాఠశాలలో మీ చిన్నారులను చేర్పించాలని ఎంఈఓ కోరారు.

## ఏపీ ఏఐఎంఎస్ యాప్‌పై రైతులకు అవగాహన

అచ్చంపేట, జూన్ 11 (ప్రభాత వార్త): రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని నియంత్రించడంతో పాటు ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన ఏపీ ఏఐఎంఎస్ (ఈ కె టికీలీ) యాప్‌పై మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు రైతులకు అవగాహన కల్పించారు.



స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రంలో రైతులతో సమావేశమైన ఆయన, యాప్ ద్వారా ఎరువుల విక్రయాల విధానం, దాని ప్రయోజనాలను వివరించారు. వెబ్‌ల్యాండ్ ఆధారంగా నమోదైన భూములకు సంబంధించిన యూరియా, డీఏపీ ఎరువుల విక్రయాలు ఈ యాప్ ద్వారానే నిర్వహించబడతాయని తెలిపారు. రైతు ఆధార్ నంబర్ నమోదు చేయగానే వెబ్‌ల్యాండ్ పోర్టల్‌తో అనుసంధానమైన భూమి వివరాలు, సర్వే నంబర్ల వారీగా విస్తీర్ణం స్క్రీన్‌పై కనిపిస్తాయని చెప్పారు. సాగు చేసిన పంట ఆధారంగా అవసరమైన ఎరువుల మోతాదును యాప్ సూచిస్తుందని వివరించారు. వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాల్లో రైతులకు యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారని, మరిన్ని వివరాల కోసం సమీప రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని రైతులకు సూచించారు.

## మండల స్థాయిలో యోగా పోటీలు

నగరం, జూన్ 11, ప్రభాతవార్త: మండల స్థాయిలో యోగ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు, ఆయుర్వేద వైద్య అధికారి టి. మాధురి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం నగరం మండల ఎంపీడీవో ఆఫీస్ నందు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి యోగా కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 9 గంటలకు ఎంపీడీవో ఆఫీస్ నందు నిర్వహించే యోగా కాంపిటీషన్స్ లో పాల్గొనాలని తెలియజేశారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించం!

**11 కేసుల్లో నిందితుడికి 30 రోజుల రిమాండ్, రూ. 2 లక్షల భారీ జరిమానా**

**స్టూవర్టుపురం చంద్రపై వెదుళ్ళపల్లి పోలీసుల చర్య**

**పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరిక**

బాపట్ల, జూన్ 11. ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ స్పష్టం చేశారు. గతంలో పలు నేరాలకు పాల్పడి, బైండోవర్ నిబంధనలను బేఖాతరు చేసిన స్టూవర్టుపురం గ్రామానికి చెందిన అంగడి చంద్రబాబు అలియాస్ చంద్రపై వెదుళ్ళపల్లి పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకున్నారు. బాండ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ నిందితుడికి బాపట్ల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ 30 రోజుల జైలు శిక్ష (రిమాండ్)తో పాటు రూ. 2,00,000/ భారీ జరిమానా విధించారు.

**నిఘా నీడలో పాత నేరస్తులు..**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమన్నారు. నేర ప్రవృత్తిని వీడని వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వారిని గుర్తించి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ సమక్షంలో బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. బాండ్ నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు ఉంటాయని, జరిమానా చెల్లించని పక్షంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తామని హెచ్చరించారు. అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ (గూండా యాక్ట్) విధించడానికి కూడా వెనుకాడబోమన్నారు.

**రూ. 2 లక్షల జరిమానా.. చెల్లించకపోవడంతో జైలుకు..**

వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్టూవర్టుపురానికి చెందిన అంగడి చంద్రబాబు (42)పై గతంలో 11 కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే అతడిని పోలీసులు మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేశారు. అయితే, చంద్రబాబు ఆ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, మెజిస్ట్రేట్ విధించిన రూ. 2 లక్షల భారీ జరిమానాను సైతం చెల్లించకుండా తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. దీంతో వెదుళ్ళపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు నిందితుడిని అదుపులోకి తీసుకుని శుక్రవారం ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా.. మెజిస్ట్రేట్ 30 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం పోలీసులు చంద్రను బాపట్ల సబ్ జైలుకు తరలించారు.

**112 నంబర్‌కు సమాచారం ఇవ్వండి**

జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్పీ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## భక్తిశ్రద్ధలతో వార్షికోత్సవం



వడ్డిముక్కల(పొన్నూరు), జూన్ 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామస్వామివారి దేవాలయం, శ్రీ సిద్ధి వినాయకస్వామి దేవాలయంలో గురువారం 21వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని శుద్ధి చేశారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మల్లెలతో మల్లెలార్చన జరిగింది. దేవాలయం అర్చకస్వామి చిలకపాటి వీరరాఘవాచార్యులు, దేవాదాయస్వామి ఆచార్యులు విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, తదితర పూజాకార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న భక్తుల పేరున గోత్రనామార్చన జరిగింది. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకొని, ఆశీస్సులు అందుకున్నారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.


## సర్వే వేగాన్ని పెంచాలి



పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న జనగణన, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వేల వేగాన్ని పెంచాలని, అందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధీరావత్ దుర్గానాయక్ ఆదేశించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన అధికారులు, సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జన గణనకు సంబంధించి ఎంత మేరకు పూర్తి అయిందో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి ఓటరు మ్యాపింగ్ ఏ మేరకు పూర్తి అయిందో అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించాల్సిన నేపథ్యంలో ఈలోపు మ్యాపింగ్ నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్, మునిసిపల్ మేనేజర్ పిన్నిబోయిన పోతురాజు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

## రైతుల వివరాలను పరిశీలించి ఎరువులు అందజేయాలి

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: చేబ్రోలు మండలంలోని ఎరువుల దుకాణదారులు, రైతు సేవా సిబ్బంది రైతులకు సంబంధించిన వివరాలను పరిశీలించిన మాత్రమే ఎరువులను అందించాలని



వ్యవసాయ సహాయ సంచాలకులు వి.రామకోటేశ్వరి ఆదేశించారు. మండల కేంద్రమైన చేబ్రోలు వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. రైతులు తాము పంట వేసే విస్తీర్ణాన్ని వెబ్ పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. ఎరువుల పంపిణీలో డీలర్లు, రైతు సేవా కేంద్రం సిబ్బంది జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల వ్యవసాయాధికారి పి .ప్రియదర్శిని వ్యవసాయ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేవిధంగా మండలస్థాయి అధికారులు పనిచేయాలి

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేవిధంగా మండలస్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కొండా వీర వెంకట సత్యనారాయణ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండలస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని అడిగి తెలుసుకొన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే అన్నీ వసతులు సక్రమంగా ఉండేవిధంగా



ఆ శాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పాఠశాలలు తెరిచేనాటికే విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, తదితరాలు అందించే విధంగా చూడాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను సిద్ధం చేయాలన్నారు. మండలస్థాయి అధికారులందరూ వారి వారి శాఖల పరిధిలో చేయాల్సిన పనులను వేగవంతంగా చేసేందుకు పక్కా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. సమావేశంలో ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, డిప్యూటీ ఎంపీడీఓ వేమూల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

**సంజాయిషీ నోటీసులు జారీ:**

మండల ప్రత్యేకాధికారి సమీక్షా సమావేశానికి హాజరుకాని మండలస్థాయి అధికారులకు సంజాయిషీ నోటీసులు జారీ చేయాలని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావును ఆదేశించారు. ప్రత్యేకాధికారి కెవివి సత్యనారాయణ చెప్పారు. మండలస్థాయి సమావేశం నిర్వహించినప్పుడు మండలంలోని అన్నిశాఖల అధికారులు హాజరుకావాల్సివుందేనని, ఎవరికీ ఎలాంటి మినహాయింపులు ఉండవన్న విషయాన్ని ప్రతి మండలస్థాయి అధికారి తెలుసుకోవాలని సూచించారు.

## 14న అష్టావధాన కార్యక్రమం

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: ప్రతి మాసం వాణీదరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజారులోని శ్రీ గాయత్రీ మందిరం-శంకరమఠంలో ఈ నెల 14వ తేదీ సాయంత్రం 6.30గంటలకు అష్టావధాన కార్యక్రమం జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్(ఆడిటర్ ప్రసాద్) తెలిపారు. సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తెలుభాషాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 14న జరిగే కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన ఆంధ్రోపాధ్యాయులు బైరపనేని పోతురాజు చౌదరి అవధానాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాశ్నికులుగా నిషిద్ధాక్షరి-పాతూరి సుబ్రహ్మణ్య కవి, సమస్య- నాగలింగం హరిహరపంత్. దత్తపది-ఆవంచ శారదా వరప్రసాద్, వర్ణన-కొలనుమంగనాథరావు, ఆశువు-బయ్యా ఉదయభాస్కరరావు, న్యస్తాక్షరి-పరాశరం శేషుకుమారి, ఛందోభాషణం-రాయప్రోలు జగదీశ చంద్ర శర్మ, అప్రస్తుత ప్రసంగం-రామరాజు కేశవరావు నిర్వహిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహిత్యాభిమానులు, తెలుగు భాషాభిమానులు, సాహిత్య పోషకులు, సాహితీ ప్రియులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పివిఎస్ఎస్వి ప్రసాద్ కోరారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా రైతు ఐడి పొందాలి

నిజాంపట్నం, జూన్ 11, ప్రభాతవార్తః ప్రతి రైతు తప్పనిసరిగా రైతు గుర్తింపు నెంబర్ పొందాలని ఇన్‌చార్జి ఎఓ మహేష్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని పల్లపట్లలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎపిఐఎంఎస్ , ఎపిఎఫ్ఆర్ నమోదు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూరియా, డిఎపి వంటి ఎరువులు పొందాలంటే ఎపిఐఎంఎస్ యాప్‌ద్వారా నమోదైన రైతులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

కొల్లూరు, జూన్ 11 (ప్రభాతవార్త) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో కొల్లూరులో గుమ్మడి వీరయ్య సాంబశివరావు అండ్ సుంకర అప్పారావు జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ డాక్టర్స్ సొల్యూషన్స్ అపోలో టైర్స్ టాటా వోల్టాస్ ఎంఆర్ఎఫ్ ఫ్లిప్కార్ట్, ఫ్లస్ సొల్యూషన్ ఇన్నోవా షోస్ ఎస్బిఐ కోడ్స్, మాస్టర్ మైండ్స్ టాటా ఎలక్ట్రానిక్ మొదలైన 20కంపెనీల ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ జాబ్‌మేళాలో 20కంపెనీలు పాల్గొనగా 122మంది హాజరు కాగా వారిలో 62మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి మాధవి తెలియజేశారు. ఎంపీడీవో ఎ.స్పందన మాట్లాడుతూ ఇలాంటి జాబ్‌మేళాలు నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ అధికారిణి యం.మాధవి, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ నుంచి రూ.9లక్షలు మంజూరు



నిజాంపట్నం, జూన్ 11, ప్రభాతవార్తః సిఎం రిలీఫ్ ఫండ్ ఎందరికో జీవితాన్ని ఇస్తున్నదని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. గురువారం మండలంలోని ఆముదాలపల్లి పంచాయితీ కొమరవోలుకు చెందిన పంచికట్ల వెంకటనాగతిరుమలకు మంజూరైన రూ.9లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఒసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టండి...సమస్యలు రాకుండా చూచుకోండి

కొల్లిపర,జూన్ 11 ప్రభాతవార్త: కురుస్తున్న వర్షాల కారణంగా పారిశుద్ధ్యంపై దృష్టి పెడుతూ గ్రామస్తుల నుండి సమస్యలు రాకుండా చూచుకోవాలని మండల ప్రత్యేక అధికారి అభినవ్



పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఇన్‌చార్జీ ఎంపీడీఓ భార్గవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభినవ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులతో గ్రామాలను అభివృద్ధి పరుస్తూ ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచి నీరు అందించాలన్నారు.సమావేశంలో డిప్యూటి ఎంపీడీఓ దానయ్య,పరిపాలనాధికారి కిషోర్‌కుమార్,మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి,హౌసింగ్ ఏఈ పద్మావతి,ఏపివో వెంకయ్య,వివిధ శాఖాధికారులుపాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను పక్కాగా తయారు చేయాలి



కొల్లిపర,జూన్ 11 ప్రభాతవార్త: ఓటర్ల జాబితాను పక్కాగా తయారు చేయాలని తహశీల్ధార్ సిద్ధార్ధ అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. డిప్యూటి తహశీల్ధార్ రాజేష్;ఆర్ఐ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలను సహించేదిలేదు

కొల్లిపర,జూన్ 11 ప్రభాతవార్త: అక్రమ ఇసుక తవ్వకాలను సహించేదిలేదని మండల ప్రత్యేక అధికారి



అభినవ్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని వల్లభాపురం..మున్నంగి,కొల్లిపర ఇసుక రీచ్‌లను అధికారులు సందర్శించి తవ్వకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుంటే ఇసుకాసురులు అక్రమ దందా చేస్తున్నారని ఆరోపణలు రావటంతో రీచ్‌ను మూసివేయాలని ఆదేశించటం జరిగిందన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక పాలసీని ఇసుకాసులు నీరుకారుస్తున్నారని మండిపడ్డారు.తహశీల్ధార్ సిద్ధార్ధ మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ఇసుకను రవాణ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఎస్ఐ ప్రసాద్,ఇన్‌ఛార్జి ఎంపీడీవో భార్గవ్,డిప్యూటి ఎంపీడీవో దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## యడ్లపాడు తహశీల్దార్‌గా విజయశ్రీ



యడ్లపాడు, జూన్ 11, ప్రభాతవార్త : యడ్లపాడు మండల తహశీల్దార్‌గా జెట్టి విజయశ్రీ తిరిగి మళ్ళీ బాధ్యతలు చేపట్టనున్నారు. గత కొంత కాలం క్రితం పని సర్దుబాటులో భాగంగా యడ్లపాడు నుండి ఈపూరు తహశీల్దార్‌గా వెళ్ళటం జరిగింది. అప్పటి నుండి కార్యాలయంలో ఉన్న డిప్యూటి తహశీల్దార్ అనురాధ పూర్తి స్ధాయి బాధ్యతలతో విధులు నిర్వహించుతున్నారు. ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమం ప్రారంభం కానున్న తరుణంలో ఎన్నికల కమీషన్ అదేశాల మేర బదిలీలపై ఉన్న అధికారులను వారి స్ధానాలకు పంపాలన్న అదేశాల మేర స్ధానిక జిల్లా కలెక్టర్ మళ్లా యడ్లపాడు తహశీల్దార్‌గా బదిలీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం కార్యాలయంకు విచ్చేసి బాధ్యతలు చేపట్టటం జరుగుతుందని తహశీల్దార్ జెట్టి విజయశ్రీ తెలిపారు.

## ఓటరు జాబితా నవరణపై వైకాపా బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన



యడ్లపాడు, జూన్ 11, ప్రభాతవార్త : ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై యడ్లపాడు మండల బూత్ లెవల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని మాజీ మంత్రి విడదల రజని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా, అలాగే జాబితాలో ఉన్న లోపాలను గుర్తించి సరిదిద్దేలా బూత్ లెవల్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకులు చిట్టా విజయ భాస్కరరెడ్డి, పార్టీ నాయకులు, కన్వీనర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు, పాల్గొన్నారు.

## రేపల్లె డిఎస్పీగా అబ్దుల్ అజీజ్ బాధ్యతల స్వీకారం




రేపల్లె, జూన్ 11, ప్రభాతవార్త:రేపల్లె సబ్ డివిజన్ డిఎస్పీగా షేక్ అబ్దుల్ అజీజ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.గుంతకల్ రైల్వే డిఎస్పీగా విధులను నిర్వహిస్తున్న నేపథ్యంలో గుంటూరుకు బదిలీ అయ్యారు.అక్కడ కొంత కాలం పనిచేసిన మీదట రేపల్లెకు బదిలీ అయ్యారు.ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో ఎస్ఐ,సిఐ,డిఎస్పీ పదవులలో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.రేపల్లె డిఎస్పీ కార్యాలయంలో విధులను స్వీకరించిన అనంతరం రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి ఆయన సోదరుడు అనగాని శివప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు

## జిల్లా పాస్టర్ల సభను జయప్రదం చేయాలి



రేపల్లె, జూన్ 11, ప్రభాతవార్త:జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ న్యాయమూర్తి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలకు బాపట్ల ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో జెబిపి జిల్లా అధ్యక్షుడు పి.కోటయ్య అధ్యక్షతన జరిగే బాపట్ల జిల్లా స్థాయి పాస్టర్ల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని బైభీమ్ రావ్ పార్టీ రేపల్లె నియోజకవర్గం ఇన్‌ఛార్జి,రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు.గురువారం ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,క్రైస్తవ మత ప్రచారకులు,దళిత బహుజన మేధావులు హాజరుకావాలని కోరారు.

## సిఎం సహాయ నిధితో ప్రయోజనం:ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



రేపల్లె, జూన్ 11, ప్రభాతవార్త:అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి విడుదలతో ఆర్థిక ప్రయోజనం చేకూరుతున్నదని మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు.గురువారం తన క్యాంపు కార్యాలయంలో భట్టి ప్రోలుకు చెందిన మేదూరి రామయ్య గుండె జబ్బు కారణంగా వైద్య చికిత్స పొందుతున్న సందర్భంగా రూ.2 లక్షల 1460 విలువైన సిఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,తెదేపా నాయకులు గాత్రం భావన్నారాయణ,డొక్కు శ్రీనివాసరావు,వడ్లమూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గంజాయి లేడీ డాన్‌పై పిట్ ఎన్డీపీఎస్ చట్టం ప్రయోగం!

బాపట్ల, జూన్11,ప్రభాతవార్త,ప్రతినిధి: పోలీస్ శాఖ హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, యువత జీవితాలతో ఆటలాడుకుంటూ గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న ఒక మహిళపై బాపట్ల జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. చీరాల టూ టౌన్ పరిధికి చెందిన మర్రిఇట్టా



పరమేశ్వరి (36) అనే మహిళపై అత్యంత కఠినమైన చట్టాన్ని ప్రయోగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు ఆమెను అదుపులోకి తీసుకుని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల మండలం పేరాలకు చెందిన పరమేశ్వరిపై గతంలోనే చీరాల వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఐదు భారీ గంజాయి కేసులు నమోదయ్యాయన్నారు. పోలీసులు ఎన్నిసార్లు అరెస్ట్ చేసినా, హెచ్చరించినా ఆమె తన ప్రవర్తన మార్చుకోలేదన్నారు. పైగా బెయిల్‌పై బయటకు వచ్చి నిరంతరం అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రజారోగ్యానికి, శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తోందని పంపిన సమగ్ర



నివేదికను పరిశీలించిన ప్రభుత్వం, మాదక ద్రవ్యాల నిరోధక చట్టంలోని సెక్షన్ 3(1) కింద ఆమెపై నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ మేరకు ఎస్పీ ఆదేశాలతో చీరాల టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ తన సిబ్బందితో కలిసి ఆమెను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.ఆమెపై నమోదైన కేసులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితురాలు పరమేశ్వరి విశాఖపట్నంలోని గిరిజన ప్రాంతాల (మన్యం) నుంచి భారీ ఎత్తున గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసేది. ఆ తర్వాత ఇతర నిందితులతో కలిసి చీరాల పట్టణ పరిసర ప్రాంతాల్లోని కాలేజీ విద్యార్థులను, యువతను, శ్రామికులను టార్గెట్ చేస్తూ చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు.సొంత స్వార్థం కోసం యువత జీవితాలను నాశనం చేసే గంజాయి వ్యాపారులపై ఇవే కఠిన చట్టాలు ప్రయోగిస్తామన్నారు. గతంలో గంజాయి కేసుల్లో పట్టుబడిన పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాం. నేర ప్రవృత్తి విడనాడి సత్ప్రవర్తనతో మెలగకపోతే కఠిన చర్యలు తప్పవన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు గానీ, లేదా డైల్ 112, 1972 నంబర్లకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకంగా ఉండాలి

బాపట్ల,జూన్11,ప్రభాతవార్త:ప్రతినిధి: ప్రత్యేక సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకంగా 2002, 2025 ఓటర్ల జాబితాలను సరిపోల్చి చూస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ప్రత్యేక సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితా తయారీపై అన్ని



రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ వరకు ప్రత్యేక సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ విధానం కొనసాగుతుందన్నారు.. జులై 21న డ్రాఫ్ట్ రోల్ ప్రకటిస్తామని, నంబర్ 18వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 22న తుది జాబితాకు చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న మూడు నెలలు సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ సమర్థంగా నిర్వహించడానికి యంత్రాంగం ప్రణాళికతో ముందుకు వెళ్తుందన్నారు. బిఎల్వోలు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ నిర్వహించనున్నారన్నారు. ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. బి ఎల్ ఏ లను ఆయా పార్టీల నుంచి నియమించుకోవచ్చునని ఆయన తెలిపారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బి ఎల్ ఓ లకు పార్టీలో నియమించుకున్న బి ఎల్ ఏ లు సహకరించాలన్నారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ 65.5శాతం పూర్తి చేశామన్నారు. ఓటు హక్కుకు ఆధార్ కార్డు ఒకటే ప్రామాణికం కాదని, 13 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయన్నారు. ఓటర్ల విచారణ ప్రక్రియకు బిఎల్వోలు వస్తే మీ ధృవీకరణ పత్రాలు చూపాలన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియపరచాలన్నారు. జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, రాజకీయ పార్టీల నాయకులు రామకృష్ణ, గంగయ్య, రవి, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి దాతలు సహాయం

కర్లపాలెంజూన్11,ప్రభాతవార్త,ప్రతినిధి: ఈరోజు కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో దాతలు బుర్ల



పవన్ 5000 రూపాయల ఖరీదు గల జీకే బుక్స్ ను గ్రంథాలయానికి బహుమతిగా ఇవ్వటం జరిగింది. మరియు పెనుమెత్స వెంకటరామరాజు 2000 రూపాయలు ఖరీదు చేసే సీలింగ్ ఫ్యాన్ ని గ్రంథాలయానికి బహుకరించటం జరిగిందని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ తూనుగుంట్ల రామ్మోహన్ రావు గారు తెలియజేశారు. బుక్స్ ని ఫ్యాన్ ని గ్రంథాలయ అధికారాని టీవీ రవణమ్మకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూనం కృష్ణమూర్తి,పెనుమెత్స నాగరాజు, పెనుమెత్స ఉమా కృష్ణంరాజు, గవిని శీను, ఉప్పె నరసింహారావు, పెనుమెత్స వెంకట నరసరాజు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలతో రైతుల్లో ఆందోళన

కర్లపాలెం,జూన్11,ప్రభాతవార్త:కర్లపాలెం మండల పరిధిలోని నర్రవారిపాలెం గ్రామ పంచాయితీకి చెందిన మరికట్టవ గ్రామ శివారులో సర్వే నంబర్ 216లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై



రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మట్టి తవ్వకాల కోసం డ్రైనేజ్ కాలువకు అడ్డు కట్ట వేయడంతో సముద్రపు ఉప్పునీరు సమీప వ్యవసాయ పొలాల్లోకి ప్రవహిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, భూముల సారవంతం కూడా తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, గనుల శాఖ, పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయడంతో పాటు డ్రైనేజ్ కాలువకు అడ్డుగా వేసిన కట్టను తొలగించి రైతుల పొలాలను రక్షి ంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఐడి కార్డుల వెరిఫికేషన్ సక్రమంగా పూర్తి చేయాలి

పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాలకు



సంబంధించిన ఐడికార్డుల వెరిఫికేషన్‌ను సక్రమంగా పూర్తి చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ సూచించారు. స్థానిక కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఐడికార్డుల వెరిఫికేషన్‌లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రింటి అయి వచ్చిన ఐడీకార్డులు సక్రమంగా ఉన్నాయా..?లేదా..? అనే విషయాలను ఆయా వార్డుల, గ్రామాల నాయకులు పరిశీలించాలని కోరారు. ఇంకా పెండింగ్‌లో వున్న డిజిటలైజేషన్ ఐడీ కార్డులను కూడా పూర్తి చేసేవిధంగా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. అనుబంధ విభాగాల్లో నియామకమైనవారందరికి సంబంధించిన ఐడీ కార్డులు వచ్చాయా..?లేదా...? ఇంకేమైనా అనుబంధ సంఘాలలో సభ్యులను కేటాయించాల్సి ఉందా..?లేదా...? అనే విషయాలను ముఖ్య నాయకులను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండలాధ్యక్షులు షేక్ నాజర్, చింతలపూడి మురళీకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళ రవి, మండల మైనార్టీ నాయకుడు షేక్ మౌలాలి తదితరులున్నారు.

## నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



పొన్నూరు, జూన్ 11,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇచ్చిన హామీలనె నెరవేర్చకపోవడంతో వైకాపా ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండుళ్ళు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ తెలిపారు. ఈ నిరసన ర్యాలీలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ విభాగాల నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పొన్నూరు నియోజకవర్గంలో సామాన్య ప్రజల హక్కులు, ఆస్తులు, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్న ధూళిపాళ్ళ నరేంద్ర పాలనకు కూడా రెండేళ్ళు పూర్తయ్యాయన్నారు. ఈ నెల 12వ తేదీ ఉదయం 9గంటలకు జరిగే నిరసనర్యాలీకి భారీగా తరలి రావాలని కోరారు. ఇటికంపాడు రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద ర్యాలీ ప్రారంభమై గాంధీ బొమ్మ సెంటర్, తోటమ్మతల్లి దేవాలయం, కూరగాయలమార్కెట్ మీదుగా ఐలాండ్ సెంటర్‌కు చేరుతుందన్నారు. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా ర్యాలీ ముగుస్తుందన్నారు.

## అందుబాటులో ఎరువులు...ఆందోళన వద్దు

కొల్లిపర,జూన్ 11 ప్రభాతవార్త: రైతులు ఎవరూ ఎరువుల కోసం ఆందోళన చెందవద్దని చెబుతూ అందుబాటులోనే ఉన్నాయని ఏడిఏ విజయబాబు స్పష్టం చేశారు.మండల పరిధిలోని అత్తోట,తూములూరు,కొల్లిపర,మున్నంగి,వల్లభాపురం గ్రామాల్లో ఎరువుల షాపులను మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డితో కలసి ఆయన తనిఖీ చేసి బిల్లులను..స్టాక్‌ను పరిశీలించారు కొన్ని ఎరువుల షాపుల్లో స్టాక్ రిజిష్టర్లుతో వ్యత్యాసం కనిపించటంతో సీజ్ చేయటం జరిగిందని హెచ్చరించారు,నాలుగు షాపులకు సోకాజ్ నోటీసు జారీ చేయటం జరిగిందన్నారు.

12-6Pg7exHMNWJQE_12-6Pg7exHMNWJQE.qxd 11/Jun/26 11:44 PM Page 1



# తిరుమల సమాచారం

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### - శ్రీవారి సేవలో గవర్నర్ అబ్దుల్ నజీర్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. ఉదయం ఆయన ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి ఇఒ రవిచంద్ర, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ అర్చక బృందం సంప్రదాయ ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ, అదనపు ఇఒ స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, విఎస్ఒ సురేంద్ర, గిరిధర్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులుండాలి: మంత్రి శ్రీనివాస్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి, కూటమి ప్రభుత్వానికి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, కూటమి ప్రభుత్వానికి రెండేళ్లుగా మద్దతుగా నిలిచిన రాష్ట్ర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్. కూటమి పాలన విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో అలిపిరి మెట్లమార్గం ద్వారా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతి అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు బయలు దేరి వెళ్ళారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును, రాష్ట్రాభివృద్ధిని కాంక్షి స్తూ కాలినడక యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు ఎంతో మంచి జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా ఆయనకు మరింత శక్తి నివ్వాలని శ్రీవారిని వేడుకున్నారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళతామని మంత్రి

## జూన్ 26నుండి శ్రీవారి జ్యేష్ఠాభిషేకం



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్ఠాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్ఠాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్ఠాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 26వతేదీ శుక్రవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యథావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వతేదీ ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్ఠాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## శ్రీవారి వైద్యసేవ నిపుణులకు చక్కటి వసతి

### - టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలందించేందుకు వస్తున్న శ్రీవారివైద్యసేవ నిపుణులకు చక్కటి వసతి కల్పించాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శ్రీవారి వైద్య సేవ నిపుణుల కోసం కేటాయించిన అతిథి గృహాల్లో మౌళిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గురువారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి వసతి కేంద్రాలను జెఈఒ పరిశీలించారు. ఈ నెల 17వ తేదీ తొలి విడత వైద్య నిపుణులు రానున్న నేపథ్యంలో వశిష్ఠ అతిథి గృహం, ఆయుర్వేద కళాశాల అతిథి గృహం, స్విమ్స్ అతిథి గృహాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తులకు సేవలందించే విధంగా వసతి గృహాల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను సమృద్ధిగా కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇలు మనోహరం, వేంకటేశ్వర్లు, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ కుసుమ కుమారి, ఎస్వీ గోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవీఎన్ శివకుమార్, బర్డ్ సూపరింటెండెంట్ వెంకట రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, టిటిడి,స్విమ్స్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సిఎంఆర్ఎఫ్ సంజీవిని: మంత్రి నారాయణ

### - సిటీ నియోజకవర్గంలో రెండేళ్లలో 4 కోట్ల భారీ సాయం



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త -** వైద్యం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవినిగా పనిచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 49 మంది లబ్ధిదారులకు 32,17,600 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నారాయణ చేతులమీదుగా క్యాంపు కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో 433 మందికి 4,04,98,692 విలువైన చెక్కులను అందజేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా తాము ప్రారంభించిన నారాయణ నేత్రజ్యోతి, దంత సురక్ష ద్వారా కేవలం 4 నెలల్లోనే 10 వేల మందికి వైద్య పరీక్షలు చేసి, ఐదు వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు, మరో ఐదు వేల మందికి దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిసెంబర్ కల్లా వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఎపి గళాన్ని బలంగా వినిపిస్తాం

### బిసి యువతకు పెద్దపీట వేయడం చారిత్రాత్మకం: చింతకాయల విజయ్



**అనకాపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్‌డియే కూటమి తరఫున నామినేషన్లు వేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించి వారికి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. టిడిపి నుంచి సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్, అలాగే జనసేన నుంచి లింగమనేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలను కొనసాగిస్తూ, బిసి యువతకు, పార్టీ కోసం కష్టపడిన వారికి మెరిట్ ప్రాతిపదికన అత్యున్నత చట్టసభల్లో స్థానాలు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన కొనియాడారు. పార్టీ ఆదేశాల మేరకు ఢిల్లీలోని పెద్దల సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గళాన్ని బలంగా వినిపిస్తామని, రాష్ట్రానికి అవసరమైన మద్దతు కూడగట్టేలా పని చేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన విజయ్.

# ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లలో గణనీయమైన పురోగతి : మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,జూన్ 11,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సివి పొగాకు వేలం ప్రక్రియ గత 10రోజులుగా మెరుగుదల సంకేతాలను చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కొనుగోలుదారుల భాగస్వామ్యం పెరగడం, మార్కెట్‌లో లిక్విడిటీ మెరుగుపడడం, వేలం కేంద్రాల్లో తిరస్కరణలు గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామాలని ఆయన పేర్కొన్నారు. పొగాకు కొనుగోళ్ళ పరిస్థితిపై గురువారం సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అలాగే పొగాకు పండించే జిల్లాల ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జూన్ 11 నాటికి టుబాకో బోర్డు ఆధ్వర్యంలోని వేలం వేదికల ద్వారా మొత్తం15.65మిలియన్ కిలోగ్రాముల ఎఫ్‌సివి పొగాకు మార్కెటింగ్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 16వేలం కేంద్రాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 8000బేళ్ళ పొగాకు వస్తుండటంతో మార్కెటింగ్ ప్రక్రియ సజావుగా సాగడమే కాకుండా కొనుగోలుదారులు పాల్గొనడం కూడా మెరుగుపడిందన్నారు. ఇటీవల కాలంలో అత్యంత ముఖ్యమైన పరిణామం తిరస్కరణలు “నోబిడ్” స్థాయిలు గణనీయంగా తగ్గడమేనని మంత్రి తెలిపారు. గతంలో 30 నుంచి 37శాతం మధ్య ఉన్న తిరస్కరణల శాతం ప్రస్తుతం సుమారు 20శాతానికి తగ్గిందని చెప్పారు. ఇది మార్కెట్‌లో పొగాకుకు మెరుగైన ఆదరణ లభిస్తుందనే విషయాన్ని సూచిస్తుందని, అలాగే వ్యాపార అవసరాలకు అనుగుణంగా పొగాకు సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కోసం టుబాకో బోర్డు అన్ని వర్గాల భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 8న వ్యాపార వర్గాలు, ఎగుమతిదారులు , కొనుగోలు దారులు, రైతు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకొని మార్కెట్‌లో లిక్విడిటీ పెంచేందుకు ఆచరణాత్మక వ్యూహాలపై చర్చించామని తెలిపారు. పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, టుబాకో బోర్డు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతులు, వ్యాపార వర్గాలు, కొనుగోలుదారుల సహకారం కొనసాగడంతో పాటు టుబాకో బోర్డు చేపడుతున్న చర్యల ఫలితంగా రానున్న వారాల్లో మార్కెట్‌లో లిక్విడిటి మరింత మెరుగుపడి కొనుగోలు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర పునర్నిర్మాణానికి రెండేళ్లలోనే బలమైన పునాది: మంత్రి అనగాని

**తిరుపతి,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరు, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు శుక్రవారం తిరుపతిలో విజయోత్సవ సభను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో జరగనున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్, గత ప్రభుత్వ పాలనలో అనేక రంగాల్లో వెనుకబడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.
ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు ప్రమాణ స్వీకారం అనంతరం చేసిన కీలక నిర్ణయాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించిన ఈ నియామక ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించడంలో ప్రభుత్వం విజయవంతమైందని, దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, భూముల హక్కులను రక్షించే చర్యలు, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివరించారు రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ స్థిరమైన అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.
కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ “కంట్రీ ఫస్ట్“ సిద్ధాంతంతో పనిచేస్తుండగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ “స్టేట్ ఫస్ట్“ లక్ష్యంతో ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.
రాష్ట్ర పునర్వైభవం, తెలుగు జాతి గౌరవ ప్రతిష్టతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ రెండేళ్ల విజయాలను ప్రజలతో పంచుకునేందుకు నిర్వహిస్తున్న విజయోత్సవ సభను

# భూ వివాదంలో వ్యక్తి దారుణ హత్య

### పదునైన ఆయుధాలతో నరికి చంపిన దుండగులు

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**పుల్లల చెరువు, జూన్ 11 ప్రభాతవార్త :** పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామ సమీపంలో భూ వివాదం ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విభేదాల నేపథ్యంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని ప్రత్యర్థులు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనతో శతకోడు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడగా, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఒడ్డేశ్వరం గ్రామంలోని రాధారంగనగర్‌లో ఉన్న ఎంసీఏఆర్‌కేఏ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న మొలబంటి రవికుమార్ అలియాస్ బుల్లెబ్బాయి (52) రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ ఉండేవాడు. భూముల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాల్లో శతకోడు గ్రామానికి చెందిన కొందరితో ఆయనకు పరిచయాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భూముల లావాదేవీలు, ఆర్థిక విషయాలపై తలెత్తిన విభేదాల నేపథ్యంలో బుధవారం రవికుమార్‌ను శతకోడు గ్రామానికి పిలిపించినట్లు సమాచారం. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య వ్యవసాయ భూముల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అక్కడకు వెళ్లిన రవికుమార్‌పై దుండగులు పదునైన ఆయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో మృతుడి అన్న మొలబంటి ఉమామహేశ్వరరావు (63), దుగ్గిరాల మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన వ్యక్తి, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన తమ్ముడు రవికుమార్‌ను శతకోడు గ్రామానికి చెందిన వరికూటి చినపోలిరెడ్డి మరియు అతని సహచరులు భూముల కొనుగోలు, అమ్మకాల, లావాదేవీల విషయంలో పిలిపించి హత్య చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా రవికుమార్ మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండటం చూసి కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహంపై మెడ కుడివైపు, తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు ఉండటంతో దుండగులు అత్యంత క్రూరంగా దాడి చేసినట్లు తెలుస్తోంది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు కేసు నమోదు చేశారు. యర్రగొండపాలెం సీఐ కె అజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో విచారణ జరుపుతున్నారు. భూముల లావాదేవీలు, ఆర్థిక వ్యవ హారాలు, వ్యక్తిగత విభేదాలు వంటి అంశాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు :కలెక్టర్ లక్ష్మీశా



విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలికవసతులు, విద్యాబోధన, సాధించిన ఫలితాలు, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత అభ్యాసానికి ప్రాధాన్యత తదితర అంశాలను తల్లిదండ్రులకు తెలియచేసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా ప్రోత్సహించేందుకు ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివిన 31 మంది విద్యార్థినీవిద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారని గుర్తుచేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఇందుకు గత ఏడాది ఫలితాలే ఉదాహరణగా పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బ్యాగులను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో డిఈఓ ఎల్.చంద్రకళ, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్.రమేష్‌బాబు, డిప్యూటి డిఈఓలు డి.సాంబశివరావు, జి.గుర్నాథం, ఏ.శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

**అకస్మాత్తు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి :** జిల్లాలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా సూచించారు. విజయవాడ నగరపాలకసంస్థ, ఇతర మున్సిపాలిటీలు, పంచాయతీలు డ్రైనేజిలు శుభ్రం చేయించి వర్షపునీరు నిలువ కుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపకశాఖ, విద్యుత్, ఆర్అండ్‌బి తదితరశాఖల అధికారులు, సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సిద్దంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులకు తెలియచేయాలని లేదా కలెక్టర్ కార్యాలయంలోని సెల్ 9154970454 కు ఫోన్‌చేయాలని సూచించారు. వర్షాలకు ప్రాణ, ఆస్తినష్టం నివారించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

## విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించాలి : మంత్రి డోలా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** విద్యార్థినీవిద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు, సామాజిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయులు అన్నారు. విజయవాడ విఆర్.సిద్దార్థ కళాశాలలో గురువారం అంబేద్కర్ గురుకులాల డిసీవోలు, ప్రిన్సిపాళ్ళు, డీడీలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ పేదలు విద్యద్వారా సాధికారత సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవిద్యార్థుల సంక్షేమానికి ఇతోదికంగా నిధులు మంజూరు చేసు న్నారన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యాబోధన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. వందరోజుల యాక్షన్‌ప్లాన్, ముస్తాబు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్దపెట్టాలన్నారు. విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఐఐటి, నీట్‌లో ఎక్కువ మంది విద్యార్థులు ర్యాంకులు సాధించేలా కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. గురుకులాలు, సంక్షేమహాస్టళ్ళ నిర్వహణ పట్ల తల్లిదండ్రులు వందశాతం సంతృప్తి చెందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని మంత్రి డోలా సూచించారు.

## నౌకపై దాడి ఘటన.. మృతుల్లో విశాఖ వాసి

**విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త:** ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకపై అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు భారతీయుల్లో విశాఖ వాసి కూడా ఉన్నట్లు దిల్లీలోని ఆంధ్రా భవన్ అధికారులు ధ్రువీకరించారు. మృతుడిని 44 ఏళ్ల మెరైన్ ఇంజినీర్ సురేశ్ పట్నాలగా గుర్తించారు. జూన్ 24న ఆయన వివాహ 15వ వార్షికోత్సవం ఉందని.. అంతలోనే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సురేశ్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

## దుర్గమ్మవారి ఆలయంలో పారదర్శక డిజిటల్ సేవలు



ఆలయ ప్రాంగణంలో కియోస్క్ పరిశీలిస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో పారదర్శకంగా డిజిటల్ సేవలు, అత్యుత్తమ మర్యాదలతో కూడిన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా దేవస్థాన యంత్రాంగం పనిచేస్తుందని ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేవస్థానంలో ఒకే అధికారిక క్యూఆర్ కోడ్ వుంచాలని పాత బోర్డులన్నింటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవస్థానంలోని ప్రసాదం, ఇతర స్టాల్స్‌పై మైక్ ప్రచారం ద్వారా భక్తులకు తెలపాలన్నారు. దేవస్థానంలోని బస్సుల్లో నిరంతరం దుర్గమ్మవారి నామస్మరణ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు నేడు కూడా పడే అవకాశం

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలు గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయని, రాబోయే 23 రోజుల్లో అల్లూరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నేటి సాయంత్రం 5 గంటల నాటికి గుంటూరు జిల్లా వంగిపురంలో 27.5మిమీ, చిత్తూరు జిల్లా గంగవరంలో 23.5, పలమనేరులో 23.2, మార్కాపురం జిల్లా గొట్లగట్టులో 15.7 మిమీ వర్షపాతం రికార్డైందన్నారు. గడిచిన 24 గంటల్లో (10.06.2026 ఉదయం 8.30 గంటల నుండి 11.06.2026 ఉదయం 8.30 గంటల వరకు) రాష్ట్ర సగటు వర్షపాతం 8.8మిమీ నమోదైందని ప్రఖర్ జైన్ తెలిపారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 57.1 మి.మీ. వర్షపాతం, ఏలూరు జిల్లాలో 37 మి.మీ., బాపట్ల జిల్లాలో 34.9 మి.మీ., కృష్ణా జిల్లాలో 32.4 మి.మీ., గుంటూరు జిల్లాలో 30.3 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. పశ్చిమమధ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర తీరప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని. దక్షిణ కోస్తాంధ్ర దాని పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందన్నారు. శుక్రవారం పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పోలవరం, అనకాపల్లి, కాకినాడ, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

12-6Pg8exHMNWJQETCL_12-6Pg8exHMNWJQETCL.qxd 11/Jun/26 11:52 PM Page 1



# విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా నిర్వహించాలన్న ఆలోచనలను విరమించుకోవాలి

**- ఏపిపిటిడి(ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల (జేఏసీ) కన్వీనర్లు వై.శ్రీనివాసరావు,పలిశెట్టి దామోదరరావు డిమాండ్**

**విజయవాడ, జూన్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో ప్రవేశపెట్టనున్న విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా నిర్వహించాలన్న ఆలోచనలను విరమించుకోవాలని ఏపిపిటిడి(ఆర్టీసీ) ఉద్యోగ సంఘాల (జేఏసీ) కన్వీనర్లు వై.శ్రీనివాసరావు,పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేసారు.విధ్యుత్ బస్సులకోసం ఇచ్చిన టెండర్లను రద్దుచేసి ఈవిద్యుత్ బస్సులన్ని ఆర్టీసి ద్వారా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.బుదవారం ఆర్టీసి హౌస్ వద్ద,సచివాలయంలో కృష్ణబాబుని కలిసిన అనంతరం మిడియాతో మాట్లాడుతూ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ టిఆర్ బి మరియు ఇన్ చార్జి ఆర్టిసి విసి యం.డి శ్రీ.యం.టి.కృష్ణ బాబుగారి సచివాలయంలోను,ఆర్టీసి హౌస్ లో ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె.యస్.బ్రహ్మానందరెడ్డి కి కలసి లేఖలు ఇవ్వడమే కాకుండా గౌఃముఖ్యమంత్రి,రవాణామంత్రి,ఛీఫ్ సెక్రటరీ కార్యాలయాలలో ఓ.యస్ డిలకు లేఖలు అందజేసామని తెలిపారు. ఈకార్యక్రమంలో కోనర్వీనర్ పి.వి.రమణారెడ్డి(యన్.యం.యు.ఏ) జి.వి. నరసయ్య (ఆర్టీసీ ఇయు) ఇతర కోకన్వీనర్లు సిహెచ్.సుందరయ్య, కట్టాసుబ్రమణ్యం (ఎస్ డబ్ల్యూఎఫ్), ఎస్.వి.శేషగిరిరావు, వై.శ్రీనివాసరావు (కార్మిక పరిషత్) తధితరులు హాజరయ్యరు. ఈ సమావేశాలు అనంతరం జెఏసి నాయకులు మిడియా తో మాట్లాడుతూ ప్రభుత్వం, యాజమాన్యం ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రైవేట్ ఆపరేటర్లకు విద్యుత్ బస్సులతో పాటు విలువైన డిపో స్థలాలను లీజు పేరుతో అప్పగించే ప్రయత్నాలు చేస్తున్న నిర్ణయాలు ఆర్టీసి దశలవారిగా ప్రవేటికరించేందుకే నన్న ఆందోళణ లో ఆర్టీసి ఉద్యోగులు ఉన్నారని వారు తెలియజేసారు. ఇప్పటేకే విధ్యుత్ బస్సు ఆపరేటర్లకోసం కేటాయించి ఖాళీచేయాంచిన విధ్యదరపురం,నెల్లూరు 2 డిపో,గుంటూరు .2 డిపోలను పునఃహప్రారంబించాలని అలాగే మంగళం డిపోని కాళీచేయించాలను కుంటున్న విధానాలు మానుకోవాలని,ఆర్టీసీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడంతో పాటు, ప్రైవేటీకరణకు దారితీస్తుందని ఆరోపించారు.ఎన్నో దశాబ్దాల నుండి ప్రభుత్వ రంగ సంస్థగా ఆర్టీసీ కోట్లాది మంది ప్రజలకు సేవలందిస్తోందని, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులను పెంచి, ఉద్యోగ నియామకాలు చేపట్టి సంస్థను మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణకు దారితీసే విధానాలు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు.

ఆర్టీసీ జేఏసి గా జూన్ 16 నుండి జూన్ 20 వరకు నాలుగు జోన్ల పరిధిలో ఐదు చోట్ల ఉద్యమ సన్నాహక సదస్సులు తో పాటు జూన్ 23 24 తేదీలలో రాష్ట్ర వ్యాప్తముగా అన్ని డిపోలు/యూనిట్లలో ఎర్ర రిబ్బన్ ధరించి విధులకు హాజరై, గేటు మిటింగు ధర్నాలు నిర్వహిస్తామని తదుపరి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జె.ఎ.సి సమావేశం జూన్ 28 వ తేదీన విజయవాడలో నిర్వహిస్తామని తెలియజేసారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలు ఉన్న 10 వేల పోస్టులు భర్తిచేయాలని,వెంటనే 4000 బస్సులు కొనుగోలు చేయాలని,స్త్రీశక్తి పధకంవలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అలాగే ప్రభుత్వం నుండి రావల్సి పిఆర్సి,డిఏ బకాయిలు చెల్లించాలని,ఐఆర్,పెండింగు డిఏలు నాలుగు ప్రకటించాలని,12 వ పిఆర్సీ కమీషన్ ను వటనే నియమించాలని తధితర సమస్యలతో కూడిన లేఖ ద్వారా అందజేసామన్నార. ప్రభుత్వం విద్యుత్ బస్సులు ప్రవేటు ఆపరేటర్లకు ఇచ్చే నిర్ణయాన్ని విరమించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా దశలవారీ ఉద్యమ కార్యక్రమాలలో బాగంగా ఈనెల 16 నుండి 20 వరకు ఉధ్యమసన్నాహక సదస్సులు నాలుగు జోన్లలో ఐదు చోట్ల చేపడతామని ఇందులో బాగంగా ఈనెల 16 విజయనగరంలోను,17 న విజయవాడ లోను,18 న నెల్లూరులోను,19 న తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు,కడప జిల్లాల ఉద్యోగులతోను,20 న అనంతపురంలో ఉమ్మడి అనంతపురం,కర్నూలు జిల్లా ఉద్యోగులతో సదస్సులు నిర్వహిస్తామన్నారు.



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త - వైద్యం** 415 సంవత్సరాల చారిత్రక ప్రాశస్తం కలిగి, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

# రొట్టెల పండుగ ఏర్పాట్లపై మంత్రి నారాయణ సమీక్ష

**- నెల్లూరు బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగకు 10 కోట్లు - జూన్ 24 లోగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశం**

పరిశీలించారు. అనంతరం దర్గా ప్రాంగణంలో మంత్రి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ 26 నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న ఈ రోటీ ఫెస్టివల్‌కు దేశ, విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, దర్గా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు, మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో కలిపి మొత్తం 10 కోట్లతో పనులు చేపడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ ఆధ్వర్యంలో డిజైన్లు ఫైనలైజ్ అయి, ఇప్పటికే టెండర్లు కూడా పూర్తయిన పనులను అత్యంత నాణ్యతతో, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రొట్టెల పండుగకు 2014లో 4 లక్షలుగా ఉన్న భక్తుల సంఖ్య 2019 నాటికి 14 లక్షలకు చేరిందన్నారు. రొట్టెల పండుగను ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిపిస్తామని మంత్రి తెలిపారు. జూన్ 24వ తేదీలోపు ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని డెడ్‌లైన్ విధించారు. ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని, మొబైల్ టాయిలెట్లతో పాటు శౌచాలయాలను నిరంతరం శుభ్రం చేస్తూ శానిటేషన్ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా పుణ్యస్నానాలు ఆచరించే ఘాట్ల వద్ద నాచు, పురుగులు లేకుండా తెల్లటి బట్టలతో క్లీన్ చేసే విధానాన్ని కొనసాగించాలని, మహిళలకు, పురుషులకు విడివిడిగా స్నానాల గదులు, కొళాయిలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షలో నగర మేయర్ సుజాతా అశోక్, కార్పొరేషన్ కమిషనర్ నందన్, ఏఎస్పీ దీక్ష, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# తిరుమలలో రూ.85కోట్లతో కేంద్రీయ పరిపాలన భవనం

**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులకు అవసరమైన అన్ని సేవలు ఒకేచోట అందించేందుకు వీలుగా తిరుమలలో కేంద్రీయ పరిపాలన భవనాన్ని అధునాతనంగా నిర్మించాలని టిటిడి భావిస్తోంది. ఇందుకోసం రెండుమూడుచోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించినా చివరకు అందరికీ అందుబాటులో ఉండేలా బిటైప్‌క్వార్టర్స్ ప్రాంతంలో ఈ స్థలాన్ని ఎంపికచేశారు. నాలుగు అంతస్థులుగా ఈ భవనం నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం దాదాపు 85కోట్ల రూపాయలు అంచనాలతో కార్యాచరణ సిద్దం చేశారు. ప్రస్తుతం తిరుమలలో సిఆర్ఓ కార్యాలయం భవనంలోనే అదనపు ఇఒ క్యాంపు కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలు, డిప్యూటీ ఇఒల కార్యాలయాలు, విజిలెన్స్ విభాగం ,ఇతర విభాగాలు ఉన్నాయి. పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో ఒక గదులు అలాట్‌మెంట్ కార్యాలయం, ఎంబిసి ప్రాంతంలో టిక్కెట్లు జారీచేసే కౌంటర్లు, అదనపు ఇఒ కార్యాలయం, విజిలెన్స్ వింగ్, విజిలెన్స్ విఎస్ఒ ,డిప్యూటీ ఇఒల కార్యాలయాలు పలు చోట్ల ఉన్నాయి. వీటన్నిటినీ ఒకే చోటుకు తీసుకువస్తే భక్తులకు సేవలందించడం సులభమవుతుందని అధికారుల ఆలోచన. గతంలోనే ఈ కేంద్రీయ పరిపాలన భవనాన్ని డిఎంబిరోడ్డులోని పాత అన్నపూర్ణహోటల్ భవనంలోకి మార్పుచేయాలని నిర్ణయించారు. అయితే ఆ భవనం ,స్థలం ఎప్పుడూ యాత్రికుల రద్దీతో కిటకిటలాడుతుంది. పైగా వాహనాల పార్కింగ్‌కు కూడా సరిపోదు. ఈ నేపథ్యంలో బిటైప్‌క్వార్టర్స్ సమీపంలోని ఖాళీ స్థలానికి మొగ్గు చూపారు. నాలుగు అంతస్థులుగా నిర్మించే కేంద్రీయ పాలన భవనాన్ని పూర్తిగా "గ్రీన్ బిల్డింగ్"గా ఏర్పాటు చేయాలని టిటిడి ఆలోచన. అన్ని కార్యాలయాలు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం తరహాలో తిరుమలలోనూ అన్ని కార్యాలయాలను ఒకే చోట ఏర్పాటు చేసి పాలనను సమన్వయం చేయడానికి సంకల్పించింది. ఈ భవనం నిర్మాణానికి టిటిడి బోర్డు కూడా ఆమోదించింది. తిరుమలలోనూ అనేక విభాగాలు విస్తృతంగా సేవలందిస్తున్నాయి. వివిధ చోట్ల ఉన్న కార్యాలయాలతో పరిపాలనలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చాలా వరకు కార్యాలయాలు కాటేజీల్లో నడుస్తున్నాయి. ఈ క్రమంలో అన్ని విభాగాలను ఒకే ప్రాంతంలో తీసుకువచ్చి సమర్థవంతమైన పరిపాలనతో భక్తులకు అదనపు వసతిని కూడా కల్పించవచ్చని టిటిడి నిర్ణయించింది. కొండపై 24 విభాగాలు ఒకే భవనం నుండి పాలన సాగించేలా సదుపాయాలు కల్పించనున్నారు. తిరుమలలో అదనపు ఇఒకార్యాలయం, ఆలయం, అన్నప్రసాదం, కల్యాణకట్ట, పరకామణి, మ్యూజియం, అర్బన్ ప్లానింగ్ తదితర విభాగాలన్నీ ఒకే బిల్డింగ్‌లో ఉండేలా కేంద్రీయ పరిపాలన భవనం నిర్మించేందుకు బీటైప్ క్వార్టర్స్‌లోని ఉత్తరభాగంలో దాదాపు 1.35 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేశారు. అక్కడ పార్కింగ్‌కు కూడా సౌకర్యంగా ఉంటుందని అధికారులు భావించారు. ఈ స్థలం రింగ్‌రోడ్డు, క్యూలైన్లు సమీపంలోనే ఉండటంతో అన్నింటికీ సౌకర్యంగా ఉంటుందని భావించారు. ఈ నూతన భవనంలో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. పచ్చదనం ఉట్టిపడేలా భవనాన్ని నిర్మించ నున్నారు. కార్యాలయాలతో పాటు సమావేశపు హాల్స్, మినీ థియేటర్‌ను కూడా ఏర్పాటు.

# బస్సును ఢీకొన్న కారు : నలుగురుకి తీవ్ర గాయాలు



**పలమనేరు, జూన్ 11, ప్రభాతవార్త:** కారులో తిరుమల దైవ దర్శనార్ధం వెళుతూ ఆర్టీసీ బస్సును ఢీకొన్న సంఘటన గురువారం చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న 5 మంది తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం రాత్రి తమిళనాడు రాష్ట్రం హోసూరు నుండి తిరుమలకు వెళుతున్న కారు డ్రైవర్ మద్యం మత్తులో పలమనేరు సమీపంలోని క్యాటిల్‌ఫామ్ వద్దకు వచ్చే సరికి అదుపుతప్పి ముందు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో కారులో వున్న మంజునాథ్, శరత్, ఆనంద్, రాజ్, మంజు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రింటింగ్ రంగానికి పారిశ్రామిక హోదా అంశం పరిశీలనలో ఉంది: మంత్రి టిజె భరత్

**విజయవాడ, జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రింటింగ్ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించే అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని, దీనిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి భరత్ స్పష్టం చేశారు. విజయవాడ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల బసవయ్య అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు.అనంతరం మంత్రి భరత్ మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోందని గుర్తుచేశారు. ఇప్పటికే ప్రింటింగ్ రంగానికి విద్యుత్ ఛార్జీలకు సంబంధించి పారిశ్రామిక హోదాను వర్తింపజేశామని, ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి టారిఫ్ సవరణ కూడా అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రపంచంలోని పలు అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రింటింగ్ రంగాన్ని 4వ లేదా 5వ అతిపెద్ద పరిశ్రమగా గుర్తిస్తూ పారిశ్రామిక హోదా కల్పించారని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి కూడా ఈ రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వాలనే డిమాండ్ వస్తోందని, దీనిపై తాము కూడా కసరత్తు చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 40 నుంచి 50 వేల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, కాబట్టి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలతో, సరికొత్త కాన్సెప్ట్‌లతో ముందుకు రావాలని, పరిశోధన మరియు అభివృద్ధి (ఆ‌ర్ డీ)పై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. ఆధునిక సాంకేతికతను జోడించుకున్నప్పుడే ఈ రంగంలో మరింత విజయవంతం కాగలరని ఆకాంక్షించారు. వ్యవస్థలో ఏవైనా మార్పులు రావాలంటే రాత్రికి రాత్రే సాధ్యం కాదని, విన్‌విన్ పద్ధతిలో నిరంతర ఫాలోఅప్ అవసరమని మంత్రి వ్యాఖ్యానించారు. అసోసియేషన్ ప్రతినిధులు క్రమం తప్పకుండా తమతో సంప్రదింపులు జరపాలని, పరిశ్రమల శాఖ తరఫున ప్రింటింగ్ రంగానికి ఉన్న అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ముద్రణా రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పారిశ్రామిక పార్కుల్లో ప్రింటింగ్ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ప్లాట్లను రిజర్వ్ చేసి కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆఫ్ సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట్యాల బసవయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముద్రణా రంగానికి గతంలో ఎదురైన విద్యుత్ ఛార్జీల భారాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత 2011వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ముద్రణా రంగాన్ని ఇండస్ట్రియల్ కేటగిరీ నుంచి కమర్షియల్ కేటగిరీలోకి మార్చారని, దీనివల్ల గత 15 సంవత్సరాలుగా తాము అత్యధికంగా కమర్షియల్ విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడ్డామని వివరించారు. అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ సహకారంతో ఏపిఇఆర్‌సి హియరింగ్‌కు హాజరై, న్యాయవాదుల ద్వారా బలమైన వాదనలు వినిపించి, ముద్రణా రంగాన్ని తిరిగి కమర్షియల్ నుంచి ఇండస్ట్రియల్ కేటగిరీలోకి మార్పించుకోగలిగామని తెలిపారు. ఇందుకు ఎంతగానో సహకరించిన మంచి ప్రభుత్వానికి, మంత్రి వర్యులకు ముద్రణా రంగ పారిశ్రామికవేత్తల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, ప్రింటింగ్ రంగాన్ని ఇప్పటివరకు కేవలం ఒక వ్యాపారంగానే చూస్తున్నారని, దీనికి పూర్తిస్థాయిలో పరిశ్రమగా గుర్తింపు ఇవ్వాలని మంత్రి టీజీ భరత్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి కోలా వెంకటరమణ, సలహాదారులు మిక్కిలినేని వెంకట శివప్రసాద్, కార్యదర్శి కట్రగడ్డ మోహన్, ఆల్ ఇండియా ఫెడరేషన్ మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ప్రతినిధి రవీందర్ రెడ్డి, తెలంగాణ ప్రింటర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ రెడ్డి, సభ్యులు చక్కా శివప్రసాద్ హర్షారెడ్డి పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌కు శ్రీకారం

## రూ.100 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు: ఎంపి దగ్గుబాటి పురంధేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, జూన్11,ప్రభాతవార్త.** తూర్పుగోదావరి జిల్లా మధురపూడిలో జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో రూ.100 కోట్ల వ్యయంతో అత్యాధునిక ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌టీఓ) ఏర్పాటు చేస్తున్నట్లు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌గా ఇది నిలవబోతుందని ఆమె పేర్కొన్నారు.గురువారం మధురపూడిలో జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పైలట్ ట్రైనింగ్ సెంటర్‌కు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ దేశ విమానయాన రంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక ముందడుగు అని అన్నారు. సుమారు ఆరు నెలల్లో ఈశిక్షణ కేంద్రాన్ని అందుబాటు లోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తొలి దశలో సుమారు 30 మంది శిక్షణార్థులకు శిక్షణ అందించ నున్నట్లు చెప్పారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా, గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటి సంఖ్యను 166కు పెంచిందన్నారు.ఉడాన్ పథకంద్వారా విమాన ప్రయాణాన్ని సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. గతంలో దేశంలో ఆరు విమానయాన సంస్థలు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి చేరిందని తెలిపారు. విమానాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన పైలట్ల అవసరం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ పైలట్ ట్రైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా దశల వారీగా సుమారు 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన శిక్షణ రంగానికి ఇది కొత్త దిశానిర్దేశం చేస్తుందని, రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు.దేశంలో విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో శిక్షణ పొందిన పైలట్ల అవసరం గణనీయంగాపెరుగుతోందన్నారు.ప్రస్తుతం డీజీసీఏ అనుమతితో దేశవ్యాప్తంగా కేవలం 35 ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు మాత్రమే పనిచేస్తుండగా, అవి సంవత్సరానికి సుమారు 1,100 మంది పైలట్లకు మాత్రమే శిక్షణ అందిస్తున్నాయని తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు వేలాది కొత్త విమానాలను కొనుగోలు చేస్తున్న తరుణంలో రానున్న సంవత్సరాల్లో 25 వేల నుంచి 30 వేల మంది కొత్త పైలట్ల అవసరం ఏర్పడనుందని పేర్కొన్నారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌లోనే తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌ను మధురపూడిలో ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో రూ.100 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక శిక్షణా మౌలిక వసతులు, డైమండ్ డీఏ40, డీఏ42 శిక్షణ విమానాలతో కూడిన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది కనీసం 100 మంది పైలట్లను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయనున్నదని, దీంతో రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి శిక్షణతో పాటు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని పురంధరేశ్వరి పేర్కొన్నారు. సెప్టెంబర్ తొలి వారంలో శిక్షణ విమానాలు చేరుకున్న అనంతరం డీజీసీఏ అనుమతులు పూర్తిచేసుకుని పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు,ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ,గోరంట్ల బుచ్చయ్య చౌదరి,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కె. ప్రీత, విమానయాన శాఖ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు, ప్రసన్నకుమార్, శశికాంత్ రామినేని, శిక్షణ నిపుణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెంటగాన్‌లో కలకలం.. తప్పుడు అలారంతో లాక్‌డౌన్!

## ఖాళీ చేసిన భవనం భాగాలు

**వాషింగ్టన్,జూన్ 11:** అమెరికా రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం అయిన పెంటగాన్‌లో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భవనంలో ప్రమాదకర రసాయన పదార్థాల ఘటన జరిగి ఉండొచ్చన్న అనుమానంతో పలువురు అధికారులు అప్రమత్తమయ్యారు. అనంతర దర్యాప్తులో ఇది తప్పుడు అలారంగా తేలినట్లు విషయానికి సంబంధించిన రెండు వర్గాలు వెల్లడించాయి.మొదటగా వచ్చిన సమాచారంతో పెంటగాన్‌లోని పలు అంతస్తులు, కారిడార్లను లాక్‌డౌన్ చేయగా, మరికొన్ని ప్రాంతాల నుంచి సిబ్బందిని ఖాళీ చేయించారు. స్థానిక అగ్నిమాపక శాఖ కూడా ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది.ఈ ఘటనపై స్పందించిన పెంటగాన్ ప్రతినిధి సీన్ పార్నెల్ మాట్లాడుతూ, భవనంలోని అంతర్గత వ్యవస్థలు గాలి నాణ్యతలో సమస్యను గుర్తించాయని తెలిపారు. పరిస్థితిని అంచనా వేసే వరకు ముందస్తు జాగ్రత్త చర్యలుగా ప్రభావిత ప్రాంతాల్లో "షెల్టర్ ఇన్‌ప్లేస్" ఆదేశాలు అమలు చేసినట్లు చెప్పారు. అలాగే స్పందన బృందాలను వెంటనే అక్కడికి పంపినట్లు వెల్లడించారు.పెంటగాన్ ఫోర్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి చెందిన హాజ్‌మ్యాట్ యూనిట్, ఆర్లింగ్టన్ కౌంటీ అగ్నిమాపక శాఖ సహకారంతో ఘటనపై విచారణ చేపట్టింది. ఆర్లింగ్టన్ ఫైర్ అండ్ ఈఎంఎస్ విభాగం కూడా తమ హాజ్‌మ్యాట్ బృందం అక్కడ పనిచేసినట్లు ధృవీకరించింది.భవనంలోని సిబ్బందికి పంపిన అంతర్గత సందేశంలో అదనపు గాలి నాణ్యత పరీక్షలు కొనసాగుతున్నాయని, వాటికి ఒకటి నుంచి రెండు గంటల సమయం పట్టవచ్చని పేర్కొన్నారు. అలాగే అత్యవసర సిబ్బంది రాకపోకలను చూసి ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు.

# రోహింగ్యాశరణార్థి శిబిరాల్లో పెరుగుతున్న తీవ్రవాదం!

**ఢాకా,జూన్ 11:** బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థి శిబిరాల్లో మానవతా సాయం ముసుగులో పాకిస్థాన్, టర్కీలకు చెందిన కొన్ని అంతర్జాతీయ ఇస్లామిక్ స్వచ్ఛంద సంస్థలు తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఒక నివేదిక సంచలన ఆరోపణలు చేసింది. కాక్స్ బజార్ ప్రాంతంలోని ఈ శిబిరాలను, వాటి పరిసరాలను సదరు సంస్థలు తమ కార్యకలాపాలకు సురక్షిత స్థావరాలుగా మార్చుకున్నాయని ఆ నివేదిక పేర్కొంది. గత రెండేళ్లుగా ఈ స్వచ్ఛంద సంస్థలు తమ కార్యకలాపాలను గణనీయంగా విస్తరించాయి. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని ప్రస్తుత మధ్యంతర ప్రభుత్వ హయాంలో పాకిస్థాన్, టర్కీలకు చెందిన సీనియర్ సైనిక నిఘా అధికారులు ఈ ప్రాంతంలో సర్వేలు కూడా నిర్వహించినట్లు ఆ నివేదిక వెల్లడించింది. సుమారు పది లక్షల మందికి పైగా ఆశ్రయం పొందుతున్న రోహింగ్యా సంక్షోభాన్ని కొన్ని సంస్థలు తమ రాజకీయ, సైద్ధాంతిక ప్రయోజనాల కోసం పావుగా వాడుకుంటున్నాయని పేర్కొంది. ఇస్లామిక్ రిలీఫ్, ముస్లిం ఎయిడ్, మెర్సీ మలేషియా, ఎస్కేబీ (స్మాల్ కైండ్‌నెస్ ఆఫ్ బంగ్లాదేశ్) వంటి పలు సంస్థల పేర్లను ఈ నివేదికలో ప్రస్తావించారు. ముఖ్యంగా ఎస్కేబీ సంస్థకు జమాత్ఎఇస్లామీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాలను స్థానికులు పాక్‌టర్కీ శకంగా అభివర్ణిస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణా, ఉగ్రవాదుల చొరబాట్లపై సర్వత్రా భయాందోళనలు నెలకొన్నాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ఈ సంక్షోభాన్ని కొనసాగించడం ద్వారా లబ్ధి పొందుతున్నాయని, రోహింగ్యాలను తిరిగి తమ స్వదేశానికి పంపే ప్రయత్నాలను అడ్డుకుంటున్నాయని రోహింగ్యా రిపాట్రియేషన్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ హామీదుల్ హక్ చౌదరి ఆరోపించారు. ఈ సంస్థల కార్యకలాపాలపై కఠిన నిఘా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ఈ నివేదికలోని ఆరోపణలపై బంగ్లాదేశ్ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పందన వెలువడలేదు.

# కెనడాలో మైనర్లకు సోషల్‌మీడియాలో నిషేధం

**టొరంటో, జూన్ 11:** ఆన్‌లైన్ మాయాజాలం, సోషల్ మీడియా వ్యసనం నుంచి చిన్నారులను కాపాడేందుకు ప్రపంచవ్యాప్తంగా సరికొత్త విప్లవం మొదలైంది. చేతిలో స్మార్ట్‌ఫోన్ పట్టుకుని లోకాన్ని మరిచిపోతున్న బాల్యాన్ని రక్షించుకోవడానికి డిజిటల్ సరిహద్దులు సిద్ధమవుతున్నాయి. అల్గారిథమిక్ రికమెండేషన్ల ఉచ్చులో పడి ఆందోళన, ఒంటరితనం, డిప్రెషన్ వంటి తీవ్రమైన మానసిక ఆరోగ్య సమస్యల బారిన పడుతున్న నేటి తరాన్ని వాస్తవ ప్రపంచంలోకి మళ్లించేందుకు కఠినమైన చట్టాల అవసరం ప్రపంచ దేశాలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. ఈ నేపథ్యంలోనే 16 ఏళ్లలోపు వయసున్న పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా నిషేధం విధిస్తూ కెనడా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రత్యేకంగా రూపొందించిన నూతన డిజిటల్ సేఫ్టీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ ద్వారా కలిగే హానికరమైన ప్రభావాలు అత్యంత తీవ్రంగా ఉన్నాయని, పిల్లల భద్రతను ఏమాత్రం విస్మరించకూడదని ఈ సందర్భంగా కెనడియన్ ఐడెంటిటీ అండ్ కల్చర్ మినిస్టర్ మార్క్ మిల్లర్ స్పష్టంచేశారు. నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పాటించే ప్లాట్‌ఫామ్‌లకు ఈ నిబంధనల నుంచి కొత్త చట్టం మినహాయింపు ఇస్తుంది. నిబంధనలను ఉల్లంఘించి పిల్లలకు యాక్సెస్ ఇచ్చే కంపెనీలపై కెనడా సర్కారు కఠిన చర్యలు తీసుకోనుంది. అనుమతి లేకుండా షేర్ చేసే అశ్లీల చిత్రాలను రిపోర్ట్ చేసిన 24 గంటల్లోగా ఆయా ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఈ బిల్లు స్పష్టంచేస్తున్నది.

ఒక ప్రత్యేక డిజిటల్ రెగ్యులేటరీ సంస్థను ఏర్పాటు చేయాలని కెనడా ప్రభుత్వం యోచిస్తున్నది. ఓపెన్‌ఏఐ సంస్థపై ఆ దేశంలో నమోదైన న్యాయపరమైన వ్యాజ్యాల నేపథ్యంలో ఈ ప్రతిపాదన రావడం గమనార్హం. పిల్లలను సోషల్ మీడియా మాయాజాలం నుంచి కాపాడి, వారు వాస్తవ ప్రపంచంలో మెరుగైన నైపుణ్యాలను అలవర్చుకునేలా ప్రోత్సహించడానికి ఈ చట్టం తోడ్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ బిల్లు పూర్తిగా ఆమోదం పొంది, అమలులోకి రావడానికి దాదాపు రెండేళ్లపైనే సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ఆస్ట్రేలియా, మలేషియా తదితర దేశాలు 16 ఏళ్ల లోపు పిల్లలపై పూర్తి స్థాయి నిషేధాన్ని విధించగా బ్రెజిల్, ఇండోనేషియా వంటి దేశాలు పాక్షిక ఆంక్షలను అమలు చేస్తున్నాయి.

మరోవైపు ఫ్రాన్స్, డెన్మార్క్, పోలాండ్ దేశాలు సైతం కఠినమైన నిబంధనలను పరిశీలిస్తున్నాయి. గ్రీస్ దేశం సైతం అడుగు ముందుకు వేసి 15 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాపై నిషేధాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రపంచ దేశాల బాటలోనే భారతదేశంలో కూడా పిల్లలపై సోషల్ మీడియా నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. దేశంలో చవకైన ఇంటర్నెట్ లభ్యత కారణంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా కోట్ల మంది బాలలు స్మార్ట్‌ఫోన్‌లకు బానిసలవుతున్నారు. ఈ స్మార్ట్ ఫోన్ వ్యసనం చదువులను దెబ్బతీస్తుంది. కొందరు రీల్స్ పిచ్చితో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

# సిబిఎస్ఇ పోర్టల్‌లో లోపాలు గుర్తించిన యువకుడికి ఐఐటి ఖర్గ్‌పూర్‌లో సిఐ3హబ్‌లో ఉద్యోగం!

**న్యూఢిల్లీ,జూన్ 11:** సీబీఎస్ఈ మార్కుల అప్‌లోడ్ పోర్టల్‌లో భద్రతా లోపాలను గుర్తించిన నిసర్గ అధికారి అనే యువకుడు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, నెటిజన్ల నుంచి ప్రశంసలందుకున్నాడు. అతడి ప్రతిభను గుర్తించిన ఐఐటీ కాన్పూర్ ఏకంగా ప్రముఖ సైబర్ సెక్యూరిటీ, సైబర్ డిఫెన్స్ పరిశోధనా కేంద్రమైన సీ3ఐహబ్‌లో ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ అండ్ థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమించింది. ఓ సాధారణ సైబర్ రీసెర్చర్‌గా జీవితాన్ని ప్రారంభించిన నిసర్గ తన అద్భుత ప్రతిభతో దేశంలోని అగ్రశ్రేణి సైబర్ సెక్యూరిటీ పరిశోధనా కేంద్రంలో కొలువు సాధించడం విశేషం. నిసర్గ ఎంపికపై ఐఐటీ కాన్పూర్ డైరెక్టర్ ప్రొఫెసర్ మణీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ నిసర్గ అధికారి సీ3ఐహబ్‌లో ఓఎస్ఐఎన్‌టి, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా చేరారు. అతను చిన్న వయసులోనే చెప్పుకోదగిన సాంకేతిక సామర్థ్యాలను ప్రదర్శించిన ప్రతిభావంతుడైన యువ ఇంజినీర్. అతనికి అపారమైన సామర్థ్యం ఉందని, ఐఐటీ కాన్పూర్‌లో పనిచేయడం ద్వారా సీ3ఐహబ్‌లోని సైబర్ సెక్యూరిటీ, థ్రెట్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు సహకరిస్తూనే తన సామర్థ్యాలను మరింతగా మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని మేం విశ్వసిస్తున్నాం. అతని భవిష్యత్తు ప్రయాణానికి మా శుభాకాంక్షలు అని అన్నారు. సీ3ఐహబఅనేది ఐఐటీ కాన్పూర్‌లోని ఓ ప్రత్యేకమైన సైబర్ సెక్యూరిటీ పరిశోధనా కేంద్రం. ఇది పూర్తిగా ఆ యూనివర్సిటీ క్యాంపస్‌లోనే పనిచేస్తుంది. ఇదేం సాధారణ డిపార్ట్‌మెంట్ కాదు ప్రత్యేకంగా సైబర్ దాడులు, డేటా భద్రత, హ్యాకింగ్ లాంటి అంశాలపై పరిశోధన చేసే ప్రాజెక్ట్ కేంద్రం. అందులో పనిచేసే నిసర్గ వంటివారు నేరుగా క్లాస్‌లు, టీచింగ్‌లో కాకుండా ఈ రీసెర్చ్ బృందంలో ఉంటారు. ప్రభుత్వ, బ్యాంకింగ్, రక్షణ వ్యవస్థల డిజిటల్ భద్రతను మెరుగుపరచడం సహా సైబర్ ముప్పులను ముందే అంచనావేయడం వీరి విధి. సాధారణంగా ఇలాంటి నియామకాలకు సంబంధించి నెలకు సుమారు రూ.50వేల నుంచి రూ.1.2 లక్షల వరకు వేతనం ఉంటుంది. కానీ నిసర్గ లాంటి ప్రత్యేక టాలెంట్ ఉన్నవారికి మాత్రం మెరుగైన ప్యాకేజీ ఉండే అవకాశముంది. భారతదేశంలోని ప్రముఖ సైబర్ సెక్యూరిటీ పరిశోధనా కేంద్రాలలో ఒకటైన సీ3ఐహబ్‌లో నిసర్గ నియామకం నేటి డిజిటల్ ప్రపంచంలో సైబర్ దాడులు, డేటా చోరీలు, బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన యువ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్‌ను ప్రతిబింబిస్తోంది.

# ఆరుగ్యారంటీల పథకం అమలుపై లబ్ధిదారుల వెరిఫికేషన్!

## బోగస్ లబ్ధిదారుల ఏరివేతకు డికె సర్కార్ సిద్ధం

**బెంగళూరు,జూన్ 11:** కర్ణాటకలో ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ఉద్దేశం లేదని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. అర్హులైన వారికే ప్రయోజనాలు అందేలా చూడటమే లక్ష్యంగా వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నామని, కోత విధించడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని తేల్చిచెప్పారు. కొన్నిచోట్ల గృహలక్ష్మి పథకం కింద చనిపోయిన లబ్ధిదారుల పేరుతో కూడా డబ్బు డ్రా అవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని శివకుమార్ తెలిపారు. ఆ ఖాతాలకు వేరే మొబైల్ నంబర్లను లింక్ చేసి మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. గృహజ్యోతి పథకం కింద కొందరు ఉచిత విద్యుత్‌ను ఇళ్లకు కాకుండా దుకాణాల వంటి వాణిజ్య అవసరాలకు వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఒకే వ్యక్తి పేరు మీద ఆరు విద్యుత్ మీటర్లు ఉన్నాయని, ఇలాంటి అనర్హుల ఏరివేతకే తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వచ్చినట్లు శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యేందుకు సమయం కోరానన్నారు.

# తిరుమల సమాచారం

## రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### - శ్రీవారి సేవలో గవర్నర్ అబ్దుల్ నజీర్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. ఉదయం ఆయన ఆలయం వద్దకు చేరుకోగానే టిటిడి ఇఒ రవిచంద్ర, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ అర్చక బృందం సంప్రదాయ ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ, అదనపు ఇఒ స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్, విఎస్ఒ సురేంద్ర, గిరిధర్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులుండాలి: మంత్రి శ్రీనివాస్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి, కూటమి ప్రభుత్వానికి ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, కూటమి ప్రభుత్వానికి రెండేళ్లుగా మద్దతుగా నిలిచిన రాష్ట్ర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్. కూటమి పాలన విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో అలిపిరి మెట్లమార్గం ద్వారా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసినట్లు ఆయన తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతి అలిపిరి నుండి కాలినడకన తిరుమలకు బయలు దేరి వెళ్ళారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సును, రాష్ట్రాభివృద్ధిని కాంక్షి స్తూ కాలినడక యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో శ్రీవారి ఆశీస్సులతో ప్రజలకు ఎంతో మంచి జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా ఆయనకు మరింత శక్తి నివ్వాలని శ్రీవారిని వేడుకున్నారు. భవిష్యత్తులోనూ రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళతామని మంత్రి

## జూన్ 26నుండి శ్రీవారి జ్యేష్టాభిషేకం



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు అరిగిపోకుండా పరిరక్షణకు మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవమూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు జూన్ 26వతేదీ శుక్రవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రెండవరోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 28వతేదీ ఆదివారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారుకవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## శ్రీవారి వైద్యసేవ నిపుణులకు చక్కటి వసతి


### - టిటిడి జెఇఒ డాక్టర్ శరత్



**తిరుమల,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలందించేందుకు వస్తున్న శ్రీవారివైద్యసేవ నిపుణులకు చక్కటి వసతి కల్పించాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శ్రీవారి వైద్య సేవ నిపుణుల కోసం కేటాయించిన అతిథి గృహాల్లో మౌళిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. గురువారం సాయంత్రం సంబంధిత అధికారులతో కలిసి వసతి కేంద్రాలను జెఈఒ పరిశీలించారు. ఈ నెల 17వ తేదీ తొలి విడత వైద్య నిపుణులు రానున్న నేపథ్యంలో వశిష్ఠ అతిథి గృహం, ఆయుర్వేద కళాశాల అతిథి గృహం, స్విమ్స్ అతిథి గృహాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తులకు సేవలందించే విధంగా వసతి గృహాల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను సమృద్ధిగా కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్ఇలు మనోహరం, వేంకటేశ్వర్లు, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ కుసుమ కుమారి, ఎస్వీ గోశాల డైరెక్టర్ డాక్టర్ ఏవీఎన్ శివకుమార్, బర్డ్ సూపరింటెండెంట్ వెంకట రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, టిటిడి,స్విమ్స్ అధికారులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సిఎంఆర్ఎఫ్ సంజీవిని: మంత్రి నారాయణ

### - సిటీ నియోజకవర్గంలో రెండేళ్లలో 4 కోట్ల భారీ సాయం



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త - వైద్యం** ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ అనేది పేదల పాలిట సంజీవినిగా పనిచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 49 మంది లబ్ధిదారులకు 32,17,600 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి నారాయణ చేతులమీదుగా క్యాంపు కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. గత రెండేళ్ల కాలంలో నియోజకవర్గంలో 433 మందికి 4,04,98,692 విలువైన చెక్కులను అందజేసి ఆదుకున్నామని మంత్రి వెల్లడించారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా తాము ప్రారంభించిన నారాయణ నేత్రజ్యోతి,దంత సురక్ష ద్వారా కేవలం 4 నెలల్లోనే 10 వేల మందికి వైద్య పరీక్షలు చేసి, ఐదు వేల మందికి ఉచితంగా కంటి అద్దాలు, మరో ఐదు వేల మందికి దంత పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను డిసెంబర్ కల్లా వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఏపి గళాన్ని బలంగా వినిపిస్తాం

### బిసి యువతకు పెద్దపీట వేయడం చారిత్రాత్మకం: చింతకాయల విజయ్



**అనకాపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్‌డియే కూటమి తరపున నామినేషన్లు వేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి అధికారికంగా ప్రకటించి వారికి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. టిడిపి నుంచి సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్, అలాగే జనసేన నుంచి లింగమనేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతకాయల విజయ్ మీడియాతో మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్ సిద్ధాంతాలను కొనసాగిస్తూ, బిసి యువతకు, పార్టీ కోసం కష్టపడిన వారికి మెరిట్ ప్రాతిపదికన అత్యున్నత చట్టసభల్లో స్థానాలు కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన కొనియాడారు. పార్టీ ఆదేశాల మేరకు ఢిల్లీలోని పెద్దల సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గళాన్ని బలంగా వినిపిస్తామని, రాష్ట్రానికి అవసరమైన మద్దతు కూడగట్టేలా పని చేస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన విజయ్.

# ఎఫ్‌సివి పొగాకు కొనుగోళ్లలో గణనీయమైన పురోగతి : మంత్రి అచ్చెన్నాయుడు

**సచివాలయం,జూన్ 11,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఎఫ్‌సివి పొగాకు వేలం ప్రక్రియ గత 10రోజులుగా మెరుగుదల సంకేతాలను చూపుతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కొనుగోలుదారుల భాగస్వామ్యం పెరగడం, మార్కెట్‌లో లిక్విడిటీ మెరుగుపడడం, వేలం కేంద్రాల్లో తిరస్కరణలు గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామాలని ఆయన పేర్కొన్నారు. పొగాకు కొనుగోళ్ళ పరిస్థితిపై గురువారం సహచర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రామనారాయణరెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, అలాగే పొగాకు పండించే జిల్లాల ప్రజాప్రతినిధులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. జూన్ 11 నాటికి టుబాకో బోర్డు ఆధ్వర్యంలోని వేలం వేదికల ద్వారా మొత్తం15.65మిలియన్ కిలోగ్రాముల ఎఫ్‌సివి పొగాకు మార్కెటింగ్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 16వేలం కేంద్రాలకు ప్రస్తుతం రోజుకు సుమారు 8000బేళ్ళ పొగాకు వస్తుండటంతో మార్కెటింగ్ ప్రక్రియ సజావుగా సాగడమే కాకుండా కొనుగోలుదారులు పాల్గొనడం కూడా మెరుగుపడిందన్నారు. ఇటీవల కాలంలో అత్యంత ముఖ్యమైన పరిణామం తిరస్కరణలు "నోబిడ్" స్థాయిలు గణనీయంగా తగ్గడమేనని మంత్రి తెలిపారు. గతంలో 30 నుంచి 37శాతం మధ్య ఉన్న తిరస్కరణల శాతం ప్రస్తుతం సుమారు 20శాతానికి తగ్గిందని చెప్పారు. ఇది మార్కెట్‌లో పొగాకుకు మెరుగైన ఆదరణ లభిస్తుందనే విషయాన్ని సూచిస్తుందని, అలాగే వ్యాపార అవసరాలకు అనుగుణంగా పొగాకు సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న మార్కెట్ పరిస్థితులపై సమగ్ర అవగాహన కోసం టుబాకో బోర్డు అన్ని వర్గాల భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుందన్నారు. ఈ నేపథ్యంలో జూన్ 8న వ్యాపార వర్గాలు, ఎగుమతిదారులు , కొనుగోలు దారులు, రైతు ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకొని మార్కెట్‌లో లిక్విడిటీ పెంచేందుకు ఆచరణాత్మక వ్యూహాలపై చర్చించామని తెలిపారు. పొగాకు రైతుల ప్రయోజనాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, టుబాకో బోర్డు పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. రైతులు, వ్యాపార వర్గాలు,

కొనుగోలుదారుల సహకారం కొనసాగడంతో పాటు టుబాకో బోర్డు చేపడుతున్న చర్యల ఫలితంగా రానున్న వారాల్లో మార్కెట్‌లో లిక్విడిటి మరింత మెరుగుపడి కొనుగోలు, మార్కెటింగ్ కార్యకలాపాలు మరింత వేగవంతమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర పునర్నిర్మాణానికి రెండేళ్లలోనే బలమైన పునాది: మంత్రి అనగాని

**తిరుపతి,జూన్ 11ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలు, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు తీరు, రాష్ట్ర పునర్నిర్మాణ దిశగా చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు శుక్రవారం తిరుపతిలో విజయోత్సవ సభను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గురువారం సాయంత్రం తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో జరగనున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్, గత ప్రభుత్వ పాలనలో అనేక రంగాల్లో వెనుకబడిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసానికి అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల అమలుతో పాటు ప్రమాణ స్వీకారం అనంతరం చేసిన కీలక నిర్ణయాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఎటువంటి అవకతవకలకు తావులేకుండా నిర్వహించిన ఈ నియామక ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు ఆకర్షించడంలో ప్రభుత్వం విజయవంతమైందని, దేశవ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, భూముల హక్కులను రక్షించే చర్యలు, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని వివరించారు రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ స్థిరమైన అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "కంట్రీ ఫస్ట్" సిద్ధాంతంతో పనిచేస్తుండగా, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ "స్టేట్ ఫస్ట్" లక్ష్యంతో ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.

రాష్ట్ర పునర్వైభవం, తెలుగు జాతి గౌరవ ప్రతిష్టతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ రెండేళ్ల విజయాలను ప్రజలతో పంచుకునేందుకు నిర్వహిస్తున్న విజయోత్సవ సభను

# భూ వివాదంలో వ్యక్తి దారుణ హత్య

### పదునైన ఆయుధాలతో నరికి చంపిన దుండగులు

### కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

**పుల్లల చెరువు, జూన్ 11 ప్రభాతవార్త :** పుల్లలచెరువు మండలం శతకోడు గ్రామ సమీపంలో భూ వివాదం ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విభేదాల నేపథ్యంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని ప్రత్యర్థులు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనతో శతకోడు గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడగా, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఒడ్డేశ్వరం గ్రామంలోని రాధారంగనగర్‌లో ఉన్న ఎంసీఏఆర్‌కేప అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న మొలబంటి రవికుమార్ అలియాస్ బుల్లెబ్బాయి (52) రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తూ ఉండేవాడు. భూముల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన వ్యవహారాల్లో శతకోడు గ్రామానికి చెందిన కొందరితో ఆయనకు పరిచయాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో భూముల లావాదేవీలు, ఆర్థిక విషయాలపై తలెత్తిన విభేదాల నేపథ్యంలో బుధవారం రవికుమార్‌ను శతకోడు గ్రామానికి పిలిపించినట్లు సమాచారం. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య వ్యవసాయ భూముల ప్రాంతంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అక్కడకు వెళ్లిన రవికుమార్‌పై దుండగులు పదునైన ఆయుధాలతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గురువారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో మృతుడి అన్న మొలబంటి ఉమామహేశ్వరరావు (63), దుగ్గిరాల మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన వ్యక్తి, పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన తమ్ముడు రవికుమార్‌ను శతకోడు గ్రామానికి చెందిన వరికూటి చినపోలిరెడ్డి మరియు అతని సహచరులు భూముల కొనుగోలు, అమ్మకాల, లావాదేవీల విషయంలో పిలిపించి హత్య చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా రవికుమార్ మృతదేహం రక్తపు మడుగులో పడి ఉండటం చూసి కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహంపై మెడ కుడివైపు, తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు ఉండటంతో దుండగులు అత్యంత క్రూరంగా దాడి చేసినట్లు తెలుస్తోంది. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్ఐ సాంబశివరావు కేసు నమోదు చేశారు. యర్రగొండపాలెం సీఐ కె అజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో విచారణ జరుపుతున్నారు. భూముల లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, వ్యక్తిగత విభేదాలు వంటి అంశాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు :కలెక్టర్ లక్ష్మీశా




విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా పేర్కొన్నారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉదయం విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఎక్స్‌పోను కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలికవసతులు, విద్యాబోధన, సాధించిన ఫలితాలు, నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత అభ్యాసానికి ప్రాధాన్యత తదితర అంశాలను తల్లిదండ్రులకు తెలియచేసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా ప్రోత్సహించేందుకు ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నామన్నారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివిన 31 మంది విద్యార్థినీవిద్యార్థులు 580కి పైగా మార్కులు సాధించారని గుర్తుచేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఇందుకు గత ఏడాది ఫలితాలే ఉదాహరణగా పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫాం, బ్యాగులను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో డిఈఓ ఎల్.చంద్రకళ, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్.రమేష్‌బాబు, డిప్యూటి డిఈఓలు డి.సాంబశివరావు, జి.గుర్నాధం, ఏ.శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

**అకస్మాత్తు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి :** జిల్లాలో అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా సూచించారు. విజయవాడ నగరపాలకసంస్థ, ఇతర మున్సిపాలిటీలు, పంచాయతీలు డ్రైనేజీలు శుభ్రం చేయించి వర్షపునీరు నిలువ కుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపకశాఖ, విద్యుత్, ఆర్అండ్‌బి తదితరశాఖల అధికారులు, సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులకు తెలియచేయాలని లేదా కలెక్టర్ కార్యాలయంలోని సెల్ 9154970454 కు ఫోన్‌చేయాలని సూచించారు. వర్షాలకు ప్రాణ, ఆస్థినష్టం నివారించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

## విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించాలి : మంత్రి డోలా

**విజయవాడ, జూన్ 11, ప్రభాతవార్త :** విద్యార్థినీవిద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు, సామాజిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయులు అన్నారు. విజయవాడ విఆర్.సిద్దార్థ కళాశాలలో గురువారం అంబేద్కర్ గురుకులాల డిసీవోలు, ప్రిన్సిపాళ్ళు, డీడీలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ పేదలు విద్యద్వారా సాధికారత సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవిద్యార్థుల సంక్షేమానికి ఇతోధికంగా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అంబేద్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యాబోధన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. వందరోజుల యాక్షన్‌ప్లాన్, ముస్తాబు కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్దపెట్టాలన్నారు. విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఐఐటి, నీట్‌లో ఎక్కువ మంది విద్యార్థులు ర్యాంకులు సాధించేలా కృషిచేయాలని ఉపాధ్యాయులను కోరారు. గురుకులాలు, సంక్షేమహాస్టళ్ళ నిర్వహణ పట్ల తల్లిదండ్రులు వందశాతం సంతృప్తి చెందేలా అందరూ సమిష్టిగా పనిచేయాలని మంత్రి డోలా సూచించారు.

## నౌకపై దాడి ఘటన.. మృతుల్లో విశాఖ వాసి

**విశాఖపట్నం, జూన్ 11 ప్రభాతవార్త:** ఒమన్ తీరంలో భారతీయులున్న నౌకపై అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో చనిపోయిన ముగ్గురు భారతీయుల్లో విశాఖ వాసి కూడా ఉన్నట్లు ఢిల్లీలోని ఆంధ్రా భవన్ అధికారులు ధ్రువీకరించారు. మృతుడిని 44 ఏళ్ల మెరైన్ ఇంజినీర్ సురేశ్ పట్నాలగా గుర్తించారు. జూన్ 24న ఆయన వివాహ 15వ వార్షికోత్సవం ఉందని.. అంతలోనే ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సురేశ్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు.

## దుర్గమ్మవారి ఆలయంలో పారదర్శక డిజిటల్ సేవలు



ఆలయ ప్రాంగణంలో కియోస్క్ పరిశీలిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూన్ 11, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో పారదర్శకంగా డిజిటల్ సేవలు, అత్యుత్తమ మర్యాదలతో కూడిన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా దేవస్థాన యంత్రాంగం పనిచేస్తుందని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దేవస్థానంలో ఒకే అధికారిక క్యూఆర్ కోడ్ వుంచాలని పాత బోర్డులన్నింటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవస్థానంలోని ప్రసాదం, ఇతర స్టాల్స్‌పై మైక్ ప్రచారం ద్వారా భక్తులకు తెలపాలన్నారు. దేవస్థానంలోని బస్సుల్లో నిరంతరం దుర్గమ్మవారి నామస్మరణ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు నేడు కూడా పడే అవకాశం

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాలు గురువారం ఆంధ్రప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయని, రాబోయే 23 రోజుల్లో అల్లూరి, మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని మరికొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల వాతావరణ పరిస్థితులు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. నేటి సాయంత్రం 5 గంటల నాటికి గుంటూరు జిల్లా వంగిపురంలో 27.5మిమీ, చిత్తూరు జిల్లా గంగవరంలో 23.5, పలమనేరులో 23.2, మార్కాపురం జిల్లా గొట్లగట్టులో 15.7 మిమీ వర్షపాతం రికార్డైందన్నారు. గడిచిన 24 గంటల్లో (10.06.2026 ఉదయం 8.30 గంటల నుండి 11.06.2026 ఉదయం 8.30 గంటల వరకు) రాష్ట్ర సగటు వర్షపాతం 8.8మిమీ నమోదైందని ప్రఖర్ జైన్ తెలిపారు. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 57.1 మి.మీ. వర్షపాతం, ఏలూరు జిల్లాలో 37 మి.మీ., బాపట్ల జిల్లాలో 34.9 మి.మీ., కృష్ణా జిల్లాలో 32.4 మి.మీ., గుంటూరు జిల్లాలో 30.3 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. పశ్చిమమధ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర తీరప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని. దక్షిణ కోస్తాంధ్ర దాని పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందన్నారు. శుక్రవారం పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పోలవరం, అనకాపల్లి, కాకినాడ, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.



## టి20 ముంబయి లీగ్‌లో..
# సిక్సర్లతో శివమ్ వీరంగం

**న్యూఢిల్లీ:** టీ20 ముంబై లీగ్‌లో టీమిండియా టీ20 ప్లేయర్ శివమ్ దూబే శివాలెత్తి వీరంగం సృష్టించాడు. ఈ టోర్నీలో అంధేరి ఆర్బ్‌కు సారథ్యం వహిస్తున్న శివమ్ గురువారం ఆకాశ్ టైగర్స్‌తో జరిగిన తొలి సెమీ ఫైనల్లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. ఫలితంగా అతడి జట్టు ఫైనల్స్‌కు దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌లో తొలుత బంతితో (3-0-16-1) రాణించిన శివమ్ ఆ తర్వాత బ్యాటింగ్‌లో చెలరేగిపోయాడు. ప్రత్యర్థి నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒంటిచేత్తో తన జట్టును గెలిపించాడు. 26 బంతుల్లో ఓ బౌండరీ, 5 సిక్సర్లతో విరుచుకుపడి అజేయమైన 45 పరుగులు చేశాడు. తద్వారా అతడి జట్టు మరో 9 బంతులు మిగిలిఉండగానే విజయతీరాలకు చేరింది. లక్ష్య ఛేదనలో దూవేకు దివ్యాంశ్ సక్సేనా (34), ప్రసాద్ పవార్ (26), గౌరవ్ జాథర్ (11 నాటౌట్) సహకరించారు. ఈ జట్టు స్టార్ ఆటగాళ్లు ముషీర్‌ఖాన్ (0), అర్జున్ టెండూల్కర్ (13) ఈ మ్యాచ్‌లో నిరాశపరిచారు. అంతకు ముందు ఆకాశ్ టైగర్స్ తరపున ఎవరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. కెప్టెన్ సర్ఫరాజ్ ఖాన్ (34), జయ్ గోకుల్ బిస్తా (35) మాత్రమే ఓ మోస్తరు స్కోర్లు చేశారు. మిగిలిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్కును తాకలేదు. అంధేరి బౌలర్లలో అశుతోష్ 2 వికెట్లు తీయగా, అర్జున్ టెండూల్కర్, ముషీర్‌ఖాన్, శివమ్ దూబే, ప్రసూన్ సింగ్, అజయ్ మిశ్రా తలో వికెట్ తీశారు.

# నేటి నుండి మహిళా టి20 వరల్డ్ కప్

## 14న భారత్, పాక్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్



**న్యూఢిల్లీ:** మహిళా టీ20 ప్రపంచ కప్ 2026 కౌంట్‌డౌన్ మొదలైంది. ఇంగ్లండ్ వేదికగా శుక్రవారం నుంచి విమెన్స్ టీ20 వరల్డ్ కప్ జరగబోతున్నది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ లోని భారత జట్టు తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఈ నెల 14న బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో రాత్రి 7 గంటలకు భారత్ తమ పోరాటాన్ని మొదలుపెడుతుంది. ఇప్పటివరకు టీ20 ప్రపంచ కప్ గెలవని భారత్, ఈసారి చరిత్ర సృష్టించాలని యోచిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ విజయాలు సాధించి భారత్ తన సత్తా చాటినప్పటికీ, టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లలో ఓటమి జట్టు సన్నద్ధతపై కొన్ని ప్రశ్నలను లేవనెత్తింది. భారత్ గ్రూప్ ఎ లో ఉంది. ఇందులో పాకిస్థాన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా వంటి జట్లు ఉన్నాయి. భారత జట్టులో షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, యాస్తిక భాటియా, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భారతి ఫుల్మాలి, దీప్తి శర్మ, రాధా యాదవ్, అరుంధతి రెడ్డి, శ్రేయంక పాటిల్, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, రేణుకా ఠాకూర్, నందిని శర్మ ఉన్నారు. టాప్ ప్లేయింగ్ ఎలెవన్‌లో షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్, రిచా ఘోష్, భారతి ఫుల్మాలి, దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, శ్రీ చరణి, శ్రేయంక పాటిల్/ నందిని శర్మ, రేణుకా ఠాకూర్ ఉండే అవకాశం ఉంది. మిడిల్ ఆర్డర్‌లో జెమీమా రోడ్రిగ్స్ బాధ్యత తీసుకోనుంది ఇంగ్లాండ్ కండిషన్స్‌లో 130.25 స్ట్రైక్ రేట్‌తో రాణించిన రికార్డు ఆమెకు ఉంది. 21 ఏళ్ల లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణి బౌలింగ్‌లో ఖీఎక్స్ ఫ్యాక్టర్‌గా మారవచ్చు. అదే సమయంలో, యాస్తిక భాటియా నెమ్మదైన బ్యాటింగ్, రిచా ఘోష్ ఫామ్ జట్టుకు ఆందోళన కలిగిస్తోంది. స్మృతి మంధాన తన టీ20 అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో 4500 పరుగుల మైలురాయిని అందుకోవడానికి మరో 167 పరుగుల దూరంలో ఉన్నారు. అరుంధతి రెడ్డికి 50 టీ20 వికెట్లు పూర్తి చేయడానికి మరో రెండు వికెట్లు కావాలి. మహిళల టీ20 వరల్డ్ కప్‌లో భారత్ లీగ్ మ్యాచ్‌ల షెడ్యూల్ చూస్తే ఈ నెల 14న డ్జ్‌బాస్టన్ (బర్మింగ్‌హామ్)లో రాత్రి 7 గంటలకు భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే తొలి టీ20 మ్యాచ్ ప్రారంభం అవుతుంది. 17న భారత్ వర్సెస్ నెదర్లాండ్స్, 21న భారత్ వర్సెస్ సౌతాఫ్రికా, 25న భారత్ వర్సెస్ బంగ్లాదేశ్, 28న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి.

## ప్లేయర్ ఆఫ్ మంత్ నామినీస్‌లో బంగ్లాదేశ్ హవా

**న్యూఢిల్లీ:** మే నెలకు సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది మంత్ నామినీస్ పేర్ల జాబితాలో బంగ్లాదేశ్ ఆటగాళ్ల హవా కనిపించింది. ఈ మేరకు గురువారం ఐసీసీ నామినీస్ పేర్లను ప్రకటించింది. గత నెలలో బంగ్లాదేశ్ జట్టు పాకిస్తాన్‌పై టెస్ట్ సిరీస్ విజయం (2-0తో క్లీన్ స్వీప్) సాధించింది. ఈ సీరిస్‌లో విశేషంగా రాణించిన వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీం, స్పిన్ బౌలర్ తైజుల్ ఇస్లాం ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీస్‌గా ఎంపికయ్యారు. ముష్ఫికర్ పాక్‌పై రెండు టెస్టుల్లో 253 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 137 పరుగుల భారీ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను పూర్తిగా బంగ్లాదేశ్ వైపు తిప్పేశాడు. అలాగే తైజుల్ పాక్‌తో జరిగిన సిరీస్‌లో 13 వికెట్లతో సిరీస్ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. రెండో టెస్టులో మ్యాచ్ విన్నింగ్ స్పెల్ (6/120) ఇందులో హైలైట్‌గా నిలిచింది. మరో నామినీగా నేపాల్ ఆల్‌రౌండర్ దీపేంద్ర సింగ్ ఎయిరీ ఎంపికయ్యాడు. దీపేంద్ర గత నెలలో ఆడిన వన్డేల్లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో చెలరేగాడు. యుఏఈపై జరిగిన వన్డేల్లో ఓ సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు (యూఎస్ఏపై) సహా 8 వికెట్లు తీశాడు. అతడి ఆల్ రౌండ్ ప్రదర్శన వల్ల నేపాల్ కీలక విజయాలు సాధించింది. ఫలితంగా ప్లేయర్ ఆఫ్ ద మంత్ వార్డుకు నామినేట్ అయ్యాడు. ఇక మహిళల విషయానికి వస్తే ఇంగ్లండ్ బౌలర్ లారెన్ బెల్, పాకిస్తాన్ ఓపెనింగ్ బ్యాటర్ గుల్ ఫెరోజా, న్యూజిలాండ్ బ్యాటర్ మ్యాడీ గ్రీన్ మే నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు.



## వన్డే ట్రై సిరీస్‌లో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ట్రై సిరీస్‌లో భాగంగా శ్రీలంక వేదికగా అఫ్ఘాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ జట్టు ఓటమిని చవి చూసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 49 ఓర్లలో 349 పరుగులు చేసింది. ఇక వర్షం కారణంగా అఫ్ఘానిస్తాన్ టార్గెట్‌ను 38 ఓవర్లలో 294 రన్స్‌కి కుదించగా 4 పరుగుల తేడాతో డిఎస్ఎస్ పద్ధతితో అఫ్ఘాన్ విజయం సాధించింది. శ్రీలంకలోని దంబుల్లా స్టేడియం వేదికగా గురువారం జరిగిన వన్డే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా జట్టు నిర్ణీత 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోర్ చేసింది. వికెట్ కీపర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో 84 పరుగులు చేశగా. కెప్టెన్ తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్ చెరో హాఫ్ సెంచరీతో స్కోర్ బోర్డును ముందు తీసుకెళ్లారు. ఇక తొలిసారి ఇండియన్ టీమ్‌లో చోటు దక్కించుకున్న వైభవ్ సూర్యవంశీ కేవలం 22 బంతుల్లో 44 పరుగులు చేసి అఫ్ఘాన్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచాడు. ఆఫ్ఘానిస్తాన్ బ్యాటింగ్ చేస్తుండగా ఒక్కసారిగా వర్షం కురవడంతో ఇన్నింగ్స్‌ను 38 ఓవర్లకు కుదించింది. 294 పరుగుల టార్గెట్‌ను ఫిక్స్ చేశారు. తర్వాత మళ్లీ బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘానిస్తాన్ 25.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. మళ్లీ వర్షం రావడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఆఫ్ఘానిస్తాన్ 4 పరుగులు తేడాతో భారత్‌పై విజయం సాధించింది. ఆఫ్ఘన్ కెప్టెన్ ఇమ్రాన్ మీర్, బాహిర్ షా అజేయ చెరో ఆఫ్ సెంచరీతో తమ జట్టును విజయంలో కీలక పాత్ర పోషించారు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14